ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 26.03.2025 | సంపుటి : 11 సంచిక : 252 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



'జమిలి' జేపీసీ గడువు

## పొడిగింపు

లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీ కాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు

మిగతా 2లో..



బంగ్లాలో మళ్లీ

## రాజకీయ సంక్షోభం

మహమ్మద్ యూనస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు?

**ఢాకా(జనంసాక్షి):**ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా అనంతరం బంగ్లాదేశ్‌లో మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం నెలకొన్న సంగతి తెలిసిందే.

మిగతా 2లో..



## ఏప్రిల్ 3న

# మంత్రివర్గ విస్తరణ

ఏఐసీసీ పచ్చజెండా..

సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలలో ఒకరికి అవకాశం

బీసీలో శ్రీహరి ముదిరాజ్, ఆది శ్రీనివాస్‌కు..

ఎస్సీలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి చోటుదక్కే అవకాశం

మైనారిటీలకు అవకాశమిస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు కూడా మంత్రి పదవి!





**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 3న కొత్త మం త్రుల ప్రమాణ స్వీకారం ఉండే అవకాశం ఉంది. ఇద్ద రు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివ ర్గంలో చోటు దక్కనున్నట్లు స మాచారం. ఈ మేరకు రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐ సీసీ వివరాలు తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నుంచి అభిప్రాయాలు సేకరించింది. సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగా రెడ్డిలో ఒకరికి చోటు దక్కే అవకా శం ఉంది. బీసీలో శ్రీహరి ముదిరాజ్, ఆది శ్రీనివాస్‌కు.. ఎస్సీలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి చోటు దక్కే అవకాశం ఉంది. మొత్తం ఆరు ఖాళీల్లో నాలుగైదు స్థానాలు భర్తీ చేసే అవకాశం ఉంది. మైనారిటీలకు అవకాశమిస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. కాగా ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ము ద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్

మిగతా 2లో..




గ్రీన్‌కార్డుదారుల్లో

# గుబులు

- వారి సోషల్ మీడియా ఖాతాల వివరాలను అప్పగించాల్సి రావొచ్చని ట్రంప్ ప్రతిపాదన
- ఆందోళనలో లక్షలాది భారతీయులు

**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికాలో అక్రమ వలస దారుల ఏరివేత లక్ష్యంగా డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా సోషల్ మీడియా ఖాతాలపై దృష్టిపెట్టిన ట్రంప్ ప్రభుత్వం.. ఆ పరిధిని మరింత విస్తరించాలని ప్రతిపాదించింది. దానికింద అమెరికాలో నివసిస్తోన్న గ్రీన్‌కార్డ్ దారులంతా తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అప్పగించాల్సి రావొచ్చని తెలుస్తోంది. ఇప్పటికే వీసా దరఖాస్తుదారులు యూఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్‌కు తమ ఖాతాల వివరాలను వెల్లడించాల్సి ఉంది. కొత్త ప్రతిపాదన అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తోన్న, శాశ్వత నివాసం, ఆశ్రయం కోరుతున్న వారికీ వర్తిస్తుంది. ఈ ప్రక్రియ మెరుగైన గుర్తింపు ధ్రువీకరణను సాధ్యం చేస్తుందని, దేశ భద్రతకు సంబంధించిన ముప్పును నివారించేందుకు దోహదం చేస్తుందని అమెరికా ప్రభుత్వం గత నోటీసుల్లో పేర్కొంది. గ్రీన్‌కార్డు పొందినంత మాత్రాన వారికి అమెరికాలో ఎల్లకాలం ఉండిపోయే హక్కు లేదు అంటూ అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు లక్షల

మిగతా 2లో..

వైట్‌హౌజ్‌లో అధికారుల నిర్లక్ష్యం ..

**పొరపాటున యుద్ధరహస్యాలను జర్నలిస్టుతో పంచుకున్న అధికారి**

వార్త 9లో

# మరో మృతదేహం లభ్యం

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ దుర్ఘటన సహాయక చర్యల్లో పురోగతి

మృతుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తింపు



**మహబూబ్‌నగర్(జనంసాక్షి):**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి

మిగతా 2లో..



పార్టీ ఫిరాయింపులపై

## తేల్చాల్సింది స్పీకరే

గత ధర్మాసనాల తీర్పును కాదని ముందుకెళ్లలేం

సుప్రీంకోర్టు వ్యాఖ్యలు • విచారణ నేటికి వాయిదా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ముగ్గురు ఎమ్మెల్యేలపై వేర్వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదన్నారు. నోటీసు కూడా ఇవ్వలేదని చెప్పారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడారని.. ఆ తర్వాత కూడా భారాసలోనే ఉన్నామంటున్నారని చెప్పారు."ఫిర్యాదులపై ఏం చేస్తారో.. 4 వారాల్లో షెడ్యూల్ చేయాలని కోర్టు ఆదేశించింది. అయినా పార్టీ మారిన వారికి స్పీకర్ నోటీసులు ఇవ్వలేదు. ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీసు ఇచ్చారు. 3 వారాల్లో రిప్లై ఇవ్వాలని.. ఫిబ్రవరి 13న స్పీకర్ నోటీసులు ఇచ్చారు. ఇప్పటికి 3 వారాలైంది.. నోటీసులు ఎటు వెళ్లాయో తెలియదు. మేము ఫిర్యాదు చేసి ఏడాదైనా స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదు" అని సుందరం తెలిపారు. ఈక్రమంలో స్పందించిన జడ్జి జస్టిస్ గవాయ్.. పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయిందా అని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యవహారాల్లో

మిగతా 2లో..

# విద్యా,ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా మద్యం అమ్మకాలు

ఆఖరికి రేషన్‌షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర వారిది

అసెంబ్లీలో మండిపడ్డమంత్రి శ్రీధర్‌బాబు

బీఆఎస్ఎస్ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశాం : హరీశ్ రావు

**హైదరాబాద్,మార్చి25(జనంసాక్షి):** కొత్త మద్యం పాలసీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం.. కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గాన్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరిపారని ఫైర్ అయ్యారు. ఆఖరికి రేషన్షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారు తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు- ఉందని సె-టైర్ వేశారు. బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరం. బెల్టు షాపులు మేం పెంచలేదు. అలాంటివి మేం ఎంకరేజ్ చెయ్యబోం. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నం. బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగ చౌక షాపుల్లో మద్యం

మిగతా 2లో..

# దద్దరిల్లిన దంతెవాడ



బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఎన్‌కౌంటర్..

ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి

ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం

**దంతెవాడ(జనంసాక్షి):**ఛత్తీస్‌గఢ్ మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. మంగళవారం దంతెవాడ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సల్స్ ఉన్నట్లు సమాచారం అందింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు ఉదయం నుంచి అడవుల్లో యాంటీ-నక్సల్స్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఈక్రమంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయని పోలీసు అధికారులు తెలిపారు ఘటనా స్థలంలో మూడు మృతదేహాలతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలను గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ఆపరేషన్ కొనసాగుతోంది. మార్చి 20న భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన సంగతి తెలిసిందే. బీజాపూర్-కాంకెర్ జిల్లాల్లో జరిగిన కాల్పుల్లో 30 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.



పీఎం-కిసాన్

## అనర్హుల ఏరివేత

రూ.416 కోట్లు రికవరీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అనర్హుల ఏరివేతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటి వరకు అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ. 6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో..



## తిహాడ్ జైలు మరో ప్రాంతానికి తరలింపు..!

మార్చేందుకు సిద్ధమైన ఢిల్లీ ప్రభుత్వం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఆసియాలోనే అతిపెద్దదైన తిహాడ్ జైలును మరో చోటుకు మార్చేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేఖా గుప్తా శనివారం ఓ ప్రకటన చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో దీనిని ఏర్పాటు చేసేలా ఓ సర్వే, కన్సల్టెన్సీ సర్వీసుల ఏర్పాటుకు

మిగతా 2లో..

దక్షిణాదిలో డీలిమిటేషన్ వ్యవహారం..

# హుటాహుటిన ఢిల్లీకి పళనిస్వామి పయనం

రావాలని కబురు పంపిన బీజేపీ అధిష్టానం

పార్టీ అగ్రనేతలు, కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యే అవకాశం.. రాజకీయవర్గాల్లో ఉత్కంఠ



**చెన్నై(జనంసాక్షి):** దక్షిణాదిలో డీలిమిటేషన్ వ్యవహారం కాకరేపుతున్న తరుణంలో అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శి, మాజీ సిఎం పళని స్వామి హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. ఇప్పటికే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో కేంద్రంపై పోరాటానికి దిగారు. ఇప్పటికే పార్లమెంట్ ఉభయసభల్లో డీఎంకే సభ్యులు పోరాటం చేస్తున్నారు. ఇటీవల చెన్నై వేదికగా దక్షిణాది రాష్ట్రాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ, కర్ణాటక, కేరళ,

మిగతా 2లో..



## మా ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకుంటుందేమో?


మళ్లీ నోరుపారేసుకున్న కెనడా

**ఒట్టావా(జనంసాక్షి):**భారత్-కెనడాల మధ్య దౌత్య వివాదం కొనసాగుతున్న వేళ ఒట్టావా మరోసారి న్యూఢిల్లీపై నోరు పారేసుకుంది. కెనడాలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భారత్, చైనా జోసుకునే అవకాశం ఉందని ఆ దేశ స్పై ఏజెన్సీ ఆరోపించింది. రష్యా, పాకిస్థాన్ కూడా ఆ ప్రయత్నం చేయొచ్చని అనుమానాలు వ్యక్తంచేసింది. కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ వానెస్సా లాయిడ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో..

# ఆర్థికబిల్లుకు ఆమోదం

లోక్‌సభలో మొత్తం 35 సవరణలకు అనుమతి • పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు • సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక • ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత: ఆర్థికమంత్రి నిర్మల



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఆన్ లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం పక్రియ లోక్‌సభలో పూర్తయింది. ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు-మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు- కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు-, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు-. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు- 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు- 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లుగా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు-. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో

మిగతా 2లో..

# గ్రీన్‌కార్డుదారుల్లో గుబులు

మంది వలసదారుల్లో, ముఖ్యంగా భారత సంతతి వారి లో గుబులు రేపుతోంది. దీనికి అనుగుణంగానే గత కొ న్ని వారాలుగా అమెరికా తమ వలస చట్టాలను కఠిన తరం చేయడం వలసదారుల్లో ఆందోళనను పెంచు తోంది. ఇక తాజా ప్రతిపాదన కింద.. అమెరికా విధానా లు విమర్శించేవారు ఆ దేశాన్ని తమ నివాసంగా మార్చుకోకుండా నిరోధించే వీలు కలుగుతుంది. అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తూ, యూఎస్‌-భారత్‌ సంబంధాల్లో చురుకైన పాత్ర పోషిస్తోన్న పలువురు భారత సంతతి వ్యక్తులపై ఈ ప్రతిపాదనలు ప్రభావం చూపేలా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే రాజకీయ అంశాలపై స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసే పరిస్థితి లేకుండా పోతుందనే విమర్శలూ వినిపిస్తున్నాయి.ఇటీవల యూఎస్‌ ఇమిగ్రేషన్‌ అటార్నీ అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేశారు. హెచ్‌-1బీ, ఎఫ్‌-1, గ్రీన్‌కార్డు కలిగిన భారతీయులు ప్రయాణాల్లో అప్రమత్తత పాటించాలని సూచించారు. వీరు అమెరికాలో ప్రవేశించే, నిష్క్రమించే సమయంలో తనిఖీలు మరింత ఎక్కువగా ఉంటాయని, సహనంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 43 దేశాలకు చెందిన పౌరులు అమెరికాలోకి రాకుండా నిషేధం విధించాలని ట్రంప్‌ సర్కారు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్‌ ఈ ఆంక్షల జాబితాలో లేనప్పటికీ.. అమెరికా వెలుపల ప్రయాణాలు చేయాలనుకునే భారతీయులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.జనవరి 20న ట్రంప్‌ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే.. అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్‌ ఆర్డర్లపై సంతకాలు చేశారు. "గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షల మంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం" అని ట్రంప్‌ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## తిహాడ్‌ జైలు మరో ప్రాంతానికి తరలింపు..!

రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.జైలు విస్తీర్ణం, అందులో ఉంచే ఖైదీల కారణంగా దాని చుట్టుపక్కల నివసించేవారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు దిల్లీ సీఎం చెప్పారు. ఈ కారాగారాన్ని 1958లో నిర్మించారు. మొత్తం 9 జైళ్లతో 400 ఎకరాల్లో ఇది విస్తరించి ఉంది. 1966లో దీని నిర్వహణను పంజాబ్‌ ప్రభుత్వం నుంచి దిల్లీకి బదిలీ చేశారు. దేశ రాజధానిలో ప్రధాన జైలుగా ఇది ఉంది.దిల్లీలో ప్రస్తుతం 19వేల మంది ఖైదీలు ఉండగా.. తిహాడ్‌, మండోలి, రోహిణి.. ఈ మూడు జైళ్లు 10వేల మంది ఖైదీల సామర్థ్యంతో ఉన్నాయి. ఇటీవలే ఖైదీల ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఖైదీలు జైలు లోపల ఫోన్ల వినియోగాన్ని నిరోధించేందుకు ఆరు చోట్ల 15 జామర్లను పెడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## పీఎం-కిసాన్‌.. అనర్హుల ఏరివేత

అందిస్తోంది. 2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 19 విడతల్లో రూ.3.68లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే, ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధ్రువీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్‌ సీడింగ్‌ పూర్తిచేయగా.. ఆధార్‌, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు దీనికింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఇదిలాఉంటే, ఈ పథకం ద్వారా లబ్ధిపొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్‌ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, పీఎం-కిసాన్‌ ఆన్‌లైన్‌ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్‌ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చౌహాన్‌ వెల్లడించారు.

## పోలీసు విచారణకు రీతుచౌదరి గైర్హాజరు

### కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ

**హైదరాబాద్‌(జనంసాక్షి):** బెట్టింగ్‌ యాప్స్‌పై విచారణ కొనసాగుతుంది.ఈక్రమంలో బెట్టింగ్‌ యాప్స్‌ వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలంటూ రీతూ చౌదరి, విష్ణుప్రియకు ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత గురువారం ఇద్దర్నీ కూడా పోలీసులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే మరోసారి విచారణకు రావాలని ఇద్దరికి సమాచారం ఇచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలంటూ చెప్పగా... ఇప్పటి వరకు విష్ణుప్రియ, రీతూ చౌదరి విచారణకు రాలేదు. ఓవైపు విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చినప్పటికీ యాంకర్‌ విష్ణుప్రియ మాత్రం హైకోర్టులో పిటిషన్‌ వేశారు. తనపై మియాపూర్‌ పోలీస్‌స్టేషన్‌తో పాటు పంజాగుట్ట పోలీస్‌ స్టేషన్‌లో బెట్టింగ్‌ వ్యవహారానికి సంబంధించి రెండు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు అయ్యాయని, ఈ రెండింటినీ క్వాష్‌ చేయాలంటూ హైకోర్టులో యాంకర్‌ పిటిషన్‌ వేశారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత విష్ణుప్రియ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు విష్ణుప్రియ విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే యూట్యూబర్‌ రీతూ చౌదరిని కూడా విచారణకు రావాల్సిందిగా పంజాగుట్ట పోలీసులు స్పష్టం చేయగా.. ఇప్పటి వరకు కూడా ఆమె విచారణకు రాలేదు. గతంలో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినప్పుడు కూడా రీతూ చౌదరి మూడు గంటలకు హాజరయ్యారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని చెప్పినప్పటికీ రీతౌ చౌదరి గైర్హాజరయ్యారు.

# ఏప్రిల్‌ 3న మంత్రివర్గ విస్తరణ

ఇంచార్జ్‌ మీనాక్షి నటరాజన్‌, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌, టీపీసీసీ చీఫ్‌ మహేశ్‌ కుమార్‌ గౌడ్‌.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్‌ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్‌ కుమార్‌ గౌడ్‌ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్‌ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్‌ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్‌ తన ఆవాజ్‌ విన్పించడం సహా సీనియర్‌ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్‌.. అట్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్‌ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్‌ రెడ్డి. మరోవైపు వివేక్‌ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్‌, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్‌ కోదండరామ్‌ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్‌ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్‌ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్‌ బెర్త్‌ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్‌ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్‌ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్‌ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్‌ కాంపిటేషన్‌ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్‌ పార్టీలో చర్చ మొదలైంది.

## మరో మృతదేహం లభ్యం

మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్‌ కింద కన్వేయర్‌ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్‌ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్‌ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్‌ పరికరాలు గ్యాస్‌ కట్టర్‌ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్‌ మనోజ్‌ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్‌ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్‌ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

# విద్యా,ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

టీచర్ల రిక్రూట్‌మెంట్‌ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్‌ ఔట్స్‌ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్‌ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్‌ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్‌ చేసిందని, ఇక కాంగ్రెస్‌ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్‌ తీసుకుంటుందని రాకేశ్‌ రెడ్డి విమర్శించారు. అంతమందిని రిక్రూట్‌ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూపారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల తెలంగాణ అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్‌ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్‌ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్‌ రెడ్డి అన్నారు.

విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్‌ ఔట్స్‌ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్‌ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి-టైర్డ్‌ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్‌ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్‌ వాల్‌, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్‌ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాల న్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్‌ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌ రావు కౌంటర్‌ ఇచ్చారు. తాము ఒక్క టీచర్‌ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌ రావు సవాల్‌ విసిరారు.బీఆర్‌ఎస్‌ హయాంలో ఒక్క టీచర్‌ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్‌ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్‌ వేస్తున్నా.. బీఆర్‌ఎస్‌ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్‌ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్‌ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్‌ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్‌ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

### హరితహారంలో హానికర కోనోకార్పస్‌ చెట్లు

**- మాజీమంత్రి వేముల వ్యాఖ్యలపై స్పీకర్‌ వెల్లడి**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో హరితహారం కార్యక్రమంపై ఆసక్తికరమైన చర్చ చోటు చేసుకుంది. బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో 200 కోట్ల మొక్కలు నాటామని, దీంతో రాష్ట్రంలోని అటవీ కవచం 7 శాతం పెరిగిందని వివరించారు. దీనిపై స్పీకర్‌ గడ్డం ప్రసాద్‌ కుమార్‌ స్పందిస్తూ, హరితహారం పేరుతో నాటిన మొక్కల్లో ఆరోగ్యానికి హానికరమైన కోనోకార్పస్‌ చెట్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ చెట్లు- ఆక్సిజన్‌ ఉత్పత్తికి ముప్పుగా మారుతాయని, పైగా అవి పక్షులకు కూడా సహజ వాతావరణాన్ని అందించలేవని తెలిపారు. బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే ఈ చెట్లు- కొద్ది మాత్రమే నాటినట్లు- సమర్థించగా, స్పీకర్‌ పెద్ద ఎత్తున నాటినట్లు- స్పష్టం చేశారు. హైవేలు, డివైడర్లు సహా అనేక ప్రాంతాల్లో ఇవి కనిపిస్తున్నాయని, కాబట్టి వీటిని వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రభుతానివన్నీ తప్పుడు లెక్కలే..:హరీశ్‌

కాంగ్రెస్‌ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్‌ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఒక్క టీచర్‌ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌ రావు సవాల్‌ విసిరారు. బీఆర్‌ఎస్‌ హయాంలో ఒక్క టీచర్‌ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్‌ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్‌ వేస్తున్నా.. బీఆర్‌ఎస్‌ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్‌ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్‌ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్‌ తెరిపించామని బాగానే చెప్పారు.

## పార్టీ ఫిరాయింపులపై తేల్చాల్సింది స్పీకరే

రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని జస్టిస్‌ బీఆర్‌ గవాయ్‌ ధర్మాసనం పేర్కొంది. ఎప్పటిలోగా తేల్చాలనే విషయంలో గత తీర్పులు స్పష్టంగా చెప్పలేదని పేర్కొంది. అలాంటప్పుడు ఆ తీర్పును కాదని ఎలా ముందుకు వెళ్లగలమని చెప్పింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి రాయగలమని ప్రశ్నించింది. పిటిషనర్ల వాదనలు ముగియడంతో విచారణను సుప్రీంకోర్టు విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

## దక్షిణాదిలో డీలిమిటేషన్‌ వ్యవహారం..

ఒడిశా, పంజాబ్‌ నుంచి ముఖ్యమంత్రులు, డిప్యూటీ-సీఎంలు హాజరై తమ గళాన్ని తెలియజేశారు. డీలిమిటేషన్‌తో ఏర్పడే విపత్తును గురించి ప్రస్తావించారు. తదుపరి సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ కూడా ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇదిలా ఉంటే డీలిమిటేషన్‌పై ఉద్యమం ఉధృతం అవుతున్న వేళ బీజేపీ అధిష్టానం అప్రమత్తం అయింది. తమిళనాడు అన్నాడీఎంకే ప్రధాని కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి పళినిస్వామికి కబురు పంపింది. దీంతో ఆయన అత్యవసరంగా దేశ రాజధాని ఢిల్లీకి బయల్దేరారు. ఢిల్లీలో బీజేపీ అగ్ర నేతలను కలిసే అవకాశం ఉంది. సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్‌ షాను కలిసే ఛాన్సుందని తెలుస్తోంది. అంతేకాకుండా వచ్చే ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో మరోసారి బీజేపీ-ఏఐడీఎంకే పొత్తు ఉండే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక పర్యటనలో భాగంగా ఢిల్లీలో ఏఐడీఎంకే పార్టీ ఆఫీసును ఈపీఎస్‌ ప్రారంభించనున్నారు.

# ఆర్థికబిల్లుకు ఆమోదం

జిడిపీ 10.1 శాతం [illegible]క్కువగా ఉంటుందని అంచనా.

**పార్లమెంట్‌ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు**

కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్‌ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్‌ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్‌ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్‌ కమిటీ- తన నివేదికను పార్లమెంట్‌ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్‌ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్‌ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్‌ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్‌ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్ర యించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్‌ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్‌ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్‌ ట్రేడింగ్‌, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్‌ డిజిటల్‌ స్పేస్‌, కంప్యూటర్‌ సిస్టమ్‌ల అందుబాటు-కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్‌ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్‌ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్‌ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌ ప్రకటనలపై ఈక్వలైజేషన్‌ లెవీ లేదా డిజిటల్‌ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్‌ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్‌, మెటా, ఎక్స్‌ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్‌ ప్రకటనలపై ఈక్వలైజేషన్‌ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## మా ఎన్నికల్లో భారత్‌ జోక్యం చేసుకుంటుందేమో?

"త్వరలో మా దేశంలో జరగబోయే ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకునేందుకు శత్రు దేశ నాయకులు కృత్రిమ మేధ సాధనాలను ఎక్కువగా ఉపయోగించుకుంటున్నట్లు మాకు సమాచారం ఉంది. చైనా ప్రభుత్వం ఈ ప్రయత్నాలు చేసేందుకు అధిక అవకాశాలు ఉన్నాయి. భారత ప్రభుత్వానికి ఆ సామర్థ్యం, ఉద్దేశం ఉంది" అని లాయిడ్‌ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలపై ఒట్టావాలోని చైనీస్‌, భారత దౌత్య కార్యాలయాలు ఇంకా స్పందించలేదు. కాగా.. గతంలో కెనడా ఇలాంటి ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కెనడా ఎన్నికల్లో విదేశీ ప్రభుత్వాల జోక్యం అంటూ వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు నిమిత్తం ఆ దేశ ప్రభుత్వం ఓ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఆ కమిషన్‌ ఇచ్చిన నివేదికలో న్యూదిల్లీపై తీవ్ర ఆరోపణలు చేసింది. "ఫెడరల్‌ ఎన్నికల్లో పోటీ చేసిన మూడు రాజకీయ పార్టీల నాయకులకు భారత ప్రభుత్వం ప్రాక్సీ ఏజెంట్ల ద్వారా రహస్యంగా ఆర్థికసాయం అందించినట్లు తెలుస్తోంది" అని కెనడియన్‌ కమిషన్‌ పేర్కొంది. దీన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. వాస్తవానికి భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడానే జోక్యం చేసుకుంటోందని, దీనివల్ల మన దేశంలో అక్రమ వలసలు, వ్యవస్థీకృత నేర కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయని మండిపడింది.2023 జూన్‌లో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ కెనడాలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ ఆ దేశ ప్రధాని జస్టిన్‌ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. వాటిని న్యూదిల్లీ తీవ్రంగా ఖండించింది. దీనిపై ఇరుదేశాల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతుండగానే.. కెనడా పదేపదే న్యూదిల్లీపై ఆరోపణలు చేస్తూనే ఉంది. ఇదిలాఉండగా.. కెనడా నూతన ప్రధానిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన మార్క్‌ కార్నీ ముందస్తు ఎన్నికలకు సిద్ధమయ్యారు.

## పార్లమెంట్‌ను తప్పదోవ పట్టించిన కిరణ్‌ రిజిజు

### మంత్రిపై కాంగ్రెస్‌ హక్కుల నోటీసు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు తప్పుడు ప్రకటనలు ఆపాదిస్తూ సభను 'తప్పుదోవ పట్టించినందుకు' పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్‌ రిజిజుపై సభా హక్కుల తీర్మానానికి లోక్‌సభలోని కాంగ్రెస్‌ విప్‌ మాణిక్కమ్‌ టాగూర్‌ మంగళవారం ఒక నోటీస్‌ ఇచ్చారు. లోక్‌సభలో కార్యక్రమాలు, ప్రవర్తన నిబంధనావళి పరంగా రిజిజు సోమవారం సభను 'కావాలనే తప్పుదోవ పట్టించారు' అని కాంగ్రెస్‌ ఎంపి టాగూర్‌ లోక్‌సభ స్పీకర్‌ ఓమ్‌ బిర్లాకు అందజేసిన తన నోటీసులో ఆరోపించారు. 'సోమవారం సభ సమావేశమైన కొద్ది సేపటికే మధ్యాహ్నం దాదాపు 12 గంటలకు కిరణ్‌ రిజిజు కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు తప్పుడు ప్రకటనలను ఆపాదించారు. శివకుమార్‌ ఆతరువాత ఆ ప్రకటనలను అబద్ధాలని, పరువునష్టం కలిగించేవని ఖండించారని టాగూర్‌ పేర్కొన్నారు. తదనుగుణంగా రిజిజు వ్యాఖ్యలు సభా హక్కులకు భంగం కలిగిస్తున్నాయని, సభను ధిక్కరిస్తున్నాయని, సభలో అబద్ధపు, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయడం సభా హక్కులకు భంగకరం, ధిక్కరణ కిందకు వస్తున్నాయని టాగూర్‌ అన్నారు. ఈ వ్యవహారంలో కిరణ్‌ రిజిజుపై సభా హక్కుల ఉల్లంఘన పక్రియ ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని టాగూర్‌ తెలిపారు. రాజ్యాంగ పదవిని నిర్వహిస్తున్న కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు ఒకరు ముస్లింలకు రిజర్వేషన్‌ కల్పన నిమిత్తం రాజ్యాంగాన్ని తమ పార్టీ సవరిస్తుందని ప్రకటించినట్లు- రిజిజు సోమవారం సభలో చెప్పారు. మంత్రి ఆ నాయకుని పేరు ప్రస్తావించకపోయినప్పటికీ ఆయన శివకుమార్‌ను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు.

# 'జమిలి' జేపీసీ గడువు పొడిగింపు



వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు- 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని జాయింట్‌ పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు- ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్‌ నాథ్‌ కోవింద్‌ అధ్యక్షతన వన్‌ నేషన్‌ వన్‌ ఎలక్షన్‌ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్‌ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్‌ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు- చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్‌, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు హెచ్చింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీ-లో చేరుస్తున్నట్లు- లోక్‌సభ సెక్రటరీ జనరల్‌ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచి వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి రాజీనామాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడింది.జమిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పాటు- చేశారు. కమిటీ- కాలపరిమతి ప్రస్తుత సమావేశాల చివరి వారం మొదటి రోజున ముగియవలసి ఉన్నది. కాగా, రానున్న వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడిగించింది. 39 మంది ఎంపిలతోఏర్పాటు- చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కమిటీ- కాలపరిమితి ఏప్రిల్‌ 4న ముగియనున్నది. బిల్లుపై చేయవలసిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జెపిసి గడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలియజేసింది.

## బంగ్లాలో మళ్లీ రాజకీయ సంక్షోభం

తాజాగా ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చెలరేగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అక్కడి ఆర్మీ వర్గాలు అత్యవసర సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఈమేరకు పలు మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. బంగ్లా ఆర్మీ చీఫ్‌ జనరల్‌ వకార్‌- ఉజ్‌- జమాన్‌ నేతృత్వంలో ఈ అత్యవసర సమావేశం జరిగింది. ఇందులో ఐదుగురు లెఫ్టినెంట్‌ జనరల్స్‌, ఎనిమిది మంది మేజర్‌ జనరల్స్‌తో సహా ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. యూనస్‌ బాధ్యతలు చేపట్టినప్పటినుంచి బంగ్లా ప్రజల్లో అశాంతి, అపనమ్మకం పెరిగిందని ఆర్మీ వర్గాలు తెలిపాయి. దీంతో దేశంలో రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని వెల్లడించాయి. ఈక్రమంలో దేశంలో స్థిరత్వాన్ని పునరుద్ధరించడంలో ఆర్మీ పాత్ర ఎక్కువగా ఉంటుందనే దానిపై అధికారులు చర్చించారు. ఈసమావేశంలో దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించాలని యూనస్‌పై ఒత్తిడి తీసుకురావాలని ఆర్మీ అధికారులు నిర్ణయించారు. అంతేకాక.. సైన్యం పర్యవేక్షణలోనే జాతీయ ఐక్యత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని యోచిస్తుంది. ఇటీవల బంగ్లాలో సైన్యానికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, విద్యార్థి నాయకులు స్వరం వినిపించారు. ఈక్రమంలోనే యూనస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు జరగనున్నట్లు సమాచారం అందింది.

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

- తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం



**హైదరాబాద్, మార్చి25 (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు.. మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురం మన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9సీ, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7సీ, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6సీ, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

# చరిత్ర సృష్టించిన నిమ్స్ వైద్యులు

- దక్షిణ భారత దేశంలో రోబోటిక్ ద్వారా మొదటి కిడ్నీ మార్పిడి
- నిమ్స్ వైద్య బృందాన్ని అభినందించిన నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప



**ఖైరతాబాద్, మార్చి 25 (జనం సాక్షి) :** దక్షిణ భారత దేశంలోనే చారిత్రాత్మకమైన మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోబోటిక్ ద్వారా కిడ్నీ మార్పిడితో నిమ్స్ యూరాలజిస్టులు చరిత్ర సృష్టించారు. ఒక సంచలనాత్మక విజయంలో, నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) లోని యూరాలజిస్టులు ఇన్‌స్టిట్యూట్ యొక్క మొట్టమొదటి రోబోటిక్ ద్వారా కిడ్నీ మార్పిడిని విజయవంతంగా నిర్వహించారు. ఇది ప్రజా ఆరో గ్య సంరక్షణలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని, ఈ అరుదైన ఘనతను సాధించి నందుకు వైద్య బృందానికి నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అభినందించారు. ఈ అరుదైన ఘనత భారతదేశంలో మూత్రపిండ మార్పిడి కోసం రోబోటిక్-సహాయక శస్త్ర చికిత్సను స్వీకరించే కొన్ని ఆసుపత్రులలో నిమ్స్ ను ఒక ఉన్నత స్థాయిలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రం నల్గొండకు చెందిన 33 ఏళ్ల వ్యక్తి దాదాపు ఒక దశాబ్దం పాటు ఎండ్-స్టేజ్ మూత్రపిండ వ్యాధితో పోరాడుతున్నాడు. 2017లో ప్రత్యక్ష-సంబంధిత మూత్రపిండ మార్పిడి చేయించుకున్న తర్వాత, అతను తరువాత దీర్ఘకాలిక తిరస్కరణకు గురయ్యాడు. రెండవ మార్పిడి అవసరం అయింది. ఈసారి, అతను కాడవెరిక్ కిడ్నీని పొందాడు. ఇది మునుపటి శస్త్రచికిత్స కారణంగా శస్త్రచికిత్సను చాలా క్లిష్టతరం మారింది. ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, శస్త్రచికిత్స ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించబడింది. కొత్తగా మార్పిడి చేయబడిన మూత్రపిండం వెంటనే పనిచేసింది, అది కనెక్ట్ చేయబడిన వెంటనే మంచి మూత్ర విసర్జనను జరగడమే కాకుండా రోగి సజావుగా కోలుకుంటున్నాడని ఇన్స్టిట్యూట్ యొక్క ప్రధాన యూరాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ ప్రొఫెసర్ డా.రాహుల్ దేవరాజ్, రోబోటిక్ మార్పిడిని మైలురాయి విజయంగా అభివర్ణించారు. ప్రొఫెసర్ డా.రాహుల్ దేవ్‌రాజ్, యూరాలజీ బృందంతో పాటు, తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య మంత్రి దామోదర్ రాజ నరసింహ, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పలకు కృతజ్ఞతలు తెలిపారు. వారు నిమ్స్ ఆసుపత్రికి అత్యాధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకు రావడంలో, అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ అన్ని రోగులకు అందుబాటులో ఉండేలా చూడటంలో వారు చేసిన నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఆరోగ్యశ్రీ పథకం కింద ఈ ప్రక్రియ ఉచితంగా జరిగింది.

# వైఫల్యాలను ప్రశ్నిస్తే పోలీస్ కేసులు, అసెంబ్లీలో సస్పెన్షన్లు

- సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు




**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే పోలీసు కేసులు... అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్లు చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం లేకుండా పోయిందన్నారు. ఇందిరా పార్కు దగ్గర ధర్నాలకు అనుమతించడం లేదన్నారు. ఆశా వర్కర్లను సొమ్మసిల్లేలా పోలీసులతో కొట్టిస్తున్నారని, రెండు లక్షల రుణమాఫీ మీద ప్రభుత్వం చేతులెత్తేసిందని, రుణమాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లు ఎక్కువ. 6 నెలలైనా ఇప్పటికీ అందరికీ మాఫీ కావడం లేదని, రేవంత్ రెడ్డి దేవుళ్లమీద ఒట్టుపెట్టి రైతులను మోసం చేశాడని, దేవుళ్లనే మోసం చేసిన రేవంత్ రెడ్డికి రైతులను మోసం చేసుడు ఓ లెక్కా అడుగడుగునా దగా, అక్కా చెల్లెళ్లకు దగా, నిరుద్యోగులకు దగా రైతులకు దగా, మహిళలకు దగా, ఆసరా పెన్షన్ దారులకు దగా అసెంబ్లీలో మేం అడుగుతుంటే ప్రతిదాడులు చేస్తున్నారని, సమాధానమిస్తలేరని, అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎత్తేశారని, రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని సూచించారు. 'యాసంగి రైతుబంధును ఊరించి, ఊరించి వేస్తున్నరు. బడా బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తున్నరు 14 వేల కోట్లు రైతుబంధు ఇవ్వమంటే డబ్బులుండవు. రిటైరైన ఉద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండవన్నారు. ఇవాళ 25వ తారీఖు అంగన్ వాడీలకు జీతాలు పడలేదు. 1వ తారీకునే జీతాలిస్తామని చెబుతున్నారు. మాటలే తప్ప చేతలు లేవు. డబ్బుల్లేవంటున్నారు. 20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో టెండర్లు ఎట్లా పిలుస్తున్నవు. 15 వేల కోట్లతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్సు టెంటర్లు ఎట్లా పిలుస్తున్నవు. 7 వేల కోట్లతో జీహెచ్ఎంసీలో టెండర్లు ఎలా పిలుస్తున్నవు? నీ భూములున్న మీ అత్తగారిల్లు ఆమన్ గల్ కు 5 వేల కోట్లతో 10 లైన్ల రోడ్డు ఎలా వేస్తున్నవు. ఫ్యూచర్ సిటీ పేరు మీద మా నిరుద్యోగులకు భృతి ఇవ్వమంటే డబ్బుల్లేవు అంటవు. రైతుబంధు ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ ఇవ్వమంటే రిటైర్డు ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వమంటే ప్రజలు గమనిస్తున్నరు. రైతాంగం ఎక్కడికక్కడ రైతుబంధు, రుణమాఫీపై సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ వెంట పడుతూనే ఉంటామని, రైతుల పక్షాన ఈ కాంగ్రెస్ ను నిలదీస్తూనే ఉంటామని అన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనా చారి మాట్లాడుతూ 15నెలల కాలంలో మాటలు తప్ప చేతల్లో చేసింది ఏమీలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారి పనిచేస్తుందన్నారు. శాసన సభ, శాసన మండలిలో సాంకేతిక అవసరాల కోసమే వాడుతున్నారు. ప్రజా సమస్యలపై శాసన మండలి, శాసన సభల్లో మాట్లాడటం లేదు. ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ ల హక్కులు కాలారాస్తున్నారు. ప్రశ్నవాలిని రద్దు చేయడం దుర్మార్గం. రేవంత్ నాయకత్వన దుర్మార్గమైన పాలన సాగుతుందన్నారు. 14ఏండ్లు పోరాటం చేసి తెలంగాణ ను సాదించామని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుఖుస్సేన్, ఏరోళ్ల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, బట్టి జగపతి, లావణ్య రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, చంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాలకు ఎస్‌బీఐ 37.16 లక్షలు వితరణ



హైదరాబాద్, మార్చి 25 (జనంసాక్షి) : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ ఉద్యోగులు తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి పెద్ద ఎత్తున వితరణ అందించారు. హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్, సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేష్ కుమార్, డీజీఎం సీడీఓ జితేంద్ర కుమార్ శర్మ, కెప్టెన్ సంజయ్ అపేజ్‌తోకలిసి రూ.37,16,500 చెక్కును గవర్నర్ జిష్ణుదేవ్‌కు మంగళవారం అందజేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పలువురికి స్ఫూర్తినిచ్చేలా ఎస్‌బీఐ ఉద్యోగులు చేపట్టిన మహోన్నత కార్యానికి అభినందనలు తెలిపారు. యుద్ధవీరులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఎస్‌బిఐ నిరంతర మద్దతును ఆయన ప్రశంసించారు. ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్ కుమార్ మాట్లాడుతూ ఎస్‌బీఐలో సమాజానికి, దేశానికి తిరిగి ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల పురోభివృద్ధికి దోహదపడతామన్నారు. కఠోరమైన వాతావరణంలో దేశ రక్షణకు పాటుపడుతున్న సైనికులకు మద్దతు ఇచ్చే విషయంలో ఎస్‌బీఐ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఎస్‌బిఐ సంవత్సరాలుగా ఫ్లాగ్ డే ఫండ్‌కు నిరంతరం మద్దతు ఇస్తోందని, యుద్ధ అనుభవజ్ఞులు, వారి కుటుంబాలు, యుద్ధ వితంతువుల పిల్లల సంక్షేమానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించిందని ఆయన అన్నారు. ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ సాయుధ దళాలకు మద్దతు ఇవ్వడానికి, రక్షణ సంస్థల్లో సౌకర్యాలను మెరుగుపరచడానికి రాష్ట్రంలో అనేక ముఖ్యమైన కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రపంచంలోనే 4వ అత్యంత విశ్వసనీయమైన బ్యాంక్‌గా ర్యాంక్ పొందిందని, ప్రతి భారతీయుడు దానిపై ఉంచే నమ్మకానికి నిదర్శనమని గౌరవ గవర్నర్‌కు తెలియజేశారు. హైదరాబాద్ సర్కిల్‌లో 1204 ఎస్‌బీఐ శాఖలు ఉన్నాయని, ఇది బ్యాంకు విస్తృతమైన పరిధిని, సమాజానికి సేవ చేయాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. అలాగే, యుద్ధ అనుభవజ్ఞులు మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి నిరంతర మద్దతు ఉంటుందని సిజిఎం గవర్నర్‌కు హామీ ఇచ్చారు.

# గంజాయి నియంత్రణపై పటిష్టమైన నిఘా ఉంచాలి!

- చట్టబద్ధంగా పని చేసినప్పుడు గుర్తింపు
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

(ప్రత్యేక ప్రతినిధి/జనం సాక్షి)




నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ,ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. సిపి మాట్లాడుతూ ... ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పుక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, ఎస్సీ , ఎస్టి కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుంది అని అదే ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలని, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్లాలని, కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఎలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలని, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలని, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# కోల్‌ఇండియా అధికారుల జీతభత్యాలపై పరిశీలన

(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి)


కోల్ ఇండియా అధికారుల జీత వ్యత్యాసాన్ని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం సానుకూలంగా ఉంది. ఈ సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. సమావేశంలో ఇతర మహారత్న కంపెనీల వేతన వ్యవధి, అధికారులు, అధికారులు కాని వారి వేతన స్కేళ్లు మరియు ఇతర సంబంధిత పత్రాలపై చర్చించినట్లు సమాచారం. ఈ విషయంలో, మంత్రిత్వ శాఖ పూర్తి సమాచారాన్ని కోరింది. ఈ విషయంపై చర్చించడానికి త్వరలో తదుపరి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెబుతున్నారు. ఏప్రిల్ 7న జబల్పూర్ హైకోర్టులో జరిగే విచారణకు ముందే బొగ్గు అధికారుల జీతాల వ్యత్యాస సమస్యను పరిష్కరించాలని బొగ్గు మంత్రిత్వ శాఖ కోరుతోంది. సోమవారం జరిగిన సమావేశంలో బొగ్గు జాయింట్ సెక్రటరీ బిబి పాటి, సిఐఎల్ డైరెక్టర్ హెచ్ఆర్ డాక్టర్ వినయ్ రంజన్, ఎన్‌సిఎల్ డైరెక్టర్ హెచ్ఆర్ మనీష్ కుమార్, ఎంసిఎల్ డైరెక్టర్ హెచ్ఆర్ కేశవ్ రావు మరియు డిపిఇ ప్రతినిధి పాల్గొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జబల్పూర్ హైకోర్టులో అధికారుల జీతాల వ్యత్యాసంపై విచారణ జరుగుతోందని ఇక్కడ ప్రస్తావించాలి. మార్చి 11న విచారణ తర్వాత, జబల్పూర్ హైకోర్టు బొగ్గు మంత్రిత్వ శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 7కి వాయిదా వేసింది.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలి

- టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్




**హైదరాబాద్, మార్చి 25 (జనంసాక్షి) :** న్యాయం కోసం కేసులను వాదించే న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలులోకి తీసుకురావాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టుకు చెందిన న్యాయవాది ఇజ్రాయిల్ పై పాశవికంగా దాడి చేసి హత్య చేయడం హేయమైన చర్య అని, న్యాయవాదిపై హత్యకు పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. న్యాయమూర్తులపై, న్యాయ వాదులపై ఇటీవల దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులు, హత్య ఉదంతాలను దృష్టిలో ఉంచుకొని న్యాయవాదుల పరిరక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలులోకి తీసుకురావాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.



# బొజ్జు పటేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**ఖానాపూర్ రూరల్, మార్చి 25 (జనం సాక్షి) :** మంత్రి వర్గ విస్తరణ లో ఖానాపూర్ శాసన సభ్యులు బొజ్జు పటేల్ ఖానాపూర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న డైనమిక్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు మంత్రి పదవి ఇచ్చి అడవుల జిల్లా అదిలాబాద్ కు న్యాయం చేయాలని అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంతి భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాజా మాజి మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో ఖానాపూర్ నియోజకవర్గము తో పాటు ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి వేగంగా జరగాలంటే బొజ్జు పటేల్ కు మంత్రి పదవి ఇస్తే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ లు నాయకులు జన్నారపు శంకర్,పరిమి సురేష్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాష,మండల మైనార్టీ అధ్యక్షులు సలీం ఖాన్ లు పాల్గొన్నారు.

# దేశంలో ఫాసిజాన్ని గుర్తించడం ఇప్పుడు కాకపోతే మరెప్పుడు?



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) త్వరలో జరగనున్న 24వ మహాసభలకు ముందుగా విడుదల చేసిన ముసాయిదా తీర్మానం కంటే ఆ పార్టీ పోలిట్ బ్యూరో జారీ చేసిన అంతర్గత నోట్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొట్టడ మే గాక ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. ముసాయిదా తీర్మానం కొన్ని చోట్ల ప్రస్తుత రాజకీయ పరిస్థితులను, మోడీ ప్రభుత్వాన్ని విశ్లేషించడానికి "నయా ఫాసిస్టు లక్షణాలు" అనే వ్యక్తీకరణను ఉపయోగించింది. అయితే నయా ఫాసిస్టు లక్షణాలు అనే వ్యక్తీకరణను కేవలం లక్షణాలు లేదా ధోరణుల గా మాత్రమే అర్థం చేసుకోవాలి గానీ మోడీ ప్రభుత్వాన్ని ఫాసిస్టు లేదా నయా ఫాసిస్టు పాలనగా అర్ధంచేసుకోకూడదని నోట్ స్పష్టం చేసింది. భారతదేశం లోని ప్రస్తుత పరిస్థితుల విశ్లేషణ విషయంలో సిపిఎం పార్టీ సిపిఐ లేదా సిపిఐ (ఎం-ఎల్) పార్టీలకు భిన్నంగా ఉందని నోట్ స్పష్టం చేసింది.

బహుశా నయా ఫాసిజం అనే వ్యక్తీకరణ సిపియమ్ శ్రేణులలో గందరగోళా న్ని సృష్టించి ఉండవచ్చు. ప్రస్తుత సందర్భంలో సిపియమ్, సిపిఐ (యమ్. యల్) పార్టీల మధ్య వ్యత్యాసం ప్రధానంగా నయా అనే పదం చుట్టూనే తిరుగుతుంది కాబట్టి నోట్ దాన్ని వివరించాల్సిన పరిస్థితికి నెట్టబడింది. ప్రస్తుత భారతదేశంలో ఫాసిజం కేవలం ఒక ధోరణి మాత్రమేనని అది ప్రదర్శించే లక్షణాలు కేవలం పురిట్లోనే ఉన్నాయని ఇంకా పాతుకుపోలేదని లేదా నిర్ణయాత్మకంగా మారలేదని కావున పాలకవర్గ స్వభావాన్ని ఫాసిస్ట్ గా నిర్వచించలేమని నోట్ వివరించింది. సిపియమ్ డాక్యుమెంట్ లో తొలిసారి గా కనిపించిన నయా ఫాసిస్టు పదం గురించి పార్టీ కార్యకర్తల దృష్టి ఎక్కువగా ఉండకూడదనే ఉద్దేశం నోట్ లో కనిపించింది. మరో మాటలో చెప్పాలంటే, ఒకపక్క "ఎఫ్" అక్షరాన్ని (ఫాసిజం అనే పదాన్ని) ప్రస్తావించక తప్పదు అనే పరిస్థితులు ఉండగా, ఫాసిస్టు ప్రమాదాన్ని అతిగా అంచనా వేయకుండా పార్టీని హెచ్చరించడానికే సి.పి.యమ్ ఈ నోట్ ద్వారా ప్రయత్నించింది. సిపిఎం నోట్ ఇటలీ జర్మనీలలో సంభవించిన పాసిజాన్ని సంప్రదాయ ఫాసిజం (క్లాసికల్ ఫాసిజం)గా వర్ణించింది, ఇప్పుడు ఉద్భవిస్తున్న నయా ఫాసిస్ట్ ధోరణి సాంప్రదాయ ఫాసిజం నుండి ఎలా భిన్నమైనదో నోట్ వివరించింది.

సాంప్రదాయ ఫాసిజం దాని నూతన అవతారం మధ్య ఈ వ్యత్యాసాన్ని కచ్చితంగా గమనములోకి తీసు కోవ లసిన అవసరం ఉందని, భారతదేశం ఇప్పుడు చూస్తున్నది అనుభవిస్తున్నది కేవలం కొన్ని నయాపాసిస్టు ధోరణులు మాత్రమే నని వాటిని నిలువరించ కపోతే భవిష్యత్తులో అది నయా పాసింజం గా ఎదగవచ్చని సిపిఎం వాది స్తుంది.

భారతదేశంలోను అంతర్జాతీయంగానూ ఆర్ఎస్ఎస్ ను ఫాసిస్టు సంస్థగా భావించే విస్తృత ప్రగతిశీల అభిప్రాయంతో సిపియమ్ ఏకీభవిస్తుంది. అయితే కొన్ని కీలకమైన విషయాలను గుర్తించాలి. సిపిఎం తన వివరణ లో సాంప్రదాయక ఫాసిజానికి నమూనాలుగా పిలుస్తున్న ఇటలీ, జర్మనీ ఫాసిజాల నుండే ఆర్ఎస్ఎస్ తన ఆవిర్భావం నాటి నుంచి అనేక విషయాలను స్వీకరించింది. సైద్ధాంతిక పునాది, సంస్థాగత నిర్మాణం, వ్యవహార శైలీ లాంటి విషయాలను అరువు తెచ్చుకుంది. జర్మనీలో నాజీలు యూదుల పట్ల వ్యవహరించిన రీతిలోనే భారతదేశంలో ముస్లింలను అంతర్గత శత్రువులుగా చూపేందుకు ఆర్.ఎస్.ఎస్ ప్రయత్నిస్తోంది. అయితే, వలస కాలం నాటి భారతదేశ పరిస్థితీ, యుద్ధానంతర ఇటలీ జర్మనీ దేశాల పరిస్థితీ ఒకటి కాదనేది మరో విషయం. ఇటలీ జర్మనీలలో ఫాసిస్టులు ఉనికిలోనికి వచ్చిన కొన్ని సంవత్సరాలలోనే అధికారానికి వచ్చారు.

భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో కానీ భారతదేశం రాజ్యాంగ గణతంత్ర రాజ్యంగా ప్రయాణం ప్రారంభించిన దశాబ్దాలలో గానీ ఏటువంటి ప్రభావం చూపలేని నామమాత్రపు శక్తిగా ఆర్ఎస్ఎస్ మిగిలిపోయింది. ప్రపంచంలో ఒక ఫాసిస్టు ధోరణి దీర్ఘ కాలం కొనసాగి బలాన్ని కూడగట్టుకోవడానికి మారుతున్న సామాజిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మారుతూ గణతంత్ర సంస్థాగత నెట్వర్క్ లోనికి అనూహ్యంగా చొచ్చుకుపోయి దానిని నియంత్రించి అదుపు చేసే స్థాయిక్ ఆర్ ఎస్ ఎస్ ఎదిగిన తీరు ప్రపంచంలో మరె యితర ఫాసిస్ట్ ధోరణికి సాటి లేని ఉదాహరణగా నిలుస్తుంది. ఒక ఫాసిస్టు శక్తి రాజకీయ అధికారంపై పెరుగుతున్న తన పట్టు ద్వారా ఏమి సాధించాలనుకుంటుంది? అది తన శక్తిని మొత్తం ప్రదర్శించి ఫాసిస్టు అజెండాను అమలు చేయాలని సంకల్పిస్తుందా లేక బూర్జువా ప్రజాస్వామ్యానికి శాశ్వతంగా అంటిపెట్టుకుని దాని నియమాల కనుగుణంగా వ్యవహరించాలను కుంటుందా? ఈ విషయంలో ఆర్ఎస్ఎస్ ఉథాన పతనాలు, ఎత్తుగడలు, వెనక్కుతగ్గిన సంధర్భాలు, వ్యూహాత్మక పురోగతులు 100 సంవత్సరాల దాని వునికి, ముఖ్యంగా గత నాలుగు దశాబ్దాలలో దాని నాటకీయ పెరుగుదల, బలసమీకరణ కు సంబంధించిన చరిత్ర పరిశీలిస్తే ఎవరికీ స్వల్పంగానైనా ఆర్ఎస్ఎస్ గురించి సంధిగ్ధత రాకూడదు.

బాబ్రీ మసీదు కూల్చి వేసిన తర్వాత బిజెపి ఏకాకిగా మారిన వైనం కొంత కాలం మాత్రమే ఉంది, తిరిగి ఐదేళ్లలో ఆ పార్టీ అఖిల భారత సంకీర్ణాన్ని ఏర్పాటు చేయగలిగింది. శతాబ్దం మారేనాటికి భారతదేశం ఎన్.డి.ఏ పాలనలోనికి ప్రవేశించింది. పూర్తి కాలం మనుగడ సాగించిన మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వంగా నిలిచింది. 1999 జనవరిలో భజరంగ దళ్ నాయకుడు ధారా సింగ్, అతని బృందం గ్రాహం స్టువార్ట్ స్టెయిన్స్ ను అతని కుమారులు ఫిలిప్, తిమోతీ లను కాల్చిచంపిన ఘటన, మూడు సంవత్సరాల తర్వాత గుజరాత్‌లో చెలరేగిన ముస్లిమ్ వ్యతిరేక మారణకాండ పురులు విప్పుతున్న సంఘ్ బ్రిగేడ్ ఎజెండాకు స్పష్టమైన సంకేతాలను ఇచ్చింది. నరేంద్రమోడీ ప్రభుత్వం గుజరాత్ మారణహోమం గురించి "అసలు జరగనేలేదనే" విధంగా వ్యవహరించినా, భారతదేశం ఇంటా బయటా విస్తృతంగా నిరసినలు ఎదుర్కొంది. 2004లో ఎన్డిఏ ఓటమిని నిర్దేశించడం లో ఇది ప్రధాన పాత్ర పోషించింది. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ఎటువంటి చర్య తీసుకోవడానికి నిరాకరించడంతో సంఘ్ పరివారం తన హిందూ రాజ్య లక్ష్యం వైపు తదుపరి అడుగు వేయడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది.

"హిందూ రాజ్యం వాస్తవ రూపం దాలిస్తే, నిస్సందేహంగా అది ఈ దేశానికి అతిపెద్ద విపత్తు అవుతుంది" అని అంబేద్కర్ ఎనబై సంవత్సరాల క్రితమే హెచ్చరించాడు. భవిష్యత్తును ఊహించి అంతకంటే గొప్ప విషయాన్ని చెప్పలేదేమో! చట్టాలను సవరించడం, చట్టసభ, న్యాయ వ్యవస్థల అమరికను మార్చడం దగ్గర నుంచి రాజ్యాంగ మౌలిక స్ఫూర్తిని పూర్తిగా ఉల్లంఘించే చర్యలను చట్టబద్ధం చేయడం, మన గణతంత్ర రాజ్యాన్ని నియంత్రించే మొత్తం సంస్థాగత నిర్మాణాన్ని, వాతావరణాన్ని దారి మళ్లించడం వరకూ, ఈ ఆర్.ఎస్.ఎస్ – బి.జె.పి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకు పౌర హక్కులు స్వేచ్ఛలను హరించే చర్యలన్నిటినీ తీవ్రతరం చేస్తుంది. ముస్లిం సమూ హాన్ని, సమాజంలోని వివిధ బలహీనవర్గా లను, అసమ్మతి గళాలను లక్ష్యంగా చేసుకొని సాగుతున్న రాజ్య ప్రోద్బలంతో చెలరేగుతున్న విద్వేషం, హింసల కు ప్రభుత్వం నుంచి లోపాయకారీ ఆమోదం అందడం మరో విశేషణం. ఫలితంగా మన ప్రజాస్వామ్య గణతం త్ర రాజ్యాంగ పునాదిపై అపూర్వమైన రీతిలో కొనసాగు తున్న దాడి మనకు స్పష్టంగా అర్థమవుతోంది. నూతన రాజ్యాంగం కోసం సంఘ్ పరివార్ లోని వివిధ సమూహాల నుండి స్పష్టమైన పిలుపులు కూడ వినిపిస్తున్నాయి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జరుగుతున్న పార్లమెంటు చర్చలోబాబాసాహెబ్ అంబేద్కర్ గురించి స్వయానా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానకరమైన వ్యాఖ్యలు చేశాడు.

వాస్తవానికి భారతదేశంలో ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఎన్నికలసంఘం పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉన్నప్పుడు, ఓటర్ల జాబితాల తయారీ నుండి ఓట్లు లెక్కింపు వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియ ఏమాత్రం పారదర్శకంగా లేకుండా ఏకపక్షంగా మారుతున్నప్పుడు భారత దేశ ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఒక ముఖ్యమైన రక్షణగా ఉండగలవా? హిట్లర్ కూడ ఎన్నికల మార్గం ద్వారా అధికారంలోనికి వచ్చి 99 శాతం ఓట్లను పొందేందుకు శాశ్వతంగా నియంతృత్వాన్ని అమలు చేయడానికి మొత్తం ప్రతిపక్షాన్ని క్రమక్రమంగా తుడిచిపెట్టాడని గుర్తుంచుకోవాలి. భారతదేశంలో 50 ఏళ్ల పాటు నిరాటంకంగా పరిపాలన సాగిస్తామని అమిత్ షా చెబుతూనే ఉన్నాడు. ప్రతి ఎన్నికలలో గెలిచి అధికారాన్ని అంటిపెట్టుకొని ఉండేందుకు బిజెపి తెగించి విద్వేష ప్రచారం చేస్తున్న సందర్భాలను మనం ఇప్పటికే ఎన్నో చూసాము. భారతదేశంలో ఎన్నికలు చాలా హాస్యాస్పదంగా మారుతున్నాయి. ప్రపంచం దృష్టిలో భారతదేశం ఎన్నికల ద్వారా నడిచే ప్రజాస్వామ్య దేశమని చూపడానికి, దేశంలో ప్రజలకు చట్టబద్ధతను చూపటానికే ఉద్దేశించబడుతున్నాయి.

ఇప్పటివరకు తన రాజకీయ ప్రయాణంలో బిజెపికి అనేకమంది మిత్రులు సహాయకులు లభించిన మాట నిజమే. దాని సంప్రదాయ మిత్రులతో బాటు తరచుగా నయా ఉదారవాద అజెండా పునాదిగా ఉన్న పార్టీల నుండి విస్తృత మద్దతు పొందుతున్నట్లే, లోపాయకారీ హిందుత్వ రాజకీయ అజెండా కొనసాగింపు ఆధారంగా కూడా మద్దతు పొందగలుగుతుంది. అసమ్మతి వాదుల గొంతు నులమడం, ఇస్లామ్ మతాన్ని భూతంగా చూపించడం, ముస్లింలు ఇతర మైనార్టీలు అట్టడుగు వర్గాలపై తీవ్రస్థాయిలో హింస ద్వేష పూరిత ప్రచారం కొనసాగించడం, పౌర హక్కులు, ప్రజాస్వామిక హక్కులు, ప్రజాస్వామిక వేదికలు పలుచబడటం పట్ల భారతదేశ ప్రజాక్షేత్రంలో కొద్దిపా టి స్పందన వ్యతిరేక వాణి కనిపిస్తున్నాయి. అంబేద్కర్, రాజ్యాంగాన్ని కేవలం "అప్రజాస్వామిక గడ్డపై అత్యంత ఉన్నతంగా అలంకరించిన ప్రజాస్వామ్యం" గా అభివర్ణించడంలో ఆశ్చర్యం లేదు. ఫాసిజానికి వ్యతిరేకం గా ప్రతిఘట నను నిర్మించడంలో నాయకత్వ పాత్ర పోషిస్తూ, పెరుగుతున్న ఫాసిస్టు దాడి నేపథ్యంలో అత్యంత స్థిరమైన ప్రజాస్వామ్యం కోసం ముందువరుసలో నిలబడే నిబద్ధత గల కమ్యూనిస్టులుగా మన కర్తవ్యాన్ని బోధిస్తుంది.


భారత రాజ్యం ఫాసిస్టు రాజ్యం కాదని నోట్ పేర్కొంది. సరే, భారత దేశంలోని రాజ్యవ్యవస్థ పూర్తిస్థాయి ఫాసిస్టుగా మారిందని ఎవరూ చెప్పలేదు. కానీ విస్తృతమైన ప్రభుత్వ యంత్రాంగంలో అంతర్గత సంస్థాగత ప్రతిఘటన చాలా బలహీనంగా ఉందనీ, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ తాలూకు అవయువాలను, దానిసామర్థ్యాన్ని నాశనం చేయడానికి తీవ్ర ప్రయత్నం జరుగుతోందనే వాస్తవాన్ని మనం ఎన్నడైనా విస్మరించగలమా? అందుకే ఇప్పుడు అంబేద్కర్ కానీ, రాజ్యాంగం కానీ, స్వాతంత్ర్య ఉద్యమ వారసత్వం కానీ సంఘ్ పరివార్ ను తీవ్రంగా చికాకు పరిచే అత్యంత కీలక అంశాలుగా మారాయి. కారణం అవి రాజ్యాంగ దార్శనికతను తెలియచేసి స్ఫూర్తిదాయకమైన రాజ్యాంగ పీఠికలో అవి పొందుపరచబడి దిశా నిర్దేశం చేస్తున్నాయి. ఈ ఫాసిస్టు దూకుడు ప్రభావానికి బలవుతున్న ప్రజలు తమను తాము రక్షించుకోవడానికి రాజ్యాంగాన్ని ఆశ్రయిస్తున్నారు. విభజనకు గురిచేసే వివక్షపూరితమైన నూతన పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా సాగిన షాహిన్ భాగ్ నిరసనల నుండి సామాజిక గౌరవం కోసం కొనసాగుతున్న దళిత– ఆదివాసి బహుజన అఆందోళనలు, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా తీవ్రతరం అవుతున్న రైతుల–కార్మికుల పోరాటాల వరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి రాజ్యాంగాన్ని ఒక ఆయుధంగా ప్రజలు ఎలా తిరిగి చేతబూనారో మనం చూడొచ్చు. .

పార్టీ తన స్వతంత్ర ఎదుగుదలకు, తన పాత్రను పెంచుకోడానికి కచ్చితంగా ప్రాధాన్యత ఇవ్వాలి. అయితే అంతే ప్రాధాన్యత గల ఫాసిస్టు వ్యతిరేక ఐక్యతను విస్తృత పరచుకొనే లక్ష్యానికి దానిని వ్యతిరేకంగా ఎక్కుపెట్టాలా? ప్రస్తుత లోక్ సభలో ఆ పార్టీకి ఉన్న నాలుగు స్థానాల్లో మూడు తమిళనాడు, ఒకటి రాజస్థాన్ నుంచి ఇండియా కూటమిలో భాగంగా వచ్చాయి. ఆనాటి పరిస్థితులకు కేంద్రమైన కీలక రాజకీయ సమస్యను మరుగున పడేయటం ద్వారా ఏ కమ్యూనిస్టు పార్టీ అయినా తన బలాన్ని, పాత్రను నిజంగా అభివృద్ధి చేసుకోగలదా? ఆధునిక భారతదేశపు ఇటువంటి కీలక సమయంలో కమ్యూనిస్టు ఉద్యమంలో భాగస్వామైన ఏ విభాగం కూడా తడబాటుకు గురి కాదని మేము ఇప్పటికీ ఆశిస్తున్నాము. పెరుగుతున్న ఫాసిస్ట్ విపత్తు నుండీ, అది ఇంకా తీవ్ర భయానక రూపం దాల్చక ముందే భారతదేశాన్ని రక్షించడానికి ఫాసిస్టు వ్యతిరేక ప్రతిఘటనలో కమ్యూనిస్టు స్రవంతిని మన ఐక్యతతో బలోపేతం చేయగలుగుతాము.



- దీపాంకర్ భట్టాచార్య,
జాతీయ ప్రధాన కార్యదర్శి,
సిపిఐ (ఎంఎల్) లిబరేషన్

# గ్రోక్‌తో పరేషాన్‌లో నేతలు!




ఎలాన్ మస్క్ సృష్టి అయిన, ఏఐ నుంచి పుట్టిన గ్రో క్ ఇప్పుడు మన దేశంలోని రాజకీయ నాయకులకు కొరకరాని కొయ్యల మారడంతో ఏకంగా దానిపై ఆంక్షలు విధించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆగమాగం అయిపోతుంది. ఇదంతా భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే అవుతుంది అని, మాస్క్ కోర్టులో కేసు వేసే పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా బిజెపి నేతల కథలన్నీ బయట పెట్టడం జరుగుతుంది. అంతా నిజమే బయట వేయడం జరుగుతుంద అని ఇందులో అబద్ధం ఏమీ లేదని జనం చాలా స్పష్టంగా తెలుసుకుంటున్నారు.

**చారిత్రక నిజాల కుండ బద్దలు.**

చారిత్రక వర్తమాన నిజాలను గ్రోకు బయట పెట్టడం జరుగుతుంది. చరిత్రకు సంబంధించిన స్వాతంత్రోద్యమానికి సంబంధించిన విషయాలను కూడా చాలా వరకు స్పష్టం చేయడం జరుగుతున్న ది. మన పీఎం నరేంద్ర మోడీ అబద్దాలను చాలా ఓపెన్‌గా బయట పెడుతుంటే అయన సైతం ఏమిమాట్లాడని, పరిస్థితి ఉంది అంటే అతిశయోక్తికాదు. ఈ నేపథ్యంలో సావర్కర్ లాంటి వారి చరిత్రను కూడా గ్రోక్ బయట పెట్టడం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితి నుంచి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంటి వారు బయటపడలేని పరిస్థితి ఉంది. ఒక్కటేమిటి ప్రతి ఒక్క విషయంలో చరిత్రకు సంబంధించి అన్నింటిని ఇప్పుడు దూద్ కా దూద్ పానీకా పాని అనే పరిస్థితి నెలకొన్నది. మరో వైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పేదంతా నిజమని ఆయన నీతి నిజాయితీ నీ పోడడం వాస్తవాలను చెప్పడం ఇప్పుడు నరేంద్ర మోడీకి ఇబ్బందికరమైపోయింది.

**కూనాల్ కాప్రి మీద దాడి.**

ఇదిలా ఉండగా మహారాష్ట్రలో వ్యంగ కవి కమెడియన్ కునాల్ కాప్రా మీద పడ్డారు, అధికారం అండ లో ఉన్న గుండాలపై అయన భారం అయిపోయారు!కమెడియన్ పలు వంగ్య కవితల రచయిత, పాట గాడు,కునాల్ కాపరి పైన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం షిండేవర్గం కేసు పెట్టింది. కాపరి సహజంగానే వ్యంగ కవితలు రచనలు చేస్తుంటారు. ఆయన ఇటీవల చేసిన కామేడీ రచనలకు ఆయనను దక్షిణాఫ్రికా కూడా రమ్మని మన గుజరాతీలు ఆహ్వానం పలికిన దాఖలా ఉంది. నిజానికి కమెడియన్లను వారి కామెడీని ప్రజలు, సాహితీవేత్తలు కవితల మీద ఆసక్తి గలవారు ఎందరో ఇష్టపడుతుంటారు. వారి కార్యక్రమాలకు భారీగా హాజరవుతూ ఉంటారు. కవితలు పాటలు మాటలు ఎన్నడూ కూడా హద్దులు దాటి ఉండవు! కేవలం అశ్లీల కవులు మాత్రమే హద్దులు దాటి మాట్లాడుతూ ఉంటారు. రాజకీయ వ్యంగ్యకవులు దశాబ్దాలుగా భారతదేశంలో మాత్రమే కాదు ఇతర దేశాలలోనూ రాణిస్తున్నారు. వ్యంగ్య కార్టూన్లు కూడా మనం చూశాం. అసలే గ్రోఖ్ తో పరేషాన్ లో ఉన్న మన రాజకీయ నాయకులకు మన ఇప్పుడు కాప్రిలాంటి కవులు కమెడియన్లు తలనొప్పిగా మారారు. ఇతని పై దాడి చేసే ప్రయత్నం చేయడం కాకుండా కేసు కూడా నమోదు చేశారు. రాజకీయ నాయకులకు కార్యకర్తలకు కోపం వస్తె కుర్చీల మీద ఆ ప్రతాపం చూపుతారు, అది మనం చూస్తూనే ఉంటాం. ఇక్కడ ముందు అదే జరిగింది. షిండే ను గద్దర్ అని సంబోధించారని కాప్రాని తాము తలుచుకుంటే దేశం నుంచి తరిమికొడతామని, హెచ్చరికలు చేయడం, ట్వీట్ లులు చేయడం, షిండే వర్గీయుల ట్విట్లలో చూస్తున్నాం. సినిమాలను సినిమాలలో ఎంతో మంది రాజకీయ నాయకులను స్టోరీని బట్టి దేశద్రోహులుగా, అవినీతి పరులుగా చిత్రిస్తూ ఉంటారు. అధికారులను లంచగొండులు కూడా చూపించడమే కాదు, దారుణమైన హత్యలు గురి చేస్తూ ఉంటారు. అలాంటివారికి అలాంటి సినిమాలకు సెన్సార్ బోర్డు క్లీన్ చీటీ ఇస్తూనే ఉంది. నేల మీద నేరుగా తప్పులు చేసే వారి గురించి వ్యాఖ్యలు చేసే వారిని నిజం చెప్పే వారిని ఆక్షేపించడం వారిపై దాడులు చేయడం, నిర్బంధాలకు గురి చేయడం ఎంతవరకు సమంజసం చెప్పాలి. ఇటీవల మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకరికి మూడు గంటల పాటు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో ఎవరి పైన అయినా విమర్శలు చేయడం తప్పేమీ కాదు దానిని పాజిటివ్గా తీసుకోవాలి. ఒకరి ఆలోచన చేయడాన్ని తప్పు పట్టొద్దు అన్నారు. పీఎం ఈ మాటలు రాజకీయ నాయకుల గురించి స్పష్టంగా పేర్కొనడం జరిగింది. కానీ ఆచరణలో అది జరుగుతుందా స్వయంగా ప్రధానమంత్రి మరో ప్రశ్న తనే వేసుకొని ఆయనే సమాధానం చెప్పాలి. ఎదుటివారిని చులకనగా చూస్తూ అధికారమే సర్వస్వం అనుకునే వారంతా మన ప్రజాస్వామ్య దేశం మానవ హక్కులను హరించడం కాదు, మనోభావాలను సైతం హరించడం జరుగుతుంది. నిజాన్ని భరించే పరిస్థితుల్లో లేరు. మన దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోతుంది నిరుద్యోగం, ఆకలి అధిక ధరలు, రైతుల కష్టాలు,ఆత్మ హత్యలు, వైద్యం, విద్య లాంటి విశయాల మీద వాస్తవాలను మాట్లాడితే చెబితే, రాస్తే, చూయిస్తే అన్నింటికీ ఇబ్బందులే దీనిని ఏమనాలి? నిజం పట్ల ఎందుకంత కోపం. ద్వేషం . పాపం కుండ పగుల బోతుంది. అందుకే నేమో. పీఎం మోడీ జీ ఆగమాగం. గ్రోక్‌తో అంత భయం. అయన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దోస్తే కదా. అయన మనకు దోస్తే కదా. పుట్ ఏ వర్డ్ టూ ట్రంప్ మోడీజీ.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# ప్రజల జీవితాలను పణంగాపెట్టి.. ఇదనాల్ పరిశ్రమలు?




గత రెండు దశబ్దలకుపైగా భారత పాలకులు మాత్రమే కాకుండా సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తర్వాత తెలం గాణ ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఏదో ఒక సందర్భంలో తమ ఉపన్యాసలలో తమ రాష్ట్రన్ని సింగపూ ర్ చేస్తా అని మాట్లాడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కారణం ఆసియా లో అత్యంత స్థిరమైన మరియు సంపన్న దేశాల లో సింగపూర్ కూడా ఒకటి. సింగపూర్ ఆ స్థాయికి రాత్రికి రాత్రి అయి పోలేదు. అక్కడి నాయకుడు ఆధునిక సింగపూర్ వ్యవస్థాపకు లు లీ కువాన్ యూకి ఆ దేశ ప్రజల పై ఉన్నా అమితమైన ప్రేమ వలనే ఆ దేశం అత్యంత స్థిరమైన సంపన్న దేశాలలో ఒకటి గా నిలిచింది. నాయకుడికి, పాలకుడికి ఆ ప్రాంత ప్రజలపై ప్రేమ కలిగి ఉండాలి, వాళ్ళ ఆరోగ్యం, విద్యా, ఉపాధి అవకాశల కల్పన పై సరైన ప్రణాళికలు కలిగి ఉంటే అభివృద్ధి పదంలో ఆ దేశం దూసుకెళు తుంది. అని చెప్పడానికి ఒక చిన్న ఉదాహరణ.. సింగపూర్ ప్రజలక ు, యువత కి కొన్నేళ్ల క్రితం "చూయింగ్ గమ్ " విపరీతంగా నమిలే అలవాటు ఉండేది. ఆ చూయాంగ్ గమ్ నమిలే అలవాటు వలన తమ ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది అని అలోచించి, చూ ఇంగ్ గమ్ నిషేదించి, ఆ అలవాటు ఉన్నా వాళ్ళు అందరూ అరటి పళ్ళు నమల మని, కొంత కాలం వాటిని ఉచితంగా పంచిన నాయకులు లీ కూవన్ యూ. ఖజానా నింపుకొననే సాకు తో మన దేశం లో ఊరి కొక్క బడి లేకున్నా, మండలనికి ఒక్క నాణ్యమైన వైద్యం అందించే ప్రభుత్వ వైద్య శాల లేకున్నా, గల్లీ, గల్లికి మాత్రం బెల్ట్ షాపులు వచ్చేలా ప్రణాళిక లు జరిగిపోయాయి."మంచి నీళ్ల దొరకని ఊరు ఉంది కానీ, –మందు దొరకని ఊరు లేదంటే " అతి శాయోక్తి కాదు.


ఈ దేశ ప్రజల పై మన పాలకులకు ఎంతటి ప్రేమ ఉంది అంటే ఇందన వనరుల క్షినిస్తున్నాయి, ఇందన వనరుల భద్రత అనే ఒక సాకు చూపిస్తూ కేంద్ర ప్రభుత్వం 2021 లో తీసుకువచ్చిందే "ఇదనల్ 20". ప్రతి లీటర్ పెట్రోల్‌లో 20% ఇథానల్ కలపడం ఈ "ఇథనల్ 20 విధాన లక్ష్యం". ఆరేళ్ళ పాటు వడ్డీ లేని రుణాలు, ఇతర రాయితిలు ఇచ్చి జీవ ఇందన విధానం 2018 ని సవరించి మరీ , ఇదనాల్ 20 లక్ష్యన్ని సాధించడానికి ఇదనాల్ కంపెనీ లు నడపడానికి 2022 నుండి భారత ఆహార సంస్థ తన దగ్గర ఉండే బాఫర్ స్టాక్ నుండి కొంతకాలం అత్యంత తక్కువ ధరలకే ఇథనల్ కంపెనీ లకు కట్టేబెట్టి, తర్వాత ఆహార ధన్యల సెకరణ ఇదనాల్ కంపెనీ యాజమాన్యం కి వదిలే ఈ విధానం పూర్తి గా లోప భూయిష్టమైనది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 ఇదనాల్ కంపెనీలకు అనుమతులు ఇచ్చింది. ప్రపంచ ఆకలి సూచిక (GHI) –2024 ప్రకారం 127దేశాల ఆకలి సూచి లో భారత దేశ 127 స్థానంలో ఉంది.

మన దేశ జనాభా ప్రపంచ జనాభా లో 17% ఉన్నప్పటికి నీటి వనరులు మాత్రం కేవలం 4% మాత్రమే ఉన్నాయి. భవిష్యత్తు ఇంద న వనరుల క్షినత, ఇందన వనరుల భద్రత సాకు చూపి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, అక్కడి స్థానిక ప్రజల అభిప్రాయ సెకరణ కూడా జరుపకుండానే 30 ఇదనల్ ఫ్యాక్టరీల ఏర్పాటుకి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం, భవిష్యత్తులో మన దేశంలో 60కోట్ల మంది తీవ్ర నీటి ఏద్దడికి గురి అవుతారని 2018 లో నీతి అయోగ్ నివేదిక హెచ్చరిక గుర్తుకు లేకపోవడం శోచనీయం. ఆహార ధాన్యాలు పులి యా బెట్టి, తయారు చేసే ఈ ప్రక్రియలో లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు, రోజుకు లక్ష లీటర్ల నీటి వినియోగం తో తయా రు చేసే ఈ ఇథనల్ కంపెనీ, ఆ తయారిలో భాగంగా విడుదల అయ్యే వ్యర్థ రసయనాలు, విష వాయువులు రోజు ఎక్కడికి వదిలి పెడుతుంది అనే దానికి సమాధానం లేదు...? వడ్డి లేని రుణాలు ఇచ్చి, సబ్సిడీ ధాన్యం అందించి, అడ్డగోలు అనుమతులు ఇచ్చి, ఇప్ప టికే అంతత మాత్రం ఉన్నా తెలంగాణ నీటి వనరులను రోజుకు లక్షల లీటర్లు ఉపయోగించుకునే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన ఈ 30 ఇదనాల్ పరిశ్రమలు తెలం గాణ రాష్టాన్ని మొత్తం పీల్చి పిప్పి చేసి, ప్రజల ఆరోగ్యం, ప్రజల బతుకులు పణంగా పెట్టి ఏ ప్రజల ప్రయోజనల కోసం స్థాపిస్తు న్నారు....? ఈ పరిశ్రమలపై స్థానిక ప్రజలకు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ అనేక చోట్ల ఆందోళన బాట పడుతున్నారు. ఈ పరిశ్రమల వలన కలిగే లాభాల కంటే నష్టలే ఎక్కువ ఉండటం తో వివిధ ప్రజా సంఘాలు కూడా ఇదనాల్ కంపెనీ ఏర్పాటు కి వ్యతిరేకంగా స్థానిక ప్రజలు చేస్తున్న పోరాటలో భాగస్వామ్యం అవుతున్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటు కి అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన పాలకులు, స్థానిక ప్రజల కనీస ప్రజాభిప్రాయ సెకరణ కూడా జరపడం లేదు అంటే... ఈ ప్రజా పాలనా ఎవరి మెప్పు కోసం కొనసాగుతున్నది...?

స్థానిక ప్రజలు ఐక్యంగా ఉద్యమనించి నిర్మల్ జిల్లా దిలవర్ పూర్ దగ్గర గల ఇదనాల్ ఫ్యాక్టరీ మూసివేయించారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ రాష్ట్ర లోని మరికొన్ని ఇదనల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్న చోట్ల ప్రజలు ఉద్యమిస్తున్నారు. సూర్యాపేట జిల్లా మోతె మండలం రావిపహాడ్ గ్రామం వద్ద బయో ఫ్యూయల్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ ఇదనాల్ తయారీ కర్మాగారం 34 ఎకరాల విస్తీర్ణం లో నిర్మాణం చేపడుతుంది. స్థానిక ప్రజల అభిప్రాయ సెకరణ లేకుండా నే అన్ని రకాల అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం, స్థానిక ప్రజల భయందోళనలు, సాగు నీరు, తాగు నీరు, పర్యావరణ కలుషితం మరియు అనేక అనుమానలను నివృత్తి చేయకుండా, ఏకపక్షంగా ఇదనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం వైపు ఉంటూ నెలల తరబడి, దశా ల వారిగా ప్రజలు పోరాటం చేస్తుంటే ప్రజాపాలన పేరు చెప్పుకుం టూ పాలనా చేసే ప్రభుత్వం ఉక్కు పాదం మోపి ఆ ప్రజా పోరాటం అణచి వేయాలని చూస్తుంది తప్పితే...ఆ ప్రాంత ప్రజల ఆకాంక్ష అర్థం చేసుకునే స్థితిలో లేక పోవడం సిగ్గుచేటు. ప్రజాపాలనా అంటే ప్రజాభిప్రాయన్ని అణచి వేయడం అనేది స్పష్టం అవుతుంది. స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్న, కొంతమంది శాస్త్ర వేత్త లు సైతం హెచ్చరిస్తు న్నా.... పర్యావరణ వేత్తలు మాటలు పేడ చెవినా బెట్టి మరీ ఎవరి మేలు కోసం ఈ రాష్ట్రములో 30 ఇదనల్ ఫ్యాక్టరీ లు నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారు.

**ఇదనాల్ ఫ్యాక్టరీ లో ప్రజలను బ్రతికించే" సంజీవని "ఏమైనా తయారీ చేస్తున్నాయా...?**

వెంటనే ప్రజల ఆరోగ్యలతో, జీవితలతో చెలగాటం ఆడే తెలంగాణ రాష్ట్రము లో గల 30 ఇదనాల్ పరిశ్రమలకు అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే, పారిశ్రామికారణ జరగాలి. కానీ ప్రజల జీవితాలను పణంగా పెట్టే పరిశ్రమలు తెలంగాణ కి అవసరం లేదు.



అనంతుల మధు
తెలంగాణ యువజన సంఘము
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
ఫోన్ : 9505866698

# ర్యాగింగ్ భూతాన్ని భూస్థాపితం చేయాలి




విద్యా సంస్థలలో ర్యాగింగ్ను అరికట్టేందుకు అనేక కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్ననూ అడపాదడపా ర్యాగింగ్ ఘటనలు చోటుచేసు కుంటునే ఉన్నాయి. ర్యాగింగ్ పేరుతో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను మానసికంగాను మరియు శారీరకంగా గానూ వేధిస్తున్న ఘటనలు ఈ మధ్య కాలంలో అధికంగా చోటుచేసుకుంటున్నా యి. విద్యా సంస్థల్లో తీవ్రమైన ర్యాగింగ్ ఘటనలు జరుగుతున్ననూ కూడా చాలా కొద్ది మంది మాత్రమే ఫిర్యాదు చేస్తుండగా కొందరేమో బయటకు చెప్పుకోలేక మౌనంగా ఉండిపోతున్నారు. కొందరు ర్యాగింగ్ ఒత్తిడి మూలంగా ఏకంగా ఆత్మహత్యలు చేసుకోవడం కడు విచారకరం.

ఇటీవల సొసైటీ అగెనిస్ట్ వాయిలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అనే సంస్థ ఉన్నత విద్యా సంస్థలలో ర్యాగింగ్ భూతంపై1,946 కాలేజీల నుంచి జాతీయ యాంటీ ర్యాగింగ్ హెల్ప్లైన్కు గత మూడేళ్లలో అందిన 3,156 ఫిర్యాదులను విశ్లేషించి లోతైన అధ్యయనం నిర్వహించి 'స్టేట్ ఆఫ్ ర్యాగింగ్ ఇన్ ఇండియా 2022 – 2024' పేరుతో నివేదికని వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ 2022 – 2024 మధ్య కాలంలో మొత్తం 51 మంది విద్యార్థులు ర్యాగింగ్ కారణంగా ప్రాణాలు కోల్పోవడాన్ని ఈ నివేదిక బహిర్గతపరచింది. ఇలా ప్రాణాలు కోల్పోయిన వారిలో ప్రాణాలను రక్షించాల్సిన వైద్య విద్యార్థులు సగం మంది ఉండడం విషాదకరం.

వైద్య కళాశాలల్లోనే ఎక్కువ సంఖ్యలో ర్యాగింగ్ ఫిర్యాదులు రావడం మూలంగా ఆ వైద్య కళాశాలలను ర్యాగింగ్కు 'హాట్స్పాట్స్' గా గుర్తించినట్లు ఈ నివేదిక వెల్లడించడం గమనార్హం. భారతదేశ విద్యార్థుల జనాభాలో వైద్య కళాశాలలు కేవలం 1.1 శాతం మాత్రమే ఉన్నప్పటికిని 2022 – 2024 లలో మొత్తం ర్యాగింగ్ ఫిర్యాదులలో 38.6 శాతం, తీవ్రమైన కేసుల్లో 35.4 శాతం మరియు ర్యాగింగ్ సంబంధిత మరణాలలో 45.1 శాతం వైద్య కళాశాలలు కలిగి ఉండడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం అని నివేదిక పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. గతంలో రాజస్థాన్ లోని కోటాలో 57 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడడం మూలంగా ఆ కోటా విద్యార్థుల ఆత్మహత్యలపై దేశంలో విస్తృత చర్చ జరుగుతున్నప్పటికిని కూడా ర్యాగింగ్ వల్ల సంభవించే మరణాలపై పౌర సమాజం, మీడియా, విద్యాసంస్థలు మరియు ప్రభుత్వం సమాన శ్రద్ధ చూపడం లేదు అని నివేదిక వెల్లడించడం తద్వారా ఆయా విద్యా సంస్థల మరియు ప్రభుత్వ వైఫల్యాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి అని చెప్పవచ్చు. ర్యాగింగ్ ఘటనలు పునరావృతం కాకుండా ఉండే దిశగా ఈ నివేదిక పేర్కొన్న సూచనలను విద్యాసంస్థలు పకడ్బందీగా అమలు పరచాల్సిన అవసరం తప్పకుండా ఉంది. తద్వారా విద్యా సంస్థలలో ర్యాగింగ్ ఘటనలు పునరావృ తం కాకుండా నివారించవచ్చు.



జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

- మృత్యువులోనూ వీడని స్నేహబంధం
- మొరంగపల్లి గ్రామం దగ్గర ఘటన




**వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 25 (జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మోమిన్ పేట మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగింది. బంట్వారం మండలం రొంపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ బైకాని నరేష్ (24) మంగలి సన్నీ (22) ఈ ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు మంగలి సన్నీ జేబులో ఉన్న సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా వీరిద్దరూ రొంపల్లి గ్రామస్తులుగా మోమిన్ పేట పోలీసులు గుర్తించారు. వీరిరువురు ప్రాణ స్నేహితులు. అవసర నిమిత్తం మోమిన్ పేట్ కు వచ్చి తిరిగి వారి ద్విచక్ర వాహనం ద్వారా స్వగ్రామానికి వెళుతుండగా మొరంగపల్లి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మోమిన్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఇద్దరి యువకుల మృతి పట్ల రొంపల్లి గ్రామంలో విశాదశాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం నిమిత్తం శవాలను మర్పల్లి ఆసుపత్రికి తరలించి. పోస్టుమార్టం అనంతరం శవాలను బంధువులకు అప్పగించారు.

# పోక్సో కేసులో 25 ఏండ్లు జైలు శిక్ష

- 60 వేల జరిమానా
- ఎస్పి యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 25 (జనం సాక్షి) :** నారాయణపేట మండలానికి చెందిన మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన కేసులో నిందితుడు వేముల అభిలాష్ కు నారాయణపేట జిల్లా జడ్జి అబ్దుల్ రఫి 25 ఏళ్ల జైలు శిక్ష 60 వేల పరిహారం చెల్లించాలని తీర్పు చెప్పినట్లు జిల్లా ఎస్పి.యోగేష్ గౌతం తెలిపారు. బుద్వేల్, రాజేంద్రనగర్, హైదరాబాద్ కి చెందిన వ్యక్తి ఇంతకుముందు హైదరాబాద్ బుద్వేల్ లో పనిచేస్తున్న సమయంలో మా అమ్మాయిని ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించిన వ్యక్తి మార్చి 1,2024 నాడు మా అమ్మాయి కర్ణాటక, అన్పూర్ దగ్గర మా బంధువుల పెళ్ళికి వెళ్లి సాయంత్రం ఐదు గంటల సమయంలో నారాయణపేట కొత్త బస్టాండ్ లో ఉండగా అభిలాష్ అనే వ్యక్తి మా కూతురికి మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసి బుద్వేల్ లో ఒక ఇంట్లో ఉంచి మైనర్ బాలికపై పలు మార్లు అత్యాచారం చేయడం జరిగిందని తండ్రి ఫిర్యాదు మేరకు 02.ఆగస్ట్.2024 నాడు నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారని తెలిపారు, ఎస్సై వెంకటేశ్వర్లు, సిఐ శివ శంకర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. డిఎస్పీ నల్లపు లింగయ్య సూచన మేరకు ఏ ఎస్సై కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బి.కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ విజయ్ కుమార్, ఎచ్ సి. మీర్జా బేగ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరము నిరూపన అయినందున మంగళవారం నిందితునికి 25 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు 60 రూపాయల జరిమానా విధించడం జరిగిందనీ తెలిపారు. బాధితురాలికి 5 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని తీర్పు వెలువరించడం జరిగింది అని తెలిపారు. ఈ కేసులో నింది తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికా రులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందిం చారు. త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## శాంతియుతంగా రంజాన్ పండుగ జరుపుకోవాలి

- అడిషనల్ డీసీపీ రామ్ కుమార్



**శంషాబాద్, మార్చి 25 (జనంసాక్షి) :** శంషాబాద్ (జోన్) డీసీపీ పరిధిలోని ముస్లిం నాయకులతో అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ పీస్ ఫుల్ మీటింగ్ మంగళవారం నిర్వహించారు. పండుగలను హిందూ ముస్లింలు ఐక్యతతో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. మతసామరస్యాన్ని కాపాడుకోవాలి. అందరూ కలిసి ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయఘటనలు జరగకుండా పండుగలను మంచి వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వివిధ పార్టీ నాయకులు. శంషాబాద్ ఎసిపి కె ఎస్ రావు, శంషాబాద్ ఆర్ జి ఐ సి ఐ బాలరాజ్, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి, కొత్తూరు స్టేషన్ ఆఫీసర్, నందిగామ స్టేషన్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి



**కొండాపూర్, మార్చి 25 (జనం సాక్షి) :** కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ.. యుబి గోల్కొండ పరిశ్రమ వద్ద సీఐటీయు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సదర్భంగా సిఐటియు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ యు బి గోల్కొండ పరిశ్రమ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల జీవో పైన వేతనాలు పెంచాలని, స్థానిక యువకులకు పరిశ్రమల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను అవకాశం ఉన్న మేరకు పర్మినెంట్ చేయాలని కోరారు. పరిశ్రమ యాజమాన్యంతో పలు సందర్భాలలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, క్యాంటీన్ లో నాణ్యమైన భోజనం పెట్టాలని, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం చేయడం లేదని వారు అన్నారు. వెంటనే పరిశ్రమ యాజమాన్యం యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని వారు కోరారు. కార్మికులను అన్యాయంగా తొలగించే పని మానుకోవాలని వారు సూచించారు. కార్మికులకు యాజమాన్యం నష్టం చేస్తే కార్మికుల పక్షాన సిఐటియు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా డీసీల్ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు క్లస్టర్ కన్వీనర్ బాబురావు, సిఐటియు నాయకులు రాందాస్, కొండల్ రెడ్డి, పాండు, విష్ణు, కాంట్రాక్టు కార్మికులు శ్రీకాంత్, జయరాజ్, శ్రీకాంత్, గోపాల్, లక్ష్మణ్, తదితర కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- 10 మంది వైద్యులకు కలెక్టర్ షో కాజు నోటీసులు
- గైర్హాజర్ అయిన సిబ్బందిని కమిషనర్ కార్యాలయానికి సరెండర్
- ప్రభుత్వం ప్రధాన ఆసుపత్రికి తనిఖీ చేసిన కలెక్టర్



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 25 (జనం సాక్షి) :** సమయపాలన పాటించని వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి హెచ్చరించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. సుమారు పదిమంది వైద్యులు క్యాజువల్ లీవులు ఎక్కువగా తీసుకున్నట్లు , రోజువారీ విధులకు గైర్హహాజరయినట్లు కలెక్టర్ గుర్తించారు. వారికి షోకాజ్ నోటీసులు జరీ చేయాలనీ, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అనుమతి లేకుండా ఎక్కువ రోజులుగా విధులకు హాజరు గాని వైద్యాధికారులను కమిషనర్ కార్యాలయానికి సరెండర్ చేయాలని సూపరిండెంట్ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లోని అన్ని వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సిబ్బంది ఉదయం 9:15 వరకు విధులకు హాజరుకావాలని, ప్రతి రోజు సిబ్బంది వైద్యుల హాజరును పరిశీలించాలని ఆసుపత్రి సూపరిండెంట్ ను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది తమ విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఆస్పత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయయకులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీస్సార్) నిధులు ఉపయోగించి నిర్మించే ప్రత్యేక వసతి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చేపట్టాల్సిన మార్పుల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడారు. రోగులకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ గా చేరిన వారికి అందిస్తున్న భోజనం, పాలు, బ్రెడ్ ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని ఫిజియోథెరపీ కేంద్రాన్ని,దంతవైద్య విభగాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫిజియోథెరపీ కేంద్రంలో అవసరమైన పరికరాలను ఏర్పాటు కు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఉద్యోగి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ అనిల్ కుమార్ , వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

### రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ. జబ్బార్



**వనపర్తి, మార్చి 25 (జనంసాక్షి) :** వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో వడగండ్ల వర్షం కురవడం వల్ల చేతికొచ్చిన వరి పంట పూర్తిగా వడ్లు రాలి నేలపాలైన రైతులకు ఎకరాకు 30 వేల రూపాలు చొప్పున నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పరమేశ్వర ఆచారి, జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవేందర్ నాయకులు బాలస్వామి బృందం రైతులతో కలిసి పెద్దగూడెం గ్రామ రైతులు కావలి చెన్నయ్య, బాస చంద్రయ్య, కావలి కొండయ్య, నాగరాజు, బుచ్చన్న తదితరుల వరి పంట వ్యవసాయ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు రబీ సీజన్లో అనేక కష్టాలు పడి, పెట్టుబడులు పెట్టి చివరికి చేతికొచ్చిన పంటలను అకాల వడగండ్ల వర్షం వచ్చి దెబ్బతీయడం జరిగిందని రైతులు బోరున వెలబోసుకున్నారు. మీరైనా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించాని రైతులు శనివారం కురిసిన వడగండ్ల వర్షం బాధితులందరికీ నష్టపరిహారం ఇప్పించాలని రైతు సంఘం బృందాన్ని వేడుకున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉపాధిహామీ పనులు వేగవంతం చేయాలి

- మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్



**రాయికొడు, మార్చి 25 (జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన రైకోడ్ ఎంపీపీ కార్యాలయంలో మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఇందిరమ్మ నిర్మాణం వీలైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఎల్ఆర్ఎస్ పై దృష్టి సారించాలన్నారు. అనంతరం నాగ్వార్ గ్రామాన్ని సందర్శించి ప్రగతి లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంఎ షరీఫ్, ఏపీఓ రమేష్, ఈసీ విష్ణువర్ధన్, టి ఏ లు వరప్రసాద్, తుకారం, మురళీ, ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, మార్చి 25 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులుతో కలిసి వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, అన్ని పిహెచ్సిల పరిధిలో ఏఎన్సి (ప్రెగ్నెన్సీ) రిజిస్ట్రేషన్ ల సంఖ్య పెరగాలని సూచించారు. ఆశ వర్కర్లతో డేటా తెప్పించుకొని గ్రూపులు ఏర్పాటు చేసి ఏఎన్సీ (ప్రెగ్నెన్సీ) రిజిస్ట్రేషన్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లతో రెగ్యులర్గా రివ్యూ మీటింగ్ కండక్ట్ చేసి ఏఎన్సీ రిజిస్ట్రేషన్ లను పర్యవేక్షించాలన్నారు. వచ్చే నెల నుంచి పీహెచ్సీలలో ప్రసవాల సంఖ్య పెరగాలని సూచించారు. అదేవిధంగా శిశువుల్లో 100% వ్యాధి నిరోధక (ఇమ్యునైజేషన్) టీకాలు వేయించాలన్నారు. స్యామ్, మామ్ పిల్లలను మెరుగైన పురోగతి కోసం ఎన్ఆర్సికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 30 ఏళ్ల పైబడిన వారికి నిర్వహిస్తున్న మిషన్ మధుమేహ (డయాబెటిక్ పరీక్షలు) కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎంత మేర పూర్తయిందని కలెక్టర్ ఆరా తీశారు. వందరోజుల టీబీ సర్వే కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి కుటుంబ సంక్షేమ శాఖ తరపున అవార్డు దక్కించుకున్న నేపథ్యంలో.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇలాగే రానున్న రోజుల్లో వైద్యారోగ్య శాఖ తరపున అన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. సమావేశంలో వైద్యశాఖ అధికారులు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ రామచంద్ర, జిజిహెచ్ సూపరిండెంట్ రంగారావు, మెడికల్ ఆఫీసర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది ఇజ్రాయిల్‌పై దాడికి నిరసనగా విధులు బహిష్కరణ

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 25 (జనం సాక్షి) :** హైదరాబాద్ న్యాయవాది ఇజ్రాయిల్ పై జరిగిన దాడికి నిరసనగా న్యాయవాదులు విధులు బహిష్కరించారు. మంగళవారం దాడిని ఖండిస్తూ సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు అందరూ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది ఇజ్రాయిల్ ని హత్య చేసిన దుండగుడిని వెంటనే శిక్షించాలని, ఆ దుండగులు తరపున న్యాయవాదులు ఎవరు వాదించకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంబరీష్, కార్యవర్గ సభ్యులు లలిత, వినోద్, సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కొనుగోలు చేసి పేదలు మోసపోవద్దు



**బోడుప్పల్, మార్చి 25 (జనంసాక్షి) :** మేడిపల్లి మండల పరిధిలో విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా వాటిని పరిక్షించడమే తన ధ్యేయమని తహసీల్దారు హసీనా స్పష్టం చేశారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ..మండల పరిధిలోని మేడిపల్లి, బోడుప్పల్, పీర్జాదిగూడ, చెంగిచర్ల ప్రాంతాలలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. కొంతమంది కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వాటిని తక్కువ ధరలకు పేదవర్గాలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మేడిపల్లి మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన ప్రభుత్వ సేవలను సకాలంలో అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, కబ్జాదారులు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు సుమారు 12 మందిపై కేసులు నమోదు చేశామని తహసీల్దారు తెలిపారు. మేడిపల్లి సర్వే నెంబర్ 103లో పూర్తిగా కబ్జాలు అరికట్టామని, అలాగే పీర్జాదిగూడ సర్వే నెంబర్199 లో ఒకటి రెండు నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. బోడుప్పల్‌కు సంబంధించి కూడ 63/28 నుండి 63/39 వరకు గల ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూస్తున్నామని అ మొత్తం మా ఆధీనంలో ఉందని తెలిపారు. మీడియా అంటే నాకు ఎనలేని గౌరవం ఉందని సమాజంలో తప్పులని ఒప్పులను ప్రజలకు చేర వేసే భాద్యత వారిపై ఉందని అన్నారు. నాపై చేసిన అవినీతి ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేవని తహసిల్దారు ఖండించారు.

# ఆయిల్‌ఫామ్‌తో అత్యధిక లాభాలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, మార్చి 25 (జనంసాక్షి) :** ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుతో రైతులు అత్యధిక లాభాలు గడించవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుముల్ గ్రామ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో స్థానిక రైతులతో ఆయిల్ పామ్ పంట సాగు గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులు అత్యధిక లాభాలు గడించవచ్చని చెప్పారు. ఎక్కువ కాలం ఒకే పంట వేసే పద్ధతికి స్వస్తి చెప్పి పంట మార్పిడికి శ్రీకారం చుట్టాలన్నారు. రైతులు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, మన వద్ద కూడా ఆయిల్ పామ్ అద్భుతంగా పండుతుందని పేర్కొన్నారు. రాబోయే నాలుగైదు నెలల్లో ఇక్కడే ప్రియునిక్ వారి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు కాబోతుందని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు చేసుకునే రైతులకి మెయింటెనెన్స్ చార్జీలు, డ్రిప్ వంటివి ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. పంట సాగు అయిన తర్వాత పామ్ ఆయిల్ గింజలను కూడా కంపెనీ వారే కొనుగోలు చేస్తారని ఇతను ఎలాంటి ఇబ్బందులు చెందాల్సిన అవసరం లేదని, ఇందుకోసం ప్రత్యేకంగా ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని చెప్పారు. వరి, ఇతర పంటలలో మాదిరిగా ఈ ఆయిల్ పామ్ సాగులో చీడపీడల బాధలు ఉండవని, మెయింటెనెన్స్ కూడా చాలా తక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ ప్రాంతంలో ఎవరైనా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయడానికి ఆసక్తి ఉన్నట్లయితే, ఇతర ఏరియాల్లో సాగు చేస్తున్న వారి వ్యవసాయ క్షేత్రాలకు ప్రభుత్వం తరఫున తీసుకువెళ్తామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 5500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా గత నాలుగేళ్ల కింద ఆయిల్ ఫామ్ వేసి ప్రస్తుతం లబ్ధి పొందుతున్న వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి అనే రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇప్పటికే ఆయిల్ పామ్ పంట వేసి లాభాలను గడిస్తున్నట్లు వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు.



ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిష్టపూర్ గ్రామ సమీపంలో 50 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. రైతు ఏ విధంగా ఆయిల్ పామ్ సాగు ఏ విధంగా చేస్తున్నారు, సాగులో ఆయన పాటిస్తున్న పద్ధతుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంట ఎప్పుడు చేతికి వచ్చే అవకాశం ఉందని ప్రశ్నించగా, తాను పంట వేసి దాదాపు 3 ఏళ్ళు కావస్తోందని మరో ఆరు నెలల్లో పంట కోతకి వచ్చే అవకాశం ఉందని సదరు రైతు బదులిచ్చారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, తహసిల్దార్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**జడ్చర్ల, మార్చి 25 (జనం సాక్షి) :** ప్రస్తుత కాలంలో సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ లయన్ నటరాజ్ అన్నారు. మంగళవారం జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,4, ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో సి.పీ.ఆర్. పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుకన్య మాట్లాడుతూ సి.పీ.ఆర్.పై ప్రతి విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగివుండాలి అని, దాని వల్ల ఎంతోమంది ప్రాణాలను మనం కాపాడుకోవచ్చని అన్నారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, లయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్. నటరాజ్ మాట్లాడుతూ సి.పీ. ఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని, ప్రస్తుతం గుండెకు సంబంధించిన వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని ,వాటిని అవగాహన కల్పించుటకు మాస్టర్ ట్రైనర్ బాబుల్ రెడ్డి శిక్షణ ఇస్తారని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని సూచించారు. సీపీఆర్ మాస్టర్ ట్రైనర్ బాబుల్ రెడ్డి ఒక వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళినప్పుడు ఏ విధంగా చేయాలి, ఏ విధంగా వారికి శ్వాస అందించి, వారినీ ఏ విధంగా హాస్పిటల్‌కు తరలించాలో విద్యార్థులకు ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నర్మద, అల్యూమినియం సభ్యుడు కాల్వ రాంరెడ్డి, యన్. యస్‌యస్ ప్రోగ్రాం అధికారులు ప్రవీణ్ కుమార్, మాధురి, నంద కిషోర్, ఉమెన్ ఎంపవర్మెంట్ పుష్పలత, అధ్యాపకులు రాఘవేంద్ర రెడ్డీ, సురయ్య, జబీన్, రాజేశ్వరి, నరసింహ రావు, నరసింహులు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు లక్ష్మణ్ గౌడ్, కీర్తన, అనుష, శిరీష తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# నేలరాలిన మామిడి రైతుల ఆశలు..!

- నిండా ముంచిన ఈదురుగాలులు, వడగళ్ళ వాన
- చేతికొచ్చిన కాయలు నేలపాలు
- 8 ఎకరాలలో మామిడి పంట నష్టం
- ప్రభుత్వమే ఆదుకోవాలంటున్న రైతు బాబా

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 25 (జనం సాక్షి) :** ఈ నెల 21-22 తేదీలలో వీచిన ఈదురుగాలులు, వడగళ్ల వర్షానికి మామిడి రైతులు నిండా మునిగారు. చేతికొచ్చిన కాయలు నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. ఏడాది కష్ట మంతా బూడిదలో పోసిన పన్నీరైందనీ మామిడి రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్ద చల్మెడ, చిన్న చెల్మెడ, మన్నాన్‌పల్లి, శివారులో గల 8 ఎకరాలలోని మామిడి తోటలు ఈదురుగాలులు, వడగళ్ల వర్షానికి మామిడికాయలు నేల రాలినట్లు రైతులు చెబుతున్నారు. మునిపల్లి మండలంలోని పెద్దచెల్మెడ గ్రామానికి చెందిన రైతు బాబాకు సంబంధించిన మామిడి తోటలో కాయలు నేలరాలి సుమారు 5 రూ. లక్షల వరకు నష్టం వాటిని తెలిపారు. అలాగే మన్నాన్ పల్లి, పెద్ద చల్మెడ శివారులోని మామిడి తోటలో షాహిన్ షా కు చెందిన మామిడి కాయలు నేలరాలి సుమారు రూ. 3 లక్షల వరకు నష్టం వాటిలిందని తెలిపారు. కంకోల్ కు చెందిన మౌలానాకు సంబంధించిన మామిడి తోటలో సుమారు రూ. 4 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు చెప్తున్నారు. అప్పులు చేసి మామిడి తోటలు లీజుకు తీసుకొని పెట్టుబడులు పెట్టినప్పటికీ వడగళ్ల వాన, ఈదురు గాలులతో మామిడి కాయలు నేలరాలాయని, వడగళ్ల దెబ్బకు చెట్టు మీది ఉన్న కాయలు కూడా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.





### ప్రభుత్వమే తమను ఆదుకోవాలి



మునిపల్లి మండలంలోని పెద్ద చల్మెడ గ్రామ శివారులో గల 5 ఎకరాల మామిడి తోటలో వడగళ్ల వానకు మామిడికాయలు నేలరాలి సుమారు రూ.5 లక్షల వరకు నష్టం వాటిని అలాగే షహీన్ షాకు చెందిన మామిడి తోటలో రూ. 3 లక్షలు, మౌలానాకు సంబంధించి రూ. 4 లక్షల నష్టం వాటిలిందని తెలిపారు. వ్యవసాయ అధికారి సోమవారం సర్వేచేసి వెళ్లినట్లు తెలిపారు.

**బాబా, మామిడి రైతు**

### నేలరాలిన మామిడి తోటలను పరిశీలించాం



ఈదురు గాలులు, వడగళ్ల వర్షానికి మునిపల్లి మండలంలోని పెద్ద చెల్మెడ, చిన్న చెల్మెడ, మన్నాన్ పల్లి గ్రామాలలోని మామిడి తోటలలోని మామిడి కాయలు నేలరాలాయి సోమవారం ఆయా గ్రామాలలోని మామిడి తోటలను పరిశీలించడం జరిగింది. దీనిపై సర్వే నిర్వహించి ఉద్యావన అధికారులకు పంపించము ఉద్యానవన అధికారులు నష్టపైన పంటకు అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు.

**లావణ్య, ఏఈఓ**

## మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 25 (జనం సాక్షి) :** వ్యాపార రంగంలో మహిళలు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగి రాణించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.నారాయణ పేట జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం, దేశంలోనే మహిళా సమాఖ్య ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ఇదే కావడంతో నారాయణ పేట జిల్లాకు ఎంతో పేరు, ప్రఖ్యా తలు వచ్చాయని, నిజంగా ఇది జిల్లా మహిళలు సాధిం చిన గొప్ప విజయమని కలెక్టర్ తెలిపారు. నారాయ ణ పేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలు పు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వ హించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడు కలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా మహి ళా సమాఖ్య సభ్యులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహి ళలు వ్యాపార రంగంలో రాణిస్తారని, పొదుపు అంటేనే మహిళలు.. మహిళలు అంటే నే పొదుపు అనే నానుడి ఉందన్నారు. అయితే మహి ళలు వ్యాపార వేత్తలు గా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. ప్రభుత్వం మహిళ లకు ఆర్టీసీ బస్సులు,రైస్ మిల్లులు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఇస్తోందని తెలిపారు.మహిళలు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. మక్తల్ లోనూ మహిళా సమా ఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయాలని ఉందని, మక్తల్ ఎంపీడీఓ కార్యాలయం పక్కన ప్రభుత్వ స్థలం ఉందని,ఆ స్థలం సమాఖ్య కు ఇప్పిస్తే అక్కడ తాము పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకుంటామని మక్తల్ మండల మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యద ర్శులు కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో రెండో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే మంచిదే అని, కానీ హైవే పక్కన స్థలంలో ఏర్పాటు చేస్తే బావుంటుందని చెప్పారు. మక్తల్‌లో ఎంపీడీఓ కార్యా లయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం విషయమై తాను మక్తల్ తహాసిల్దార్, ఎంపీడీఓలతో మాట్లాడి వివరాలు తెప్పించు కుంటానని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచి త్ గ్యాంగ్వర్ ను జిల్లా మహి ళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్ర కళ శాలువా,జ్ఞాపికతో సన్మానించారు. అలాగే జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులతో పాటు అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులను జిల్లా కలెక్టర్ జ్ఞాపిక, శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్య క్రమంలో డిఆర్డిఓ మొగుల ప్ప, అడిషనల్ డిఆర్‌డిఓ అంజయ్య, జిల్లా సమాఖ్య కార్యదర్శి, కోశాధికారి, అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## పేద ప్రజల కోసం సీపీఐ రాజీలేని పోరాటం

- సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది
- గ్రామ గ్రామాన పార్టీ నిర్మాణానికి పునరంకితమవుదాం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి
- చేర్యాలలో సీపీఐ భారీ ర్యాలీ బహిరంగ సభ

**చేర్యాల, మార్చి 25 (జనంసాక్షి) :** పేద ప్రజల కోసం సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని, గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ 100 వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాది ఖాన ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు సిపిఐ ఆవిర్భావమై వందేళ్ళు పూర్తి అయిన సందర్భంగా సిపిఐ పార్టీ నిరంతరం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల ఆశయాల సాధనకు పోరాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ వంద సంవత్సరాల పోరాటాలు త్యాగాలు కలిగిన గొప్ప చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన ప్రజల కోసం నిలబడి పోరాడేది ఒక్క ఎర్ర జెండా మాత్రమేనన్నారు. అనేక పార్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి కాలగర్భంలో కలిసిపోయినట్టు చరిత్ర చెబుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులను, సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, అందే అశోక్, జాగిరి సత్యనారాయణ, ఎడల వనేష్, కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్ధన్, ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, గూడ పద్మ, రామగల్ల నరేష్, పిల్లి రజిని, పొన్నబోయిన మమత, వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.




## మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడమేనా ఇందిరమ్మ రాజ్యం

- జిల్లా అధ్యక్ష కార్యదర్శి సునీత

**గద్వాల్ రూరల్, మార్చి 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడమేనా ఇందిరమ్మ రాజ్యం అని జిల్లా అధ్యక్ష కార్యదర్శి సునీత అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 7వ హామీ ఏమైందని ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జో.గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వైయస్సార్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మార్చి 24న చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పిలుపు ఇచ్చారని కార్యక్రమానికి వెళ్లకుండా 23 తేదీ నుంచే అర్థ రాత్రి ఆశా వర్కర్లను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని, చివరికి ఆశా కార్యకర్తల కుటుంబ సభ్యులను వదలకుండా ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. చలో అసెంబ్లీ సందర్భంగా మహిళలు అని చూడకుండా కర్కశంగా వ్యవహరిస్తూ లేడీ పోలీసులతో కాకుండా మగ పోలీసులతో అరెస్టు చేయడం దారుణమని అన్నారు.అరెస్టు చేసిన ఆశాలను సైతం కొన్ని చోట్ల పోలీస్ స్టేషన్ కు తరలించకుండ మధ్యలోనే వదిలి వేశారని విమర్శించారు. నేటి నిరసన కార్యక్రమాలు సైతం చేయకుండా పలు మండలాల్లో ఆశా వర్కర్లను అడ్డుకోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో అశాలకు 18000 రూపాయలు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని లేని పక్షంలో దీర్ఘ కాలం ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత ఉపాధ్యక్షులు నాగ ప్రమీల ఆశాలు పద్మ కవిత శ్రీదేవి రేణుక పాల్గొన్నారు.




## బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన మహారాష్ట్ర పరిశోధకులు

**జడ్చర్ల, మార్చి 25 (జనం సాక్షి) :** స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను మంగళవారం మహారాష్ట్ర లోని శ్రీ సద్గురు గంగజీర్ మహారాజ్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్, కోపర్గాన్ కు చెందిన డా. నిలేశ్ మాల్పూరి, డా. బండారి తర్వాల్, గోసావి, కైలార్ లు సందర్శించారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. సుకన్య స్వాగతం పలికారు. గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య గార్డెన్ లోని వివిధ విభాగాలను చూపించారు. తెలంగాణ స్టేట్ హెర్బేరియం ను సందర్శించి అందులో ఉంచిన ఆకాంతేసి, యుఫర్బియేసి కుటుంబాలకు చెందిన మొక్కలను పరిశీలించారు. డా. నిలేశ్ మాల్పూరి మాట్లాడుతూ తన పరిశోధక విద్యార్థులు దక్షిణ భారత దేశంలోని డైక్లిప్టేరా, యుఫోర్బియా ప్రజాతులపై పరిశోధన చేస్తున్నారని అందులో భాగంగా ఇక్కడి తెలంగాణ స్టేట్ హెర్బేరియం, తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించడం జరిగిందని ఇక్కడ భద్రపరచిన మొక్కల నమూనాలు మా పరిశోధనకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఒక డిగ్రీ కళాశాలలో ఇలా అంతర్జాతీయ స్థాయిలో హెర్బేరియంను ఏర్పాటు చేయడం చాలా అరుదన్నారు. తమ పరిశోధనా గ్రంథంలో ఈ కళాశాలను తప్పకుండా ప్రస్తావిస్తమన్నారు. అదేవిధంగా గార్డెన్ లో అవేప్రజాతులు పెంచుతున్నందున మా పరిశోధనలకు ఇంకా ఉపయుక్తంగా ఉందన్నారు.




# సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

- ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు
- పెంచేందుకు కృషి చేయాలి
- విద్యాలయాల్లో మెనూని పక్కాగా అమలు చేయాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్

**శివ్వంపేట, మార్చి 25 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించకపోతే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని, అటువంటి వారిని గుర్తించి, వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన శివ్వంపేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, గూడూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థినుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఓపీ, డాక్టర్ల, సిబ్బంది, హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని ఆయన డాక్టర్లకు, సిబ్బందికి వివరించారు. ఆసుపత్రిని ఎల్లవేళల పరిశు భ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు. మీరు ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, సరైన వైద్యం అందుతున్నదా, సమయానికి డాక్టర్ లు వస్తున్నారా, ఆసుపత్రిని ఎల్లవేళల పరిశు భ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. ఆ తర్వాత కలెక్టర్ అక్కడి నుంచి కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి, స్టోర్ రూము లో నిల్వ ఉన్న పప్పు దినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినిలకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థినీలను పలు ప్రశ్నలు సంధించి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సాయిసౌమ్య, పవన్ కుమార్, ప్రియాంక, ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాస్, పీహెచ్ఎన్ నాగ మల్లేశ్వరి, హెల్త్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, ఇందిర, ల్యాబ్ టెక్నీషియన్ కే. నర్సయ్య, కస్తూరిబా గాంధీ విద్యాలయ ప్రత్యేక అధికారి మంజుల, ఉపాధ్యాయులు రాధిక, జ్యోతి ఇతర ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## వింత వ్యాధితో 5450 కోళ్లు మృతి



- ఆదుకోవాలని బాధితుడి ఆవేదన

**చిన్నశంకరంపేట, మార్చి 25 (జనం సాక్షి) :** వింత వ్యాధితో 5450 కోళ్లు మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చింతకింది బాబు కు చెందిన కోళ్ల ఫారంలో వింత వ్యాధితో 5450 కోళ్లు మృతి చెందాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం స్పందించి పౌల్ట్రీ ఫార్మ్ రైతులకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని చింతకింది బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతి చెందిన కోళ్లను ట్రాక్టర్ లో తీసుకువెళ్లి గోతిలో పాతి పెడుతున్నట్లు తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ జీవనోపాధిగా కుటీర పరిశ్రమ కింద పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నానని కాగా వింత వ్యాధితో కోళ్ళని చనిపోవడంతో పెట్టిన పెట్టుబడి ఏలా తీర్చాలో అర్థం కావడంలేదని కన్నీరు అయ్యారు. ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆకాంక్షలు నెరవేర్చకుంటే నిరసన తప్పదు

## టీజీఇజెఎసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి)**

: ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల సాధనకు తక్షణం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పట్ల ఉదాసీనత పనికిరాదని టీజీఇ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీఎస్ భవన్లో జరిగిన టీజిఇజేఏసీ జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం టీజిఇజేఏసీ సెక్రెటరీ జనరల్ గా మడిపల్లి కాలి చరణ్, కో చైర్మన్లుగా ఐలేని కరుణాకర్ రెడ్డి, కట్ట రవీంద్ర చారి, తూముల తిరుపతి, పెద్ది విజయ్, ముల్కల కుమార్, శశిధర్ శర్మ, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కోట రామస్వామి, మోసం అంజయ్య, పెండ్యాల కేశవరెడ్డి, ఖాజా మన్సూర్ అలీ, వంగ వెంకటేశ్వర్లు, పరుశురాముల గౌడ్, కోశాధికారిగా సంగెం లక్ష్మణరావు, అదనపు ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి, డాక్టర్ అరవింద్ రెడ్డి, ప్రవీణ్ రావు, వెంకన్న, రాజశేఖర్ రెడ్డి, అభినవ్, సురేందర్ రెడ్డి, రాజిరెడ్డి, అజయ్, గజన్ లాల్ ,గురు ప్రసాద్, నారాయణరెడ్డి, రాజమహేందర్ రెడ్డి పులి నగేష్ గౌడ్, మహిళా విభాగం చైర్మన్గా శారద, సెక్రటరీ జనరల్ గా ఎం. వీణ మహిళ బాధ్యులుగా సునీత, విజయలక్ష్మి, స్వరూప, భాగ్యలక్ష్మి, భూపేందర్ కౌర్ తదితరులు ఎంపికయ్యారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... ఐక్య ఉద్యమం ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడికి తక్షణ కార్యచరణ ప్రారంభించాలని హక్కుల సాధనకై ఉద్యమించాల్సిన పరిస్థితిలు తలెత్తాయని అన్నారు. ఆర్థిక ఇతర ఆర్థికపరమైన అంశాలపై రాష్ట్ర జేఏసీ ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించిందని తక్షణం విధానపరమైన నిర్ణయం తీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయ పెంచిన ఆకాంక్షలను నెరవేర్చాలని వారి పేర్కొన్నారు. గత సంవత్సరం నరకాలంగా

ఎంతో ఓపికతో ఉద్యోగులు ఎదురు చూశారని ప్రభుత్వాలు స్పందించకుంటే తీవ్రమైన నిరసనను ఉద్యమ తీవ్రతను ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహస్వామి, కిరణ్ కుమార్, రాజేష్ భరద్వాజ్, హర్మిందర్, సుమంత్ రావు, నారాయణ, కరుణాకర్, నరసయ్య, ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి.



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి, మార్చి 25(జనంసాక్షి)**

: సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ నగరం లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్స్ లో 16.7 ఎకరాల విస్తీర్ణంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జి ప్లస్ టు కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి స్థాయిలో పనుల పురోగతిని బ్లూ ప్రింట్ మాప్ ప్రకారం పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోగా, భవన స్ట్రక్చర్, బ్రిక్స్ వర్క్, సివిల్ వర్క్, ఫ్లోరింగ్ దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని, ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. పురోగతిని రోజువారీగా అందించాలని సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా చేపట్టి 2025 సెప్టెంబర్ చివరి నాటికి

పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, డిఈ శ్రీధర్,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వ ప్రసాద్,ఏఈ శ్రీకాంత్, తసిల్దార్ ఇక్బాల్, ఏజెన్సీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారు

## కరీంనగర్ బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్.



**కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి) :**

నగరంలోని 37వ డివిజన్లోని మీకోసం కార్యాలయంలో మంగళవారం నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత రెండు రోజుల క్రితం కేటీఆర్ ర్యాలికి యువత నుంచి వచ్చిన స్పందన చూసి బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు లాగులు తడిశాయన్నారు. కేటీఆర్ ను విమర్శించే స్థాయి సునీల్ రావుకు లేదని, కేటీఆర్ కాలి గోటికి సునీల్ రావు సరిపోడనీ విమర్శించారు. సునీల్ రావుకు మేయర్ హెదా ఇచ్చిందే బి.అర్.ఎస్.పార్టీ అని గుర్తు చేశారు. అధికారం కోసం పార్టీ నాయకులను జోకే చరిత్ర సునీల్ రావుదని, దొడ్డిదారిన పదవి పొంది కోట్లు సంపాదించాడన్నారు. కరీంనగర్ రాజకీయాల్లో ఊసర వెళ్ళిగా సునీల్ రావుకు పేరుందని విమర్శించారు. ఊసర వెల్లి సునీల్ రావు పట్ల బండి సంజయ్ జాగ్రత్త గా ఉండాలని కేంద్ర మంత్రి కి ఈ సందర్భంగా సూచించారు. అత్యంత అవినీతి పరుడు ఎవరని గూగుల్ లో వెతికితే సునీల్ రావు పేరు వస్తుందని బిఆర్ఎస్ నేతలను విమర్శిస్తే సునీల్ రావు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. స్మార్ట్ సిటీ లో బండి సంజయ్ పాత్ర లేదని బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు విమర్శించిన విషయం సునీల్ రావు మరిచి పోయావా? అని ఎద్దేవా చేశారు. కరీంనగర్ అభివృద్ధి మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తోనే సాధ్యమైందని గుర్తు చేశారు. ఇటు కేంద్ర మంత్రి సంజయ్ పై , రాష్ట్ర మంత్రి పొన్నం పై చల్ల హరి శంకర్ విరుచుకపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే

కరీంనగర్ అన్నివిధాల అభివృద్ధి చెందిన విషయం మంత్రి పొన్నం ప్రభాకర్ గమనించాలన్నారు. 15 నెలల కాలంలో మంత్రిగా పొన్నం ప్రభాకర్ కరీంనగర్ కు ఏంచేశారో చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో చల్ల హరి శంకర్ తో పాటు బిఆర్ ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,
నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, విద్యార్థి విభాగం అధ్యక్షులు బొంకూరి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి



**కొండాపూర్ మార్చి 25 ( జనం సాక్షి)**

కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ.. యుబి గోల్కొండ పరిశ్రమ వద్ద సీఐటీయు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సదర్భంగా సిఐటియు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ యు బి గోల్కొండ పరిశ్రమ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల జీవో పైన వేతనాలు పెంచాలని, స్థానిక యువకులకు పరిశ్రమల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను అవకాశం ఉన్న మేరకు పర్మినెంట్ చేయాలని కోరారు. పరిశ్రమ యాజమాన్యంతో పలు సందర్భాలలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని,క్యాంటీన్ లో నాణ్యమైన భోజనం పెట్టాలని, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం చేయడం లేదని వారు అన్నారు. వెంటనే పరిశ్రమ యాజమాన్యం యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని వారు కోరారు. కార్మికులను అన్యాయంగా తొలగించే పని మానుకోవాలని వారు సూచించారు. కార్మికులకు యాజమాన్యం నష్టం చేస్తే కార్మికుల పక్షాన సిఐటియు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా డీసీల్ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు క్లస్టర్ కన్వీనర్ బాబురావు, సిఐటియు నాయకులు రాందాస్, కొండల్ రెడ్డి, పాండు, విష్ణు, కాంట్రాక్టు కార్మికులు శ్రీకాంత్, జయరాజ్, శ్రీకాంత్, గోపాల్, లక్ష్మణ్, తదితర కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# విగ్రహాల ఆవిష్కరణకు చర్యలు తీసుకోవాలి

## మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లిలను కలిసిన జేఏసి సభ్యులు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి)**

: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందర విగ్రహాల ముసుగుల తొలగింపు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ జేఏసి సభ్యులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను మంగళవారం హైదరాబాద్ లో ఆయన నివాసం లో కలిసారు. మండల కేంద్రంలో నెలకొల్పిన విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ పొలిటికల్ జేఏసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ద్వారా మంత్రి ని కలిసి వినతి చేసారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో ఆర్టిసి ప్రాంగణం సుందరంగా ఉంటుందని, ఆ దిశలో ఆలోచిం చాలని జేఏసి సభ్యులు మంత్రి పొన్నం ను కోరారు. అనంత రం అసెంబ్లీ కి వెళ్లిన జే ఏ సి సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఆర్టిసి ఎండి సజ్జనార్ లకు లెటర్ రాసినట్లు ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. కొంకటి లక్ష్మీనారాయణ, సుగుర్తి జగదీశ్వరాచారి, దుంద్ర రాజయ్య, మాతంగి శంకర్, వంతడుపుల సంపత్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా మాజీ సభ్యులు ఎలుక ఆంజనేయులు, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు కనకం రాములు, సముద్రాల లక్ష్మణ్ లు హైదరాబాద్ వెళ్లిన వారిలో ఉన్నారు.

**16 వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు...**

తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 16 వ రోజుకు చేరుకున్నాయి. రాజీవ్ రహదారి పక్కన ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల ముసుగులను తొలగించేందుకు భాద్యత కలిగిన నాయకులు ప్రయత్నం చేయాలని కోరారు.
కోయడ మురళి, మాతంగి భూమయ్య, డప్పు తిరుపతి, సముద్రాల మల్లేశం, బొౌర శంకర్, బొౌర వేణు, అజయ్ తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు.

# ఆదాయం పెంచుకొని పట్టణాభివృద్ధికి కృషి చేయాలి

**గోదావరిఖని, జనం సాక్షి:**



అనవసర ఖర్చులు తగ్గించి, మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ లో 3 మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఆదాయ వనరుల పై కౌన్సిల్ సమావేశంలో చర్చ నిర్వహించి ఆదాయాన్ని పెంచుకునేందుకు తీసుకోవలసిన చర్యల పై దృష్టి సారించాలని అన్నారు. ప్రతి వార్డులో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ 100% పన్ను వసూలకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.

# జాతీయస్థాయి హ్యాండ్ బాల్ టీంకు బెజ్జంకి క్రీడాకారుడు

**బెజ్జంకి,మార్చి25,(జనం సాక్షి):**



మండల కేంద్రానికి చెందిన బోనగిరి అరవింద్ జనవరి నెలలో 18 నుండి 20 తేదీలలో కరీంనగర్ జిల్లాలో అంబేద్కర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాయ్స్ అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకుగాను జాతీయస్థాయిలో అండర్ 19 హ్యాండ్ బాల్ తెలంగాణ టీంకు ఎంపికైనట్టు సిద్దిపేట జిల్లా హ్యాండ్ బాల్ సెక్రెటరీ దామెర మల్లేశం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. బీహార్ రాష్ట్రంలోని జహానాబాద్ లో ఈనెల 26 నుంచి 30 వరకు జరిగే జాతీయస్థాయి జూనియర్ బాయ్స్ అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలలో బోనగిరి అరవింద్ తెలంగాణ టీం కి ప్రతినిత్యం వహించి పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అరవింద్ ను స్టేట్ హ్యాండ్ బాల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ తుమ్మల కనకయ్య అభినందించారు. జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మన దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కనకయ్య అన్నారు.

# సంగీత విద్వాంసుడు ఉషాకాంత్ ఇకలేరు



**హైదరాబాద్, మార్చి 25 (జనంసాక్షి)**

ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు, గీత రచయిత ఉషాకాంత్ ఈరోజు మధ్యాహ్నం 12:40 గంటలకు పరమపదించారు. సాంస్కృతిక రంగంలో ఆయన స్థానం ఎంతో విశిష్టమైనది. బహుముఖ ప్రజ్ఞాశాలి. సంగీతంలోని అనేక విభాగాల్లో తన ప్రతిభను చాటుకున్నారు. ఆయన అంత్యక్రియలు మార్చి 26 ఉదయం జూబ్లీ హిల్స్‌లోని మహాప్రస్థానంలో జరగనున్నాయి. ఉషాకాంత్ అద్భుతమైన కచేరీలలో సంగీత బ్యాలెట్లు శ్రీ దత్త గాథ, కల్యాణ రామం, గీత గోవిందం, ఆండాళ్ కళ్యాణం, మరియు సప్త చల సంకీర్తనలు ఉన్నాయి. టీటీడీ ప్రాజెక్టు పలికేది భాగవతమాత కలదు. చిలక పలుకులు (తెలుగు నర్సరీ రైమ్స్) ఎన్నో ప్రశంసలు పొందిన మ్యూజికల్ ఆల్బమ్ ఇది. ఆయన ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. వాటిలో ఘంటసాల అవార్డు (2003), శివ గంగ (మ్యూజికల్ బ్యాలెట్), చలో–ఢిల్లీ (పిల్లల చిత్రం) కోసం జాతీయ అవార్డులు ఉన్నాయి.

# ఉప్పునుంతల నుండి కల్వకుర్తి వెళ్లే బస్సుల సంఖ్య పెంచాలి

**ఉప్పునుంతల జనంసాక్షి :**



మండల కేంద్రమైన ఉప్పునుంతల నుండి ప్రయాణించే బస్సు సమయ పాలన పాటించడం లేదు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మధ్యలో బస్సులు రాకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట డిపో మేనేజర్ స్పందించి ఉప్పునుంతల నుండి కల్వకుర్తి వెళ్లే ప్రయాణికులకు బస్సుల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మగాని ప్రశాంత్, ఉప్పునుంతల గ్రామ ప్రజలు మేడముని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# 27న పాలెం డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

## నిరుద్యోగయువతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 25(జనంసాక్షి):**



నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27 వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు ఒక ప్రముఖ సంస్థ అధ్వర్యంలో నిరుద్యోగ యువతులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాను జిల్లాలోని 33 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండి పదవ తరగతి , ఇంటర్, డిగ్రీ, డిప్లొమా లేదా ఐటిఐ విద్యార్హతల గల నిరుద్యోగ యువతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంపికైన వారందరికీ 26 రోజులు పాటు హైదరాబాద్ లో ఐఫోన్ పరికరాల తయారీ పై ట్రేయినింగ్ ఇస్తూ 15 వేలు జీతంతో పాటు ఉచిత రవాణా మరియు భోజనం సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కావునా ఈ జాబ్ మేలలో అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం

**వనపర్తి,మార్చి(జనంసాక్షి)**

:ఇటీవల కురిసిన అకాల వర్షం, వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన వరి పంటలను కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్ తో కలిసి పరిశీలించారు. వెంకట్ రాములు అనే వరి రైతు పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సంకిరెడ్డి పల్లి లో మొత్తం ఎన్ని ఎకరాల్లో పంట డామేజ్ అయిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆరా తీయగా, వ్యవసాయ శాఖ సర్వే చేసిన ప్రకారం 170 ఎకరాల్లో పంట డామేజ్ అయిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వడగండ్లు, అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి పూర్తి వివరాలు నివేదిస్తామని తెలిపారు. కొత్తకోట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ ను కలెక్టర్ సందర్శించారు. వేగంగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఇంకా మోడల్ హౌస్ నిర్మాణం ప్రారంభం కాని మండలాల్లో వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# చదరంగంలో సదాశివపేట వాసికి ప్రథమ బహుమతి

**సదాశివపేట మార్చి 25(జనం సాక్షి)**

నైపుణ్యత విలీన ఆటలు మానసికోల్లాసాన్ని కలిగించడంతోపాటు మేధస్సు ను పదను పెడతాయని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రధాన జడ్జి సుజయ్ పాల్ అన్నారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ లో నిర్వహించిన చదరంగం (చెస్) నాకౌట్ పోటీల్లో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందిన సదాశివపేట పట్టణానికి చెందిన కిష్టపురం రామరాజుని ఆయన అభినందించి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జడ్జ్ సుజయ్ పాల్ మాట్లాడుతూ యువత మొబైల్ ఫోన్లు చేత పట్టుకొని అందులోని ఆటల్లో తల దూర్చి విలువైన సమయాన్ని వృధా చేయడమే కాకుండా మెదడుపై అతి ప్రభావం చూపే విధంగా నడుచుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విధంగా యువత మొబైల్ మత్తులో పడి విలువైన భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేసుకుంటున్నారని ఆయన అన్నారు. శారీరక దృఢత్వాన్ని పెంచే ఆటలు, దీంతోపాటు మేదస్సును పెంచే ఆటలను ప్రస్తుత పరిస్థితుల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. చదరంగం ఆట మేదస్సును పదింతలు పెంచడంతోపాటు ఏకాగ్ర త పై పట్టు సాధించే ఆట అని ఆయన అన్నారు. ఈ ఆటలను ప్రోత్సహించిన ఉస్మానియా యూనివర్సిటీ, యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

## జపాన్-ఆసియా యువ విజ్ఞాన మార్పిడి కార్యక్రమానికి శుభశ్రీ ఎంపిక

- అభినందించిన జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి) :** స్థానిక నగరంలోని కరీంనగర్‌కు చెందిన బాల శాస్త్రవేత్త , యువ ఆవిష్కర్త శుభశ్రీ సాహు, పారమిత హెరిటేజ్ పాఠశాల లో చదువుతున్నప్పుడు రైతుల కోసం ఒక వినూత్న వ్యవసాయ యంత్రాన్ని రూపొందించి, దానిపై ఇప్పటికీ పనిచేస్తున్నారు. ఈ ప్రతిభావంతురాల్కైన శుభశ్రీ జపాన్ - ఆసియా యువ విజ్ఞాన మార్పిడి కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంపికయ్యారని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు తెలిపారు. వారం రోజుల పాటు జరగబోయే ఈ కార్యక్రమానికి పూర్తిగా విద్యార్థి ఖర్చులను భారత ప్రభుత్వమే భరిస్తుంది. ఈ కార్యక్రమాన్ని సాధారణంగా సాకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ అని పిలుస్తారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన శుభశ్రీని మంగళ వారం రోజు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. జూన్ 15 నుండి జూన్ 21 వరకు జపాన్‌లో జరగబోయే ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో పాల్గొనడానికి 14 ఆసియా దేశాల నుండి యువత ఆహ్వానించబడ్డారు. ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని జపాన్ ప్రభుత్వం, జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం సహకారంతో ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులు జపాన్ వారి స్వదేశాల మధ్య వారధిగా ఉంటారని, ప్రపంచ శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి తోడ్పడతారని, భవిష్యత్తులో చురుకైన పాత్ర పోషిస్తారని భావిస్తున్నారు. గత సంవత్సరం న్యూఢిల్లీ లో జరిగిన భారత ప్రభుత్వ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సహకారంతో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నిర్వహించిన 11వ జాతీయ స్థాయి ప్రదర్శన, ప్రాజెక్ట్ పోటీ 2024లో ప్రతిష్టాత్మక ఇన్స్పైర్ అవార్డు మనక్ జాతీయ అవార్డును గెలుచుకున్న తర్వాత ఆమెకు జపాన్‌ను సందర్శించే సువర్ణావకాశం లభించింది. తన ఉత్పత్తికి పేటెంట్ హక్కులను పొందడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ద్వారా పేటెంట్ ప్రక్రియ ప్రారంభించబడిరదని గమనించాలి. శుభశ్రీ తన గైడ్ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో, పర్యావరణ అనుకూలమైన, బహుళ - ఫంక్షనబుల్, తక్కువ - ధర పోర్టబుల్ వ్యవసాయ యంత్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతుల కొన్ని ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఆమెకు భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నుండి ఇన్‌స్పైర్ అవార్డు



మనక్, గవర్నర్ నుండి యంగ్ అచీవర్ అవార్డు - 2023 లభించాయి. దీనితో పాటు, ఆమె వివో - ఇగ్నైట్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ అవార్డు, ఓ యల్ యల్-స్కిల్ టెకాటన్ అవార్డు, స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు, సి.బి.యస్.ఈ. నేషనల్ సైన్స్ ఫెయిర్ అవార్డును అందుకుంది. యన్.సి.ఆర్.టి. నిర్వహించే సి.బి.యస్.ఈ. నేషనల్ స్కిల్ ఎక్స్‌పో, రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శని లో పాల్గొనడానికి ఆమెను ఆహ్వానించారు. ఆవిష్కరణకు ఆమె రూ. 8 లక్షల నగదు బహుమతిని గెలుచుకుంది. జాతీయ స్టార్టప్ దినోత్సవ వేడుకల సందర్భంగా భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లో నిర్వహించే ఉద్యోగమహోత్సవ్-25లో పాల్గొనడానికి ఆమె ఎంపికైంది. ఈ సందర్భంగా, జిల్లా విద్యా అధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి శుభశ్రీ సాధించిన గొప్ప విజయానికి అభినందనలు తెలిపారు. శుభశ్రీ తన గొప్ప విజయానికి మొత్తం తెలంగాణ రాష్ట్రానికి ప్రశంసలు తెచ్చిపెట్టినందుకు గాను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రష్మిత, టి.యస్.వి.రమణ, రాకేష్, ప్రాచీ, వి.యు.యం. ప్రసాద్. వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు, పాఠశాల సిబ్బంది శుభశ్రీని అభినందించారు.

## క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు



- కోరిక మేరకు క్రికెట్ కిట్ అందజేత
- అన్నగా అండగా ఉంటానని భరోసా

**మంథని, మార్చి 25 (జనంసాక్షి) :** "సార్, నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలని కలగన్నా.. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్" క్యాన్సర్ తో పోరాడుతున్న ఓ యువకుడి మాటలివి. వింటే మనసున్న ప్రతీ మనిషికీ గుండె చెమర్చక మానదు. ఈ మాటలకే మంత్రి శ్రీధర్ బాబు ఏకంగా కన్నీళ్ల పెట్టుకున్నారు. మంథని నియోజక వర్గం పరిధిలోని పలిమల మండలం సర్వాయ్ పేట గ్రామానికి చెందిన భౌత్ నితిన్ కాన్సర్ తో బాధపడుతూ...ఖాజగూడలోని స్పర్శ్ హాస్పీస్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఆసుపత్రికెళ్లి పరామర్శించారు. నేనున్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నితిన్ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న శ్రీధర్ బాబు.. అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అతని కోరికను నెరవేర్చారు. సొంతన్నగా వెంట నిలుస్తానని, ఏ అవసరమున్నా నేరుగా నన్ను సంప్రదించండి అంటూ నితిన్ తల్లిదండ్రులకు మంత్రి ధైర్యం చెప్పారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా అల్ఫోర్స్ హై స్కూల్ "బ్లాసూమ్"





**కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి) :** విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు నైతిక విలువల పట్ల అవగాహన పెంపొందించాలని తద్వారా సమాజంలో సముచిత స్థానాన్ని పొందుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని కిసాన్ నగర్ లో ప్రవేట్ మందిరంలో "బ్లాసూమ్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ హై స్కూల్ (కిసాన్ నగర్) పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు తప్పనిసరిగా తల్లిదండ్రులను నిర్దేశించినటువంటి లక్ష్యాలను చేరుకొని సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచిస్తూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలో నేర్చుకున్నటువంటి విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తూ విషయాలలో పట్టు సాధించి సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. ఈ క్రమంలో విద్యార్థులు మరింత దృష్టి సారించి చేసి, మార్పులు అనుగుణంగా వ్యవహరిస్తూ అగ్రభాగాన ప్రముఖంగా నిలవాలని కోరారు. పలు దేశాలైన ఆస్ట్రేలియా, కెనడా, అమెరికాలో విద్యార్థుల సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఎప్పుడు దేశం అభివృద్ధి చెందాలనే తపనతో ఉంటారని, ప్రతి విద్యార్థి వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనడమే కాకుండా విజయం సాధించాలని, తల్లిదండ్రులు వారి పిల్లలను ఎప్పటికప్పుడు ఉత్సాహపరుస్తూ ముందుకు సాగాలని కోరారు. వేడుకలలో భాగంగా ఫలు పోటీ పరీక్షలలో నిలిచినటువంటి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆలోచింపచేసాయని సభికులను ఆకర్షించాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాండూర్ సొసైటీ తప్పిదం వల్లే అందరికీ రుణమాఫీ కాలేదని రైతులు ఆగ్రహం

- అన్ని ఖర్చులు పోను 59 లక్షల 83 వేల రూపాయలు నిలువ

**నాగిరెడ్డిపేట్, మార్చి 25 (జనం సాక్షి) :** మండలంలోని తాండూర్ కిచ్చన్నపెట్ సహకార సంఘం నిర్వహించిన మహాజన సర్వ సభ్య సమావేశంలో అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి అధ్యక్షతన మహాజన సభ జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ వార్షిక నివేదికను సొసైటీ సీఈఓ చంద్ర మురళి సభలో చదువుతుండగా సభ్యులు అడ్డు తగిలారు.సొసైటీ పరిధిలో చాలామందికి రుణమాఫీ కాలేదు అందుకు బాధ్యులు ఎవరు ఎందుకు రుణమాఫీ కాలేదని రైతులు నిలదీశారు.సొసైటీ తప్పిదంవలనే తమకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సొసైటీ చైర్మన్ గంగారెడ్డి మాట్లాడుతూ సొసైటీ లో పోరపాటు జరగలేదని నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంక్ నుండి నివేదిక తీసుకొని ప్రభుత్వం రుణమాఫీ చేసిందని సభలో వివరించారు.ఇందులో సొసైటీ పొరపాటు ఎంతమాత్రం లేదని సీఈవో స్పష్టం చేశారు.వార్షిక నివేదిక పద్దులని సీఈఓ సభలో చదివి వినిపించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం యడవిధిగ కొనసాగించాలి.తాండూర్ సొసైటీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యదావిధిగ తాండూరు సొసైటీ పరిధిలోనే కొనసాగించాలని మహాజన సభ తీర్మానించింది.ఈ సొసైటీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రం పనిచేస్తుందని అన్నారు.కాగా ఈ కేంద్రాన్ని సొసైటీ పరిధిలో నుండి తొలగించి ఐకేపీ



వారికి అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.దీంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీకి బదిలీ చేయకుండా తాండూర్ సొసైటీ ద్వారానే కొనుగోలు కేంద్రం నడిపించాలని సభలో సభ్యులు తీర్మానించారు.ఈ విషయమై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి తీసుకుపోయి కొనుగోలు కేంద్రం ఇక్కడే ఉండేవిదంగా ప్రయత్నం చేస్తానని చైర్మన్ గంగారెడ్డి తెలిపారు.అంతకుముందు ప్యాడీ క్లినర్ల కొనుగోలు చేసిన విషయం సభ్యులు ప్రశ్నించారు.అనంతరం సభ సజావుగా సాగింది.ఈ సంవత్సరం అన్ని ఖర్చులు పోను 59 లక్షల 83వేల రూపాయల బ్యాంక్ నిలువలు ఉన్నాయని సీఈఓ చంద్ర మురళి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సొసైటీ ఉపాధ్యక్షుడు బాబూరావు మాజీ ఎంపీపీ దివిటి రాజదాస్, నాయకులు సంజీవులు,డైరెక్టర్లు, సొసైటీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ను ముట్టడించిన యువజన కాంగ్రెస్ నాయకులు



**చేర్యాల, మార్చి 25 (జనంసాక్షి) :** ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు' అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిబ్ పిలుపు మేరకు జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచనతో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపు ఆదేశాలతో మంగళవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిల్లీకి బయలుదేరి పార్లమెంట్ ముట్టడించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణ, జనగామ జిల్లాయువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడు చెట్కూరి కమలాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,అందే నాని బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కేవలం మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. గత సంవత్సర కాలంలో దాదాపు 13వేల మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రధాన కారణం ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలన. రాబోయే కాలంలో దేశ యువత,రైతులు,నిరుద్యోగులు,మహిళలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మరబోయిన ప్రకాష్, ఆరుట్ల వినీత్, గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 25 (జనం సాక్షి) :** ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. క్రింద చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే అవుట్ల క్రమబద్దీకరణకు ఈ నెల 31 తో ముగిస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్దీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వెనుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు, అత్యధిక పతకాలు

**కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి) :** విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా కీలకమని, సమాజం గురించి అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహించినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పలు పోటీ పరీక్షలలో జనరల్ నాలెడ్జ్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందని వాటిలో విజయాలు సాధించడానికై ఎంతగానో ఉపకరిస్తుందని వారు అభిప్రాయ పడ్డారు. జి.కె. ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో వార్షిక విద్యాప్రణాళికలో భాగంగా ప్రత్యేక శిక్షణ ఇస్తూ ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తూ అందులో అత్యుత్తమంగా రాణించిన వారికి వివిధ పరీక్షలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో గత నెలలో ఖ్యాతిగాంచిన పోటీ పరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి జోనల్ స్థాయి స్మార్ట్‌కిడ్స్ జి.కె. ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి 10 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా జోనల్ స్థాయిలో ఘనవిజయాలు నమోదుచేసారని చెప్పారు. వి.ఆశ్రిత రెడ్డి 4వ తరగతి, సి.హెచ్. సోహన్ 5వ తరగతి, పి.మయాంక్



రెడ్డి 5వ తరగతి, సాగి శ్రీదాత్రి 6వ తరగతి, యు.రితేష్ 6వ తరగతి, ఇ. లిఖిత్ కుమార్ 8వ తరగతి, ఇ.రాజ్ ఆరుష్ పటేల్ 10వ తరగతి, కె.తనీష్ రెడ్డి 10వ తరగతి, కె. రిషిక్ 10వ తరగతి జోనల్ స్థాయిలో మెడల్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కైవసం చేసుకున్నారని వారు తెలిపారు. అత్యధిక పతకాలతో ఘనవిజయం కైవసం చేసుకునందుకు పుష్పగుచ్చాలతో పాటు జ్ఞాపికలను అందేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం



- మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి

**మునిపల్లి, మార్చి 25 (జనం సాక్షి) :** మంచినీటి సమస్య పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మునిపల్లి మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో నూతనంగా బోరు వేయించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజానరసింహ ఆదేశాలతో వేసవికాలం దృష్ట్యాలో ఉంచుకొని మంచినీటి సమస్య పరిష్కరించడానికి మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో బోర్లు వేయించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పోల్కంపల్లి గ్రామంలో బోరు వేయడం జరిగిందన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో మీరు వృధా పోకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సుధాకర్ రెడ్డి సూచించారు. కార్యక్రమం లో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అంగద్ కుమార్ గ్రామ మాజీ సర్పంచ్ నాగమణి, సంగమేష్ ఖమ్మంపల్లి సంగమేష్, తక్కడపల్లి సంగమేష్, రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల పంటలను కాపాడాలి

**వనపర్తి టౌన్, మార్చి 25 (జనంసాక్షి) :** వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు ఇచ్చి రైతుల రబీ పంటలు రక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బోర్ల కింద రైతులు రబీలో వరి సాగు చేశారన్నారు. కొందరు ప్రాజెక్టుల కాలువలపై మోటార్లు వేసుకొని వరి సాగు చేశారన్నారు. ప్రస్తుతం కొన్ని వరిచేలు కోతకు రాగా మరికొన్ని వరిచేలు కొనవడ్లు పట్టాయని, మరికొన్ని పాలు పోసే దశలో ఉన్నాయన్నారు. 25 రోజులు సక్రమంగా కరెంటు సరఫరా చేస్తే రైతుల పంటలు చేతికి వస్తాయన్నారు. జిల్లాలో పలుచోట్ల లో వోల్టేజ్ కారణంగా బోర్ల నీరు పంటలకు అందటం లేదన్నారు. దీంతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెం లో నీరు పారక పంటను పశువులకు వదిలేసారన్నారు. నాచహళ్లి సబ్ స్టేషన్ పరిధి మూడు గ్రామాలలో లో వోల్టేజ్ కారణంగా పంటలకు నిరంతరం లేదని మంగళవారం రైతులుసబ్ స్టేషన్ వద్ద ధర్నా చేశారన్నారు. జిల్లాలో పలుచోట్ల లోవోల్టేజ్ సమస్య వల్ల పంటలకు మీరు అందటం లేదని చెబుతున్నారన్నారు. నాణ్యమైన విద్యుత్తు అందించి పంటలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యుత్తు యంత్రాంగాన్ని కదిలించాలన్నారు. ప్రభుత్వం తాత్సారం చేస్తే మరికొన్నిచోట్ల పంటలు ఎండి ఆందోళన బాట పట్టే పరిస్థితి ఉందన్నారు. పంటలు ఎండితే తప్పని పరిస్థితుల్లో రైతుల పక్షాన రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. అంతేగాక ఇటీవల వడగండ్ల మనకు వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని వారిని ఆదుకోవాలని అన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెంలో 100 ఎకరాల్లో వడగండ్ల వానకు పంట దెబ్బతిన్నని కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లిలో 170 ఎకరాల్లో పంట దెబ్బతిన్నని రైతులు స్వయంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారన్నారు. నష్టపోయిన రైతాంగానికి తక్షణం సహాయం అందించాలన్నారు. వనపర్తి పట్టణంలో ఇండ్లకు కరెంటు కోతలు పెరిగి ప్రజలు వేసవిలో ఇబ్బందులు పడుతున్నారని, కోతలు లేని కరెంటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, రమేష్, మోష, గోపాలకృష్ణ, ఎర్రకురుమన్న, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు



వనపర్తిలో సిపిఐ శతజయంతి ఉత్సవాలు మార్చి 23న మిగితాయని జిల్లా కార్యదర్శి కె విజయరాములు అన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలు కృషికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించారన్నారు. దాతలు తమ వంతు సహాయం చేశారన్నారు. ఉత్సవాల సందర్భంగా భారీ ర్యాలీ సభ విజయవంతమైందని, విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి జిల్లా పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# విపణి

## చెన్నైలో ప్రధాన కార్యాలయం
# అమ్మిన కాగ్నిజెంట్..

అమెరికాకు చెందిన ప్రముఖ ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ చెన్నైలోని ఓల్డ్ మహాబలిపురం రోడ్ (ఓఎంఆర్) ఒక్కియం తొరైపాక్కంలో ఉన్న 13.68 ఎకరాల ప్రైమ్ ప్రాపర్టీని రూ.612 కోట్లకు విక్రయించింది. నీలాంకరై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ వారం ప్రారంభంలో ఈ అమ్మకం లావాదేవీలు నమోదయ్యాయి. తొరైపాక్కం కాంప్లెక్స్‌లో సుమారు రెండు దశాబ్దాలకు పైగా ఉన్న కాగ్నిజెంట్ ఇండియా ప్రధాన కార్యాలయం లెగసీ ఇక ముగిసినట్లు తెలుస్తుంది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.95 | ₹ 3.97 |

## బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 81,850 | ₹ 89,290 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 1,10,000

# వరుస లాభాలకు బ్రేక్..

## స్థిరంగా స్టాక్ మార్కెట్ సూచీలు



**జనంసాక్షి:**దేశీయ స్టాక్‌మార్కెట్లు మంగళవారం స్థిరంగా ముగిశాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 10 పాయింట్లు లాభపడి 23,668 వద్దకు చేరింది. సెన్సెక్స్ 32 పాయింట్లు ఎగబాకి 78,017 వద్దకు చేరింది.ఇటీవల వరుసగా పెరిగిన మార్కెట్ సూచీలు ఈరోజు ఒడిదొడుకులకు లోనయింది. భారీగా పెరిగిన మార్కెట్ల నుంచి ఇన్వెస్టర్ల మంగళవారం లాభాలు స్వీకరించినట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌యూఎల్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ స్టాక్‌లు లాభాల్లో ముగిశాయి. జొమాటో, ఇండస్ ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, ఎం అండ్ ఎం, ఎస్‌బీఐ, సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, టైటాన్, మారుతీ సుజుకి, పవర్‌గ్రిడ్, ఎల్ అండ్ టీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటర్స్ స్టాక్‌లు నష్టపోయాయి.ఈ రోజు మార్కెట్ల ఒడిదొడుకులకుగల కారణాలను నిపుణులు విశ్లేషి?స్తున్నారు. ఇన్వెస్టర్లు ఇటీవలి లాభాలను స్వీకరించేందుకు పూనుకున్నారు. ఇది అమ్మకాల ఒత్తిడికి దారితీసింది. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ప్రకటనలపై ఆందోళనలు పెరిగాయి. ఏప్రిల్ 2న ఏమేరకు టారిఫ్ నిర్ణయాలుంటాయోనని పెట్టుబడిదారులు ముందునుంచే అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. మార్కెట్ గురించి సాక్షి వెబ్ సైట్లో నిపుణులు వెల్లడించే అభిప్రాయాలు వారి పరిశీలన, అంచనాలను బట్టి ఉంటాయి. అంతకుముందు స్టాక్ మార్కెట్లలో లాభాల జోరు కొనసాగిందినిన్నటి ర్యాలీని కొనసాగిస్తూ నేడు కూడా లాభాల్లోనే ట్రేడింగ్‌ను మొదలుపెట్టింది. ఉదయం 9.21 సమయంలో నిఫ్టీ 66 పాయింట్లు పెరిగి 23,715 వద్ద, సెన్సెక్స్ 208 పాయింట్లు ఎగసి 78,192 సమీపంలో ట్రేడవుతున్నాయి. ఇక సల్సార్ టెక్నో, గో ఫ్యాషన్, జెన్ టెక్నాలజీస్, హాట్సన్ అగ్రో లాభాల్లో ట్రేడవుతుండగా.. కావేరీ సీడ్స్, మంగళూరు రిఫైనరీస్, కోల్గేట్ పామోలివ్ నష్టాల్లో ఉన్నాయి.

# హతవిధీ..

- రూ.1.24 లక్షల కోట్ల విలువైన వ్యాపారాన్ని కేవలం రూ.74కే అమ్మకం
- రూ.కోట్లు కోల్పోయిన వ్యాపారవేత్త.. బీఆర్ శెట్టి

*జనంసాక్షి:* ఆశ మనిషిని ఎంతకైనా తెగించేలా చేస్తుంది. వ్యాపార సామ్రాజ్యాలను పడేస్తుంది. కోటీశ్వరులను అథపాతాళానికి తొక్కేస్తుంది. ఇలా డబ్బు మీద ఉన్న అత్యాశే ఒకప్పుడు ప్రముఖ వ్యాపారవేత్తగా ఉన్న బీఆర్ శెట్టి తన రూ.1.24 లక్షల కోట్ల విలువైన వ్యాపారాన్ని కేవలం రూ.74కే అమ్ముకునేలా చేసింది.అసలు అంత విలువైన కంపెనీని ఎందుకు ఇంత తక్కువకు అమ్ముకోవాల్సి వచ్చిందో.. అందుకుగల కారణాలు ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం. బి.ఆర్.శెట్టిగా ప్రసిద్ధి చెందిన బావగుతు రఘురామ్ శెట్టి 1942 ఆగస్టు 1న కర్ణాటకలోని ఉడిపిలో తుళు మాట్లాడే బంట్ కుటుంబంలో జన్మించారు. ఇతని పూర్వీకుల మాతృభాష తుళు, కానీ తాను కర్ణాటకలో పుట్టుడంతో కన్నడ మీడియం పాఠశాలలో చదివారు. మణిపాల్‌లో ఫార్మాస్యూటికల్ విద్యను పూర్తి చేశారు. ఉడిపి మునిసిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా కూడా కొన్ని రోజులు పనిచేశారు.

### స్టాక్ ఎక్స్ఛేంజీలో మొదటి సంస్థగా..

శెట్టి 31 ఏళ్ల వయసులో ఇతర ఖర్చులుపోను జేబులో కేవలం రూ.665తో యూఏఈలోని దుబాయ్‌కు కుటుంబంతో సహా వలస వెళ్లారు. అక్కడే 1975లో యూఏఈ మొదటి ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రం న్యూ మెడికల్ సెంటర్ హెల్త్ (ఎన్ఎంసీ)ను స్థాపించారు. తన భార్య అందులో ఏకైక వైద్యురాలిగా సేవలందించేంది. ఒకే క్లినిక్‌తో ప్రారంభమైన ఎన్ఎంసీ తక్కువ కాలంలోనే పెద్ద ఆరోగ్య సంరక్షణ సంస్థగా ఎదిగింది. బహుళ దేశాల్లో ఏటా మిలియన్ల మంది రోగులకు సేవలు అందించేది. ఇది యూఏఈలో అతిపెద్ద ప్రైవేట్ హెల్త్‌కేర్ ప్రొవైడర్‌గా ప్రసిద్ధి చెందింది. శెట్టి కేవలం ఆ సంస్థను స్థాపించడంతోనే ఆగిపోకుండా తన వ్యాపారా న్ని విస్తరించాలనుకున్నారు. దాంతో ఇతర వెంచర్లు ఆరోగ్య సంరక్షణకు అతీతంగా విస్తరించాయి. అతను నియోఫార్మా అనే ఫార్మాస్యూటికల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీని, ఫినాబ్లర్ అనే ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థను స్థాపించారు. తన వ్యాపార పోర్ట్‌ఫోలియోలో రిటైల్, అడ్వర్టై జింగ్, హాస్పిటాలిటీలో పెట్టుబడులు ఉన్నాయి. దుబాయ్‌లో ఐకానిక్ కట్టడంగా ఉన్న బుర్జ్ ఖలీఫాలో ఫ్లాట్లు కొనుగోలు చేశారు. సొంతంగా ప్రైవేట్ విమానం కూడా ఉండేది. 2019లో దేశంలో అత్యంత ధనవంతుల జాబితాలో 42వ స్థానంలో నిలిచారు.

### ఆరోపణలు.. ఆర్థిక పతనం

2019లో ఎన్ఎంసీపై ఆర్థిక అవకతవకల ఆరోపణలు వెల్లువెత్తడంతో కీలక మలుపు చోటుచేసుకుంది. యూకేకు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ సంస్థ మడ్డీ వాటర్స్ ఎన్ఎంసీ హెల్త్ అనధికారికంగా తన నగదు ప్రవాహాన్ని పెంచిందని, రుణాన్ని తక్కువ చేసి చూపిందని ఆరోపించింది. ఈ వాదనలు ఎన్ఎంసీ స్టాక్ ధరలు తీవ్రంగా క్షీణించేందుకు కారణమయ్యాయి. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ఈ వ్యవహారం దెబ్బతీసింది. ఆ తర్వాత జరిపిన దర్యాప్తులో కంపెనీ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లలో గణనీయమైన అవకతవకలు జరిగినట్లు తేలింది. శెట్టి నిబంధనల దుర్వినియోగం, మోసం ఆరోపణలు ఎదుర్కొన్నారు. దాంతో 2020 ప్రారంభంలో ఎన్ఎంసీను ఎక్స్ఛేంజీ బోర్డు నుంచి తొలగించారు. నేరారోపణలు రాక ముందు ఎన్ఎంసీ కంపెనీ విలువ సుమారు రూ.1,24,000 కోట్లుగా ఉండేది. ఈ సంస్థను బలవంతంగా అక్కడి నిబంధనల మేరకు



అడ్మినిస్ట్రేషన్ పరిధిలోకి తీసుకొచ్చి చివరకు కేవలం రూ.74కే విక్రయించారు.


### ఇతర కంపెనీలపై ప్రభావం

ఈ పతనం శెట్టికి చెందిన ఇతర వెంచర్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఫినాబ్లర్ కంపెనీలో కూడా ఇలాంటి ఆరోపణలు, ఆర్థిక ఇబ్బందులున్నట్లు కొన్ని రిపోర్ట్‌లు వెలువడ్డాయి. ఇది అతని ప్రతిష్టను మరింత దిగజార్చింది. ఈ పరిణామాల దృష్ట్యా యూఏఈ సెంట్రల్ బ్యాంక్ శెట్టి ఖాతాలను స్తంభింపజేసింది.

### దివాలా.. న్యాయ పోరాటాలు

బ్యాంకులు, ఇతర సంస్థలు ఇచ్చిన అప్పులు పెరుగుతుండడం, న్యాయపరమైన సవాళ్లతో శెట్టి ఆర్థిక సామ్రాజ్యం కుప్పకూలింది. అతని ఆస్తుల నికర విలువ పడిపోయింది. అతను దివాలా తీసినట్లు, అతని విలాసవంతమైన జీవనశైలి, ఆర్థిక దుర్వినియోగం అతని పతనానికి దోహదం చేశాయని నివేదికలు సూచిస్తున్నాయి.

# ఒకే ఏడాదిలో 1800 కోట్ల గంటలు వేచి ఉన్నారట!



**జనంసాక్షి:**భారతీయ వినియోగదారులు 2024లో తమ ఫిర్యాదులు తెలియజేయడానికి కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసి 15 బిలియన్ గంటలు(1,800 కోట్లు) ఎదురు చూసినట్లు 'ద సర్వీస్ నౌ' నివేదిక తెలిపింది. టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వస్తున్నా ఈ విభాగంలో వినియోగదారుల అంచనాలను భర్తీ చేయలేకపోతున్నట్లు పేర్కొంది. ఈ అంతరాలను పూడ్చడానికి అత్యాధునిక కృత్రిమ మేధ(ఏఐ) అవసరాన్ని ఈ నివేదిక నొక్కి చెబుతుంది.ఈ రిపోర్ట్ రూపొందించడానికి ద సర్వీస్ నౌ 5,000 మంది భారతీయ వినియోగదారులు, 204 కస్టమర్ సర్వీస్ ఏజెంట్లతో సర్వే నిర్వహించినట్లు తెలిపింది. నివేదికలోని అంశాల ప్రకారం.. ఏజెంట్లు కస్టమర్లకు చెందిన చాలా సమస్యలను 30 నిమిషాల్లో పరిష్కరిస్తారని నమ్ముతుండగా, వినియోగదారులు దీనికి సగటున 3.8 రోజులు పడుతుందని తెలిపారు. వీరు మెరుగైన సేవలు పొందడంలో ఏదైనా సమస్యలు ఎదురైతే అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడానికి వెనుకాడడం లేదు. 89% మంది సరైన సర్వీసులు అందక మరొక బ్రాండ్‌కు మారుతామని చెప్పారు. 84% మంది ఆన్‌లైన్‌లో సర్వీసులకు సంబంధించి ప్రతికూల ఫీడ్‌బ్యాక్‌ను పోస్ట్ చేస్తామని చెప్పారు. 39% మంది కస్టమర్ సర్వీస్‌తో డీల్ చేయడానికి అసలు ఇష్టపడడంలేదు.టెలికమ్యూనికేషన్స్, రిటైల్, ఆర్థిక సేవల రంగాల్లోని కస్టమర్ల నుంచి దేశంలో అత్యధిక మొత్తంలో ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రతి 10 మంది భారతీయుల్లో 9 మంది ఈ కేటగిరీల్లో సంస్థలతో సమస్యలను పరిష్కరించుకోవడానికి సమయం వెచ్చించారు.

# జాతీయం అంతర్జాతీయం

## ఆదాయపు పన్ను బిల్లుపై
# వర్షాకాల సమవేశాల్లో చర్చలు

**జనంసాక్షి:**లోక్‌సభలో కేంద్రబడ్జెట్ 2025-26 సమయంలో ప్రవేశపెట్టిన ఆదాయపు పన్ను బిల్లుపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చ జరుగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.ట్యాక్సేషన్‌కు సంబంధించి ప్రస్తుతం ఉన్న మదింపు సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం..వంటి నిబంధనలను విలీనం చేస్తూ పన్ను సంవత్సరం అనే ఏకీకృత భావనను ఈ బిల్లులో ప్రవేశపెట్టనున్నారు.ఈ బడ్జెట్ సమావేశాల్లో ఫైనాన్స్ బిల్లు ద్వారా కొన్ని నిబంధనలు, సంస్కరణ చర్యలను ప్రవేశపెట్టామని, వర్షాకాల సమావేశాల్లో ఇవి చర్చకు వస్తాయని ఆశిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూర్చేలా పన్ను వ్యవస్థను హేతుబద్ధీకరించడం ద్వారా భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. సులభతర వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి, ఆర్థిక బిల్లు వివిధ నిబంధనలను హేతుబద్ధీకరిస్తుంది. వీటిలో పన్ను మినహాయించబడిన మూలం(టీడీఎస్), పన్ను సేకరించిన మూలం(టీసీఎస్) నిబంధనలపై పరిమితులను తగ్గించడం వంటివి ఉన్నాయి.విలీన కాలాన్ని ఐదేళ్లు పొడిగించడం వల్ల స్టార్టప్‌లు కూడా ప్రయోజనం పొందుతాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. విలీన కాలం అనేది ఒక కంపెనీ అధికారికంగా స్థాపించబడి చట్టబద్ధ సంస్థగా నమోదు చేసేందుకు పట్టే సమయాన్ని సూచిస్తుంది.

# కెనడా ఓటరు దారెటు?


- తగ్గుతున్న కన్జర్వేటివ్ గ్రాఫ్
- ట్రంప్ వ్యతిరేకతే ప్రధానాంశం
- కార్నీవైపే మెజారిటీ ప్రజల మొగ్గు

**జనంసాక్షి:**కొన్నేళ్లుగా నానారకాలైన ఆర్థిక కష్టాలతో సతమతమవుతున్న కెనడాలో ఎన్నికల నగారా మోగింది. లిబరల్ పార్టీ సారథి, నూతన ప్రధాని మార్క్ కార్నీ అనూహ్యంగా 'ముందస్తు' నిర్ణయం తీసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ దాకా ఆగకుండా ఏప్రిల్ 28వ తేదీనే ప్రజా తీర్పు కోరాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ముమ్మర ప్రచారంతో దూసుకెళు న్నారు. విపక్ష కన్జర్వేటివ్ పార్టీ నుంచి గట్టి పోటీ ఎదురవుతున్నా విజయంపై ధీమాగా ఉన్నారు.ప్రస్తుతం తమ పార్టీకి అంతా అనుకూలంగా ఉందని కార్నీ భావిస్తున్నారు. ఇందుకు గట్టి కారణాలూ లేకపోలేదు. నిజానికి జస్టిన్ ట్రూడో పదేళ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆర్థికంగానే గాక అన్నివిధాలా దేశాన్ని ఆయన తిరోగమన బాట పట్టించారని వారంతా ఆగ్రహించారు. దాంతో ఎన్నికలు ఎప్పుడొచ్చినా కన్జర్వేటివ్ పార్టీ విజయం నల్లేరుపై నడకేనని అంతా భావించారు. కానీ మూడు నెలలుగా పరిస్థితిలో బాగా మార్పు వచ్చింది. ట్రూడోను ప్రధాని పదవి నుంచి తప్పించడంతో లిబరల్ పార్టీపై ప్రజల ఆగ్రహావేశాలు చల్లార్చినట్టు కన్పిస్తోంది.దానికితోడు కెనడాను అడుగడుగునా అవమానిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరే ఈ ఎన్నికల్లో ప్రధానాంశంగా మారిపోయింది. తమ సమస్యల పరిష్కారం కంటే ట్రంప్‌కు గుణపాఠం చెప్పడమే ముఖ్యమని ప్రజలు భావిస్తున్నారు. అన్ని విషయాల్లోనూ అమెరికా అధ్యక్షునితో ఢీ అంటే ఢీ అంటున్న కార్నీ తీరు వారిని ఎంతగానో ఆకట్టుకుంటోంది. దీనికి తోడు కార్నీ ప్రధాన ప్రత్యర్థి అయిన కన్జర్వేటివ్ నేత పొలియెవ్రాకు ట్రంప్ సమర్థకునిగా పేరుండటం ఆ పార్టీకి ప్రతికూలంగా మారుతోంది. ఈ నేపథ్యంలో వరుసగా నాలుగోసారి తమ గెలుపు లాంఛనమేనని లిబరల్ పార్టీ అంచనా వేసుకుంటోంది. కెనడాలో గత పదేళ్లలో జస్టిస్ ట్రూడో లేకుండా జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవే కావడం విశేషం.60 ఏళ్ల కార్నీ వృత్తిరీత్యా బ్యాంకర్. బ్యాంక్ ఆఫ్ కెనడాతో పాటు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌కు కూడా చీఫ్‌గా పని చేసిన ఘనత ఆయనది. అయితే రాజకీయాలకు మాత్రం పూర్తిగా కొత్త. కనీసం పార్లమెంటుకు పోటీ చేసి గెలిచిన చరిత్ర కూడా లేకున్నా కొద్ది రోజుల క్రితమే అనూహ్యంగా ఏకంగా ప్రధాని అయిపోయారు. అలా ప్రధాని హోదాలో ఎన్నికల అరంగేట్రం చేస్తున్న నేతగా అరుదైన రికార్డు నెలకొల్పారు. ట్రూడో గద్దె దిగాక లిబరల్ పార్టీ సారథ్య ఎన్నికల్లో ఏకంగా 85 శాతం మంది కార్నీకే ఓటేయడం విశేషం. ఉత్తర కెనడా నుంచి ప్రధాని అయిన తొలి వ్యక్తి కూడా ఆయనే.ఈ కొద్ది రోజుల్లోనే వరుస నిర్ణయాలతో కార్నీ మంచి దూకుడు కనబరిచారు. ట్రంప్‌పై ఆయన కఠిన వైఖరి ప్రజలను విపరీతంగా ఆకట్టుకుంటోంది. కెనడాను 51వ రాష్ట్రంగా చేసుకుంటామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనను కార్నీ తూర్పారబట్టారు. కెనడా సార్వభౌమత్వాన్ని గుర్తించినప్పుడే ఆయనతో ఎలాంటి చర్చలైనా జరుపుతానని ప్రకటించారు.కెనడాపై ట్రంప్ సుంకాలకు దీటుగా అమెరికా మీద వెంటనే ప్రతీకార సుంకాలకు తెర తీసి ప్రజల మన్నన చూరగొన్నారు. నానా సమస్యలు ఎదుర్కొంటున్న దేశాన్ని ఈ ఆర్థిక నిపుణుడు గాడిలో పెడతారని వారు నమ్ముతున్నారు. నలుగురు అభ్యర్థుల్లో కార్నీయే మెరుగని ప్రజలు భావిస్తున్నట్టు పలు సర్వేలు చెబుతుండటం విశేషం. ఆదివారం నాటి ఆయన ఎన్నికల ప్రచార సభకు విశేషాదరణ లభించింది. "ట్రంప్ రూపంలో కెనడా తన చరిత్రలోనే అతి పెద్ద ముప్పు ఎదుర్కొంటోంది. దాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు నాకు భారీ మెజారిటీ ఇవ్వండి" అంటూ కార్నీ ఇచ్చిన పిలుపునకు జనం విపరీతంగా స్పందించారు.45 ఏళ్ల పొలియెవ్రా కన్జర్వేటివ్ పార్టీ సారథి. రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఆరితేరిన యువ నేత. 25 ఏళ్ల వయసులోనే హౌస్ ఆఫ్ కామన్స్‌కు ఎన్నికయ్యారు. అప్పట్లో ఆ ఘనత సాధించిన అత్యంత పిన్న వయస్కునిగా



నిలిచారు. ట్రూడో విధానాలకు తీవ్ర వ్యతిరేకి. దేశ సమస్యలన్నింటికీ అవే కారణమని నిత్యం విమర్శిస్తుంటారు.ధరల పెరుగుదల నుంచి హౌసింగ్ సంక్షోభం దాకా నానా ఇక్కట్లతో సతమతమవుతున్న కెనడావాసులను దూకుడైన ప్రసంగాలతో ఆకట్టుకుంటూ వచ్చారు. ఏడాదిన్నర క్రితం దాకా అన్ని సర్వేల్లోనూ హాట్ ఫేవరెట్‌గా నిలిచారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా పొలియెవ్రా ప్రధాని కావడం లాంఛనమేనని అంతా భావించిన పరిస్థితి! కానీ కార్నీ రాకతో పరిస్థితులు మారిపోయాయి. దీనికి తోడు ట్రంప్ సమర్థకుడన్న పేరు కూడా పొలియెవ్రాకు చేటు చేస్తోంది. దాంతో ఆయన కూడా ట్రంప్‌పై విమర్శలకు దిగుతుండటమే గాక 'కెనడా ఫస్ట్' నినాదం ఎత్తుకున్నారు. అయితే ఆదివారం నాటి ఆయన ఎన్నికల ప్రసంగానికి అంతంత స్పందనే లభించింది.భారత సంతతికి చెందిన 46 ఏళ్ల జగ్మిత్ వామపక్ష న్యూ డెమొక్రటిక్ పార్టీ సారథి. కెనడాలో ఓ ప్రధాన పార్టీకి సారథ్యం వహిస్తున్న తొలి మైనారిటీ నేతగా రికార్డులకెక్కారు. ఎన్డీపీ 2021 నుంచి ట్రూడో ప్రభుత్వానికి మూడేళ్ల మద్దతిచ్చి దాని మనుగడకు కీలకంగా నిలిచింది. 2024లో మద్దతు ఉపసంహరించుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీపీ పెద్ద ప్రభావం చూపబోదని సర్వేలు పేర్కొన్నాయి. దానికి 9% మంది ఓటర్లు మద్దతిస్తున్నట్టు తేల్చాయి. పార్టీకి అధికారిక గుర్తింపును నిలుపుకోవడమే ఎన్డీపీకి సవాలుగా మారవచ్చంటున్నారు. బ్లాక్ క్యుబెక్ నేషనలిస్ట్ పార్టీ నుంచి ఫ్రానోయిస్ బ్లాంచెట్ బరిలో ఉన్నారు.

# విదేశీ వీసాదారులపై నిరంతర నిఘా



**వాషింగ్టన్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ భాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి దేశంలో పలు మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా యూఎస్ఏలో ఉంటున్న విదేశీయులపై ట్రంప్ సర్కారు ఆంక్షలను మరింత కఠినతరం చేసింది. గ్రీన్‌కార్డు ఉన్నంత మాత్రాన అమెరికాలో శాశ్వత నివాసితులు కాలేరని అమెరికా దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తాజాగా వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనతో భారతీయ సంతతికి చెందిన లక్షలాది మంది వలసదారులు ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని వారాలుగా యూఎస్ ఇమ్మిగ్రేషన్ నియమాలను మరింత కఠినతరం చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలోకి ప్రవేశించే, నిష్క్రమించే హెచ్-1బీ, ఎఫ్-1, గ్రీన్‌కార్డు వీసాదారులను అమెరికా ఏజెన్సీలు గమనిస్తున్నాయి. ఆ వీసాలతో వారి చదువు, ఉద్యోగాల వివరాలను తనిఖీ చేస్తున్నాయి. ఇది వీసాదారుల సహనానికి పరీక్షగా మారుతున్నదనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. తాజాగా ఇమ్మిగ్రేషన్ అధికారులు గ్రీన్ కార్డ్, హెచ్-1బీ హోల్డర్లకు ప్రయాణ సమయంలో వారి ఆధారాలను అందుబాటులో ఉంచుకోవాని సూచించారు. యుఎస్‌లో నివసిస్తున్నలక్షలాది మంది భారతీయులు గ్రీన్ కార్డ్ లేదా హెచ్-1బి లేదా ఎఫ్-1 వీసాలను కలిగి ఉన్నారు. వీరు అమెరికాకు తిరిగి వచ్చే సమయంలో ఎంట్రీ పోర్ట్‌లో వారి ఆధారాలను చూపించాల్సి ఉంటుంది.శాశ్వత నివాసితులు, చట్టపరమైన వీసాదారులు వారి నివాస స్థితి లేదా పని చెల్లుబాటు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేనప్పటికీ, ఈ తనిఖీలు వారికి ఇబ్బందికరంగా మారాయి. ప్రపంచంలోని 43 దేశాలకు చెందిన ప్రజలు అమెరికాలోకి ప్రవేశించకుండా ఉండేందుకు లేదా వారి రాకను పరిమితం చేయడానికి డొనాల్డ్ ట్రంప్ సర్కారు ప్రణాళికలు సిద్ధం చేసిన తరువాత ఈ విధమైన తనిఖీలు ముమ్మరమయ్యాయి. అమెరికాలో చట్టాన్ని గౌరవిస్తూ, పన్ను చెల్లించే భారతీయులకు ఎటువంటి ప్రయాణ నిషేధం లేదా పరిమితులు లేనప్పటికీ వారు మరింత జాగ్రత్తగా ఉండాలని ఇమ్మిగ్రేషన్ అధికారులు సూచించారు.గత కొన్ని వారాలుగా ఎంట్రీ పోర్ట్‌లో మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలుకాన్సులేట్‌లలో ముమ్మర తనిఖీల కారణంగా పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎన్డీటీవీ ఒక కథనంలో పేర్కొంది.

## జడ్జి ఇంట్లో నోట్ల కట్టల కేసు
# జస్టిస్ వర్మ ఇంటికి 'సుప్రీం' కమిటీ

**ఢిల్లీజనంసాక్షి:** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంలో నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నియమించిన ముగ్గురు ప్రధాన న్యాయమూర్తుల కమిటీ ఇవాళ జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటికి వెళ్లింది.అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో బయటపడ్డ నోట్ల కట్టల గురించి దర్యాప్తు చేపట్టనుంది.మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం తర్వాత భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు వెలుగులోకి వచ్చాయి. దీంతో జస్టిస్ యశ్వంత్ వర్మపై ఆరోపణలు వెల్లువెత్తాయి.ఇదే అంశంపై విచారణ చేపట్టాలని సుప్రీం కోర్టు..పలు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కమిటీని నియమించింది. ఆ కమిటీలో పంజాబ్ హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జీఎస్ సందవాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి అను శివరామన్‌లను సభ్యులుగా చేర్చింది.

## వైట్‌హౌజ్‌లో అధికారుల నిర్లక్ష్యం ..
# పొరపాటున యుద్ధ రహస్యాలను జర్నలిస్టుతో పంచుకున్న అధికారి

**వాషింగ్టన్ (జనంసాక్షి):** వైట్‌హౌజ్‌లో అధికారుల నిర్లక్ష్యం బయటపడడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పొరపాటున యెమెన్ యుద్ధ ప్రణాళికను ఓ జర్నలిస్టుతో పంచుకున్నారు. అదీ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేయకమునుపే కావడం ఇక్కడ గమనార్హం. అమెరికా రక్షణ శాఖమంత్రి పీట్ హెగ్సెత్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇతర ముఖ్య అధికారులు ఉన్న గ్రూప్‌లోకి ఓ యూఎస్ జర్నలిస్టుకు ప్రవేశం కల్పించారు. ఆ గ్రూప్‌లో అతను న్నాడనే విషయం కూడా హౌతీ రెబల్స్‌పై యుద్ధానికి సమాచారం పోస్ట్ చేశారు. 'ద అట్లాంటిక్' మ్యాగజైన్ ఎడిటర్ ఇన్ చీఫ్ జెఫ్రీ గోల్డ్‌బర్గ్ స్వయంగా ఈ విషయం తెలియజేశారు.మార్చి 15వ తేదీన యెమెన్‌పై దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. కానీ, అంతకంటే ముందే సిగ్నల్‌లోని గ్రూప్‌చాట్ ద్వారా తనకు నోటీసు అందిందని తెలిపారు. ఈ ఘటన జరిగిన రెండ్రోజుల ముందే ఆయన్ని ఆ గ్రూప్‌లో యాడ్ చేశారట!. అయితే అవకాశం ఉన్నా.. ఆయన ఆ సమాచారాన్ని పబ్లిష్ చేయలేదు.జెఫ్రీ ప్రకటన తర్వాత విషయం ధృవీకరించుకున్న వైట్‌హౌజ్ అధికారులు నాలిక కర్చుకున్నారు. ఈ విషయంలో పొరపాటు జరిగిన మాట వాస్తవమేనని సోమవారం వైట్‌హౌజ్ వర్గాలు ధృవీకరించాయి. అయితే ఎలాంటి దాడులు జరపుతామనే ప్రణాళిక అందులో ప్రస్తావించలేదని పేర్కొన్నాయి. ఈ వ్యవహారం ఇప్పుడు అక్కడ చర్చనీయాంశంగా మారింది.ముమ్మాటికీ ఇది భద్రతా లోపమేనంటున్న డెమోక్రట్లు.. ట్రంప్ అధికారంలోకి వచ్చాక జాతీయ భద్రతకు సంబంధించిన నిర్లక్ష్యపూరిత వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఇదిలా ఉంటే.. అమెరికా నౌకలు, విమానాలపై యెమెన్ హౌతీలు దాడులు జరపడాన్ని ఖండిస్తూ.. ట్రంప్ సర్కారు సైనిక చర్యను మొదలుపెట్టింది. "హౌతీలు మీ సమయం ఆసన్నమైంది. మీ దాడులు వెంటనే ఆపేయాలి. ఊహించని పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ముందుగానే ట్రంప్ హెచ్చరించారు. ఈ క్రమంలో హౌతీలకు మద్దతుగా ఉన్న ఇరాన్‌ను హెచ్చరించారాయన.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**టోకెన్ పద్దతి ప్రకారం ధాన్యం తీసుకుని రావాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 25 (జనంసాక్షి) :**



యాసంగి సీజన్ నందు రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ తో కలిసి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలపై సలహాలు అందించాలని,మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల టోకెన్ విధానంలో ప్రణాళిక ప్రకారం పంట కోతలు జరిగేలా చూడాలన్నారు.

రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్దకు ఒకేసారి ధాన్యం తీసుకుని వచ్చి ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడాలని, ధాన్యము కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎప్పుడు దాన్యం తీసుకుని రావాలో షెడ్యూల్ రూపొందించి రైతులకు సమాచారం అందించాలన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ధాన్యం క్లీన్ చేయడం, ఆర బెట్టడం వంటి అంశాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని,ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు మొదలగు వసతులు కల్పించాలన్నారు .ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు,విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని,చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలన్నారు.కొనుగోలు సమయంలో రైతులకు వడదెబ్బ తగిలే అవకాశాలను నివారించాలన్నారు.వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపుకు ఎక్కడైనా ట్రాక్టర్లను వినియోగిస్తే కేసులను నమోదు చేయడం జరుగుతుందని,లారీలలో మాత్రమే ధాన్యం తరలింపు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రజిత,జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, డిఎం మార్కెటింగ్ ప్రకాష్, డిసిఓ రామకృష్ణ, వ్యవసాయ అధికారి రామారావు,
తూనికలు కొలతల అధికారి రూపేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య**

**నర్సంపేట, మార్చి 25 (జనం సాక్షి) :**




రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి వలసలను నిరోధించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉపాధి హామీ సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్యహెచ్చరించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట లోని సంఘం కార్యాలయంలో నమిండ్ల స్వామి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జి నాగయ్య మాట్లాడుతూ ఉపాధి హామీని కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికులను కుదించే చర్యలను చేపట్టడమే కాకుండా ఉపాధి హామీ జాబ్ కార్డులను ఏరి వేసే చర్యలను చేపట్టి గ్రామాల్లోని ఉపాధి కూలీలను పనికి దూరంగా చేసే చర్యలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతుందని అదే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చెరువు కూటిక పనులను చేపట్టకూడదని చెరువుల్లో కూలీలు పని చేయకూడదని నిర్ణయం చేయడం మూలంగా గ్రామాల్లో కూలీలు మరెక్కడా పనిచేయగలుగుతారని ఆయన ప్రశ్నించారు. ఉపాధి హామీ పట్టణీకరణ పేరుతో అనేక గ్రామాలను మునిసిపాలిటీ గ్రేటర్ వరంగల్ పేరిట గ్రామాలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు చేశాయని, ఆ గ్రామాలు ఈరోజు వారికి గ్రామీణ ప్రాంత వాతావరణంలోనే కొనసాగుతున్నాయని, వారికి ఉపాధి హామీ పథకం వర్తించదని నిర్ణయాన్ని ఈ ప్రభుత్వాలు తీసుకురావడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా స్పందించి పట్టణాల్లో వీలీలమైన అనేక గ్రామాల్లో ఉపాధి హామీ పనులను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 500 రూపాయలు ఇవ్వాలని పని జరిగే ప్రదేశంలో ప్రమాదవశాత్తు గాయాలైన మరణించిన 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను రెగ్యులర్ చేయాలని, ఉపాధి హామీ చట్టంలో ఉన్న అనేక అంశాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలని పని ప్రదేశాల్లో నీడ మంచినీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా చేయాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య జిల్లా నాయకులు పుచ్చకాయల నరసింహారెడ్డి ఇస్లావత్ రవి నాయక్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా లేకుండా చూడాలి..

**ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు తొందరగా చేపట్టాలి..**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



వేసవిలో త్రాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్రాగునీరు, సాగు నీరు, ఉపాధి హామీ పథకం అమలు, ఎల్ ఆర్ ఎస్, ఇంటి పన్నులు వసూలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం.పీ.డి.ఓ లు, ఎంపీఓ లు, ఏపీఓ లు, మిషన్ భగీరథ ఏ.ఈ లు, డిఈ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో అధికారులు క్షేత్ర స్థాయిలో పంచాయతీ సెక్రటరీల ద్వారా పరిశీలించి నివేదికలు తయారు చేసి అందించాలని, మండల స్థాయిలో అధికారులు సమావేశం ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలపై నివేదిక అందించాలని తెలిపారు.

గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా అందించాలని ఎక్కడైనా త్రాగు నీటి సమస్య తలెత్తితే అధికారులు ముందుగానే ప్రజలకు తెలియజేయాలని, గ్రామాలలో బోర్లు, చేతి పంపుల పని తీరును పరిశీలించాలని సమస్యలు ఉన్న చోట మరమ్మత్తులు చేయించాలని పేర్కొన్నారు. సాగు నీటి సమస్య లేకుండా చూడాలని క్షేత్ర స్థాయిలో పరిశీలించి కాలువలు, చెరువుల నుండి సాగవుతున్న పంటలకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎలాంటి సమస్య ఉన్నా పై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు సరైన పని దినాలు కల్పించాలని కూలీలకు 5రోజులలో డబ్బులు చెల్లించాలని ఉదయం సాయంత్రం పని దినాలు కల్పించాలని నిర్దేశిత టార్గెట్ ను సాధించాలని తెలిపారు.

31 మార్చి కల్లా అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మందికి పని కల్పించాలని తెలిపారు. ఎంపీడీవో లు పంచాయితీ సెక్రటరీలతో సమన్వయ పరుచుకుంటూ టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. సెగ్రిగేశన్ షెడ్ లను ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు.

ఎల్.ఆర్.ఎస్ గురించి ప్రభుత్వం కొత్త జిఓ ఇవ్వడం జరిగిందని, ఈ నెల 31 వరకు ఎల్.ఆర్.ఎస్ డబ్బు చెల్లించిన వారికి 25 శాతం మాఫీ ఉంటుందని ఎల్.ఆర్.ఎస్ చెల్లించిన వెంటనే అధికారులు వెరిఫికేషన్ కు వెళ్లాలని తెలిపారు. కాటారం మండలంలో అత్యధిక దరఖాస్తులు ఉన్నాయని వెంటనే వాటిని పరిశీలించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఇంటి పన్నులు వసూలు చేపట్టాలని, ఇప్పటి వరకు జిల్లాలో 91 శాతం ఇంటిపన్నులు వసూలు చేశారని, మిగిలిన అన్ని ఈనెల 31 వరకు పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరిత గతిన చేపట్టాలని మంజూరైన ఇళ్ల నిర్మాణం పనులు మొదలు పెట్టాలని, పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మంజూరైన ప్రతి ఇంటికి మార్కింగ్ చేయించాలని ఇంటి నిర్మాణం చేపట్టి పునాది నిర్మించగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడతాయని తర్వాత మిగిలిన పనులు చేపట్టాలని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఏప్రిల్ 1 నుండి ప్రభుత్వం సన్న బియ్యం అందించబోతుందని నూతన రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులకు రేషన్ కార్డుల వెరిఫికేషన్ కోసం తయారు చేసిన ప్రత్యేక మొబైల్ యాప్ గురించి శిక్షణా ఇచ్చి యాప్ ద్వారా చేయాలని తెలుసుకున్నారు. గ్రామసభ, ప్రజాపాలన సభలలో వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నళిని, మిషన్ భగీరథ ఈఈ మాణిక్యాలరావు, డిఆర్డిఓ నరేష్, ఇరిగేషన్ ఈఈలు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణ పై పటిష్టమైన నిఘా ఉంచాలి

**చట్టబద్ధంగా మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుంది**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని (జనంసాక్షి) :**



నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల అధ్యాపకునికి సంస్కృత రత్న పురస్కారం

**వరంగల్ ఎంజీఎం, మార్చి 25 (జనంసాక్షి):**



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యా లయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సంస్కృత విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న వేదాంతం హరికుమార్ కు విజయవాడలోని విశ్వ జ్యోతి విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి రత్న ఉగాది పురస్కారం 2025 పురస్కారాన్ని అందజేశారు. ఈ మేరకు మంగళవారం ప్రిన్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య. సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హరికుమార్ ను ప్రిన్సిపల్ జ్యోతితోపాటు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు సాహిత్య కళా రంగాల లో మంచి ప్రావీణ్యత కలవారు ఉన్నారన్నారు. నిరంతరం పరిశోధన పై దృష్టి కేంద్రీకరించాలని, పని చేసుకుంటూ పోతే ఇటువంటి పురస్కారాలు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్. శ్రీధర్ కుమార్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు నిజాయితీగా పనిచేయాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...**

**వరంగల్ ప్రతినిధి, మార్చి 25 (జనం సాక్షి) :**



పోలీసుల గౌరవ మర్యాదలు పెంపోందించే విధంగా నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం తొలిసారి అత్మకూర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటు సిసి కెమెరాల కంట్రోల్ రూంలోని సిసి కెమెరాల పనితీరు, స్టేషన్‌లోని వివిధ రికార్డు గదులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను తనీఖీ చేయడంతో పాటు, స్టేషన్ పనీతీరుతో పాటు ,స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదల్కైన వివరాలను ఇన్స్‌పెక్టర్ సంతోష్‌ను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీ పనిచేయాలని, ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ భూపాలపట్నం ప్రధాన రోడ్డు మార్గం వుండటం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు .పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏసిపి సతీష్‌బాబు పాల్గో న్నారు. కంతాత్మకూర్‌లో పోలీస్ చెక్‌పోస్ట్‌ను సందర్శించిన సిపిఅక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసేందుకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంతాత్మకూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ డిసిపి అంకిత్ కుమార్‌తో కల్సి మంగళవారం సందర్శించారు. ఈ సందర్బంగా చెక్‌పోస్టులో విధులు సిబ్బంది వివారాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, రోజు మొత్తం మీద ఎన్ని వాహనాలు తనీఖీ చేస్తారు. అలాగే అనుమతులు వున్న ఇసుక వాహనాలను ఏవిధంగా
తనీఖీలు నిర్వహిస్తారని చెక్‌పోస్ట్ సిబ్బంది పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెక్‌పోస్టు సిబ్బంది తనీఖీ తీరును సిపి ఎదుట ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

## ఉపాధి కూలీ హఠాన్మరణం

**ఝరాసంగం,మార్చి 25(జనం సాక్షి)**



ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ చాంద్ బీ(55) కూలీ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా ఆకస్మాత్తుగా కింద పడడంతో అక్కడికక్కడే హఠాన్మరణం చెందిం ది. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మండల అభివృద్ధి అధికారి సుధాకర్ , ఎపీఓ రాజ్ కుమార్ కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకోని చాందభీ ని పరిశీలించగా మృతి చెందింది.ఇదిలా ఉండగా ఈ గ్రామానికి ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ తిరుమల రావు ఉన్నప్పటికీ సంఘటన స్థలానికి వెళ్లి కనీసం ఉపాధి హామీ కూలీ చాంద్ బీ ఏ విధంగా మృతి చెందిందనే సమాచారం తెలుసుకోకపోవడం చూస్తుంటే ఆయన పని తీరు ఏ విధంగా ఉందా అర్థం అవుతుంది.గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు సైతం ఆయన పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు.

## పెండింగ్ జీతాలు చెల్లించాలి

**పంచాయతీ కార్మికుల నిరసన**

**కడెం, మార్చి 25(జనం సాక్షి) :**



పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని కడెం మండల పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గొర్రె నరేష్, శనిగారపు రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం కడెం మండల పంచాయతీ కార్మికులు కడెం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో అరుణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడెం మండల పంచాయితీ కార్మికులకు గత 4 నెలలుగా జీతాలు ఇవ్వడంలేదని,కనీస వేతనం 16500 రూపాయలు ఇవ్వలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని,కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, పెండింగ్ జితాలని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్మిక సంఘం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు లారీ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)**



రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నం కాకుండా ఇసుక లారీ డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలని, పక్కాగా సమయపాలన పాటించాలని నిర్దేశిత సమయంలోనే ఇసుక లారీలు రోడ్డెక్కాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇసుక లారీలకు జాతీయ రహదారిపై అనుమతి లేదని, హెూల్డింగ్ పాయింట్స్ లో చెక్పోస్టుల్లో ఇసుక లారీలు నిలిపిఉంచి, సమయపాలన ప్రకారం నడుపుకోవాలని పేర్కొన్నారు. ఇసుక లారీల ట్రాఫిక్ నియంత్రణకు రేగొండ, కాటారంలలో రెండు చెక్పోస్ట్ లు, హెూల్డింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, రేగొండలో ఎంటి లారీలు, కాటారంలో ఇసుక లోడ్ లారీలు, పోలీసుల నిర్దేశిత సమయపాలన ప్రకారం నడుచుకోవాలని, ఉదయం, సాయంత్రం సమయపాలన పాటించాలని అన్నారు. రోడ్డుపై వాహనాలు ఆపి ఉండడం మూలంగా ప్రమాదాలు జరుగుతుండడంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతుందని, రోడ్డుపై ఇసుక లారీలు పార్కింగ్ చేయకుండా 24 గంటలు పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేశామని పేర్కొన్నారు. లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణ, ఓవర్ స్పీడ్, పార్కింగ్ విధానం తదితర అంశాల అంశాలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు జిల్లాలో కట్టుదిట్టంగా ట్రాఫిక్ నిబంధనలను అమలు చేస్తున్నామని, ఇసుక లారీ డ్రైవర్లు సైతం పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## ఉపాధి హామీ పనులు పారదర్శకంగా చేపట్టండి

**కొమరం భీం ఆసిఫాబాద్ డిఆర్డివో దత్తారాం**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 25 ( జనం సాక్షి) :**



కూలీలకు ఉపాధి అందించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలు లేకుండా పారదర్శకం గా చేపట్టాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరాం అన్నారు. మంగళవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని ఈస్ గాం గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఇస్గాం గ్రామం నుంచి రైతుల పంట పొలాలకు వెళ్లేందుకు వేస్తున్న మట్టి రోడ్డు గురించి స్థానిక ఈ జి ఎస్ అధికారులు, సిబ్బందిని ,కూలీలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు రోజువారీ కూలీ కనీసం రు.3 వందలు వచ్చేలా పనుల రూపొందించాలని అన్నారు. డి ఆర్ డి ఓ వెంట స్థానిక ఉపాధి హామీ అధికారి బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ ప్రేమలో పడుతా..

గతేడాది భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యా నుంచి విడాకులు తీసుకొని నటాషా స్టాంకోవిక్ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. బ్రేకప్ అనంతరం కుమారుడు అగస్త్యతో కలిసి స్వదేశం వెళ్లిపోయిన తను.. తిరిగి భారత్ వచ్చేసింది. అప్పట్నుంచీ ఇన్‌స్టాగ్రామ్‌లో వర్కవుట్ల వీడియోలు పంచుకుంటూ అభిమానులతో టచ్‌లో ఉంటున్న ఈ బ్యూటీ. తాజాగా షాకింగ్ కామెంట్స్ చేసింది. తాను ప్రేమకు వ్యతిరేకం కాదని.. మళ్లీ లవ్‌లో పడేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పింది ముద్దుగుమ్మ. పాండ్యాతో విడాకుల తర్వాత నటాషా మీదనే అందరి దృష్టి నెలకొంది. ఆమె తన స్నేహితుడు అలెగ్జాండర్ అలెక్స్‌తో ఔటింగ్ వెళ్తూ.. మీడియా కంట పడింది. అయితే.. అతడే నటాషా కొత్త బాయ్ ఫ్రెండ్ అనుకుంటున్నారంతా. ? ఈ నేపథ్యంలో నటాషా ఈ మధ్య ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, తన భవిష్యత్ లక్ష్యాల గురించి మాట్లాడింది. 'కొత్త అనుభవాలను ఆస్వాదించేందుకు సిద్ధంగా ఉన్నాను. అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నా. ప్రేమ విషయంలోనూ అంతే.
విడాకులు తీసుకున్న తర్వాత మళ్లీ లవ్ లైఫ్ గురించి ఆలోచిస్తున్నా. నేను ప్రేమకు వ్యతిరేకం కాదు. సరైన సమయం వస్తే.. అన్ని విధాలా నచ్చిన భాగస్వామి దొరకడం ఖాయం. ఆ రోజు కోసం వేచి ఉన్నాను. లవ్ ఒక్కటే కాదు.. పరస్పరం గౌరవించుకుంచుకునే అనుబంధాలనే నేను ఇష్టపడుతాను' అని నటాషా వెల్లడించింది. అంతేకాదు మళ్లీ ముఖానికి రంగు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పిందీ మోడల్.

# అయ్యర్ అదుర్స్
# శశాంక్ మెరుపులు

## గుజరాత్ ముందు 245 పరుగుల లక్ష్యం

### 11 సిక్సులు, 11 ఫోర్లతో శ్రేయాస్, శశాంక్ సింగ్‌ల వీరంగం
### కెప్టెన్ ఇన్నింగ్స్..ఆడిన శ్రేయాస్

*ప్రపంచంలోనే అతి పెద్ద స్టేడియం అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతున్న ఐపీఎల్ (2025) మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అసలైన మజా అందిస్తోంది. బలమైన పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ జరుగుతోంది. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై పంజాబ్ బ్యాటర్లు చెలరేగి ఆడారు. ముఖ్యంగా అయ్యర్ కళ్లు చెదిరే ఇన్నింగ్స్ ఆడాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. దీంతో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 243 పరుగులు చేసింది.*

మార్చి 25 మ్యాచ్‌లో గుజరాత్ బౌలర్లు రషీద్ ఖాన్, సిరాజ్‌లను ఎదుర్కొని 97 నాటౌట్ సాధించినా, చివరి ఓవర్‌లో షారుఖ్ ఖాన్ స్ట్రైక్ తీసుకోవడంతో సెంచరీకి దూరమయ్యాడు. దీంతో అభిమానులు కెప్టెన్ సెంచరీ కోసం కూడా, ఛాన్స్ ఇవ్వలేరా అంటూ కామెంట్లు చేస్తున్నారు.



**అహ్మదాబాద్, జనంసాక్షి :**
పద్దెనిమిదో ఎడిషన్ తమ తొలి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ భారీ స్కోర్ కొట్టింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(97 నాటౌట్) మెరుపు అర్ధ శతకంతో చెలరేగగా నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. అయ్యర్ మెరుపులతో డీలా పడిన గుజరాత్ టైటన్స్ బౌలర్లను యువ చిచ్చరపిడుగు శశాంక్ సింగ్(44 నాటౌట్) ఓ ఆట ఆడుకున్నాడు. రబడ, సిరాజ్ వేసిన ఆఖరి ఓవర్లలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు. 20వ ఓవర్లో ఐదు ఫోర్లతో 23 రన్స్ పిండుకున్న శశాంక్ గుజరాత్‌కు కష్టసాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలక పాత్ర పోషించాడు. టాస్ ఓడిన పంజాబ్ కింగ్స్ కొండంత స్కోర్ కొట్టింది. ఈ సీజన్‌లో పగ్గాలు చేపట్టిన శ్రేయస్ అయ్యర్(97 నాటౌట్ 42 బంతుల్లో 5 ఫోర్లు, 9 సిక్సర్లు) విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. అతడికి పోటీ అన్నట్టు శశాంక్ సింగ్ (44 నాటౌట్ 16 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లు) గుజరాత్ బౌలింగ్ దళంపై దాడికి దిగాడు. దాంతో, అహ్మదాబాద్ స్టేడియం బౌండరీల మోతతో దద్ధరిల్లింది. వీళ్లిద్దరూ 28 బంతుల్లోనే 81 పరుగులు జోడించి పంజాబ్ స్కోర్ 240 దాటించారు.

తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడుతున్న యువ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్యా(47) అదిరే ఆరంభమిచ్చాడు. తొలి ఓవర్ నుంచే దూకుడుగా ఆడిన అతడు. సిరాజ్‌కు రెండు ఫోర్లతో స్వాగతం పలికాడు. అయితే.. రబడ తన తొలి ఓవర్లోనే డేంజరస్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(5)ను వెనక్కి పంపాడు. సిమ్రన్ ఔటయ్యాక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(97) జతగా ప్రియాన్ష్ రెచ్చిపోయాడు. అర్షద్ ఖాన్ వేసిన 5వ ఓవర్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ బాదేసి 21 పరుగులు పిండుకున్నాడు. అర్ధ శతకానికి చేరువైన అతడు రషీద్ ఖాన్ బౌలింగ్‌లో సాయి సుదర్శన్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత అజ్మతుల్లా ఒమర్‌జాయ్(16), గ్లెన్ మ్యాక్స్‌వెల్ నిరాశపరిచారు.
అయితే.. అయ్యర్ మాత్రం జోరు తగ్గించలేదు. శశాంక్ సింగ్ రాకతో పంజబ్ స్కోర్ వేగం అందుకుంది. ప్రసిధ్ కృష్ణ వేసిన 17వ ఓవర్లో అయ్యర్ విధ్వంసం సృష్టించాడు. లాంగాన్‌లో సిక్సర్ బాదిన అతడు.. ఆ తర్వాతి మూడు బంతుల్ని 4, 6, 6 గా మలిచి 90కి చేరువయ్యాడు. రబడ బౌలింగ్‌లో బౌండరీ సాధించిన అయ్యర్.. సెంచరీ కోసం స్ట్రయిక్ తీసుకోలేదు. 20వ ఓవర్లో రెచ్చిపోయిన శశాంక్ 4 ఫోర్లతో 23 పరుగులు రాబట్టగా.. గుజరాత్ ముందు 244 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది పంజాబ్.

### మళ్లీ చేజారిన సెంచరీ

ఐపీఎల్‌లో శ్రేయస్ అయ్యర్ ఒక దశాబ్దంపైగా ఆడుతున్నా, సెంచరీ సాధించలేకపోవడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. దీంతో అతని అభిమానులు ఇప్పుడు దీని గురించి తెగ చర్చించుకుంటున్నారు. తాజాగా మంగళవారం జగిన గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా పంజాబ్ కింగ్స్ కెప్టెన్ అయ్యర్ 97 నాటౌట్‌తో మరోసారి సెంచరీకి దగ్గరగా వచ్చి మిస్ అయ్యాడు. ఈ మ్యాచ్‌లో అతను 42 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో ఈ స్కోరు సాధించాడు. ఈ సంఘటన అతని ఐపీఎల్ కెరీర్‌లో మరోసారి బ్యాడ్‌లక్‌ను గుర్తు చేసింది. అయ్యర్ ఐపీఎల్‌లో అత్యధిక స్కోరు 96, 2018లో డెల్లీ డేర్‌డెవిల్స్ తరపున కోల్‌కతా నైట్ రైడర్స్‌పై సాధించాడు. 40 బంతుల్లో 10 సిక్సర్లతో 93 నాటౌట్‌గా మ్యాచ్ గెలిపించినా, సెంచరీకి 7 పరుగుల దూరంలో ఆగిపోయాడు. ఆ తర్వాత 2020లో డెల్లీ క్యాపిటల్స్ తరపున రాజస్థాన్ రాయల్స్‌పై 88 నాటౌట్, 2022లో కేకేఆర్ తరపున గుజరాత్‌పై 85. ఇలా పలుమార్లు అతను 80ం స్కోర్లతో దూరంగా ఉన్నాడు. తర్వాత ఇప్పుడు కూడా మార్చి 25, 2025 మ్యాచ్‌లో 97 నాటౌట్ కాగా, అతనికి బ్యాడ్‌లక్ మరోసారి హాయ్ చెప్పింది.



## కుమార్తెతో కేఎల్ రాహుల్..నిజమెంత?

: భారత స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ తండ్రయ్యాడు. అతడి భార్య అతియాశెట్టి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని రాహుల్-అతియా సోమవారం సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అయితే, కుమార్తెతో భార్యాభర్తలిద్దరూ దిగిన ఫొటో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. కేఎల్ రాహుల్ కుమార్తె అంటూ సంబంధిత ఫొటోను షేర్ చేస్తున్నారు.
ఈ ఫొటో పూర్తి అవాస్తవం. ఆడబిడ్డ జన్మించిన విషయాన్ని కేఎల్ రాహుల్, అతియా శెట్టి సామాజిక మాధ్యమాల్లో పంచుకున్న కొన్ని గంటల్లోనే ఈ ఏఐ జనరేటెడ్ ఇమేజ్ సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్షం అయ్యింది. అచ్చం చూడ్డానికి ఒరిజినల్ ఫొటోను పోలి ఉన్న ఈ ఇమేజ్ను నిజమే అనుకుని చాలా మంది షేర్ చేస్తున్నారు.

## ఎంపికవడం నా చేతిలో లేదు: సిరాజ్




ప్రస్తుత ఐపీఎల్ సీజన్లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మహ్మద్ సిరాజ్ టీమ్ ఇండియాలో పునరాగమనం గురించి మాట్లాడాడు. భారత జట్టుకు ఎంపికవడం తన చేతిలో ఏమీ లేదన్నాడు. తన ఫోకస్ అంతా చక్కగా బౌలింగ్ చేయడంపైనే ఉంటుందని వివరించాడు. తన టీమ్ విజయం కోసం వికెట్లు తీయడం పైనే తన దృష్టి ఉంటుందని చెప్పాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 31.15 సగటుతో 20 వికెట్లు పడగొట్టినప్పటికీ సిరాజ్కు ఇంగ్లాండ్ జరిగిన సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆడే అవకాశం దక్కలేదు. సెలక్షన్ గురించి ఆలోచించడం తన ఆటతీరుపై ప్రభావం చూపిస్తోందన్నాడు. అందుకే అప్పటి నుంచి తన చేతిలో లేని విషయాల గురించి ఆలోచించడం మానేశా అని వివరించాడు. 'జట్టుకు ఎంపిక అనేది నా నియంత్రణలో లేని వ్యవహారం. వికెట్లు తీయడం, టీమ్ విజయం కోసం కృషి చేయడం ఒక్కటే నా చేతిలో ఉంది. అందుకోసం నేను వందకు వందశాతం కృషి చేస్తా. సెలక్షన్ గురించి ఆలోచిస్తూ కూర్చుంటే నా ఆటతీరు దెబ్బతింటోంది. టీ 20 వరల్డ్ కప్‌లో ఎంపిక కోసం ఆలోచించా. కానీ చక్కగా బౌలింగ్ చేయలేకపోయా. అప్పుడే నాకు ఓ విషయం అర్థమైంది... నా చేతుల్లో లేని అంశాల గురించి అనవసరంగా ఆలోచించవద్దని. కేవలం ఆటతీరు మెరుగుపరుచుకోవడం పైనే దృష్టి పెట్టాను' అని సిరాజ్ మీడియాతో అన్నాడు.

### పరిస్థితులు, వ్యూహాలు

అయ్యర్ సెంచరీ లేకపోవడం కేవలం అదృష్టం లేకపోవడం మాత్రమే కాదని, పరిస్థితులు, జట్టు వ్యూహాలు కూడా దీనికి కారణమని చెప్పవచ్చు. 2019లో డెల్లీ తరపున చెన్నై సూపర్ కింగ్స్‌పై 70 నాటౌట్‌తో జట్టును గెలిపించినా, తుది ఓవర్లలో బంతులు తక్కువై సెంచరీ మిస్సయింది. 2024లో కేకేఆర్ కెప్టెన్‌గా టైటిల్ గెలిచినా, అతని గరిష్ఠ స్కోరు 58 నాటౌట్ మాత్రమే. ఈ రికార్డులు అతని స్థిరత్వాన్ని (32.24 సగటు, 127.4 స్ట్రైక్ రేట్) పెంచాయని చెప్పవచ్చు. కెప్టెన్‌గా జట్టు విజయంపై దృష్టి పెట్టడం, మిడిల్ ఆర్డర్‌లో ఆడుతూ బంతులు తక్కువ రావడం అతన్ని పరిమితం చేశాయని క్రీడా వర్గాలు అంటున్నాయి.

## కెప్టెన్ రిషబ్ పంత్‌కు సంజీవ్ గోయెంకా చీవాట్లు!

### గోయెంకాపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపాటు

లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకా మరోసారి వార్తల్లో నిలిచారు. గతేడాది ఎస్ఆర్‌హెచ్ చేతిలో దారుణ ఓటమి తరువాత కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై కోప్పడిన సంజీవ్.. తాజాగా ఢిల్లీ చేతిలో లక్నో టీమ్ ఓడిపోవడంతో కొత్త కెప్టెన్ రిషబ్ పంత్‌కు చీవాట్లు పెట్టినట్లు తెలుస్తోంది. మ్యాచ్ ముగిసిన అనంతరం సంజీవ్-పంత్ మాట్లాడుతున్న వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (75), మిచెల్ మార్ష్ (72) రాణించారు. 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ.. ఓ దశలో 66 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఓటమి వైపు పయనించింది. అశుతోష్ శర్మ (66 నాటౌట్), విప్రాజ్ నిగమ్ (39) సంచలన బ్యాటింగ్‌తో ఢిల్లీని గెలిపించారు. ముఖ్యంగా అశుతోష్ శర్మ చివరి వరకు క్రీజ్‌లో నిలబడి టీమ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ ప్రదర్శన ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. వేలంలో రూ.27 కోట్లకు దక్కించుకుంది లక్నో. అయితే తొలి మ్యాచ్‌లో ఆరు బంతులు ఆడిన పంత్.. ఒక పరుగు చేయకుండానే డకౌట్ అయ్యాడు. కెప్టెన్‌గా తీసుకున్న నిర్ణయాలు.. కీపింగ్‌లో చేసిన తప్పిదాలతో విజయం ఢిల్లీని వరించింది. చివరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి ఆరు బంతుల్లో ఆరు పరుగులు కావాల్సిన సమయంలో చేతిలో ఒక వికెట్ మాత్రమే ఉంది. స్ట్రైక్‌లో మోహిత్ శర్మ ఉండగా.. బంతిని స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌కు ఇచ్చాడు. తొలి బంతిని మోహిత్ శర్మ క్రీజ్ దాటి ముందుకు ఆడేందుకు ప్రయత్నించగా.. బాల్ మిస్ అయింది. అయితే పంత్ బంతిని అందుకుని స్టంపింగ్ చేయలేకపోయాడు. ఎల్బీ కోసం రివ్యూ కోరినా.. నాటౌట్‌గా తేలింది. తరువాత బంతికి మోహిత్ శర్మ సింగిల్ తీయగా.. మూడో బంతిని అశుతోష్ శర్మ సిక్సర్‌గా మలిచి ఢిల్లీకి అద్భుత విజయాన్ని అందించాడు.

## న్యాయవాదుల చూపు సురేందర్ రెడ్డివైపు..!

- హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పోటీలో దూకుడు
- అందరి తలలో నాలుకలా.. సమస్యపై సమరం చేస్తానని హామీ




**హైదరాబాద్ (జనంసాక్షి) :**
తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి రేసు ఉన్న అడ్వకేట్ సురేందర్ రెడ్డి దూసుకెళ్తున్నారు. 2025 మార్చి 28న జరగనున్న ఎన్నికల్లో న్యాయవాద వర్గాల న్నింటిల్లో ఆయన పేరే ప్రముఖంగా వినిపిస్తోంది. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా నుండి వచ్చిన ఆయన... తన గురువులు, సీనియర్ కౌన్సెల్ వి. రవి కిరణ్ రావు, ఏపీ హైకోర్టు అదనపు అడ్వకేట్ జనరల్ ఇ. సాంబశివ ప్రతాప్ మద్దతుతో... అంకిత భావంతో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. వృత్తి పట్ల నిలువెత్తు నిజాయితీ, అంకితభావం, సమగ్రత, నిబద్ధత అనే విలువలను తొలి నుంచి కాపాడుతూ న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టు ల్లో సుమారు 27 సంవత్సరాల సక్సెస్‌ఫుల్ అడ్వకేట్ గా సేవలు అందించిన చరిత్ర సురేందర్ రెడ్డికి ఉన్నది.ఇదే హైకోర్టులో ఆయన 7,000 కేసులను వాదించిన రికార్డు సైతం ఉన్నది.
పార్కింగ్ సమస్యలు, కేసులు దాఖలు చేయడం, కేసు పోస్టింగ్ లు, ఆర్డర్ కాపీలను స్వీకరించడంలో జాప్యం, రెగ్యులర్ ప్రాక్టీషనర్‌గా ఉండటం వల్ల యువ న్యాయవాదులు ఎదుర్కొం టున్న సవాళ్ళపై ఆయనకు పూర్తిగా అవగాహన ఉన్నది. హైకోర్టులో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలు, ఇబ్బందులను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించడానికి ఆయన చాలా ఆచరణాత్మకంగా ముందుకు కదులుతున్నారు. ఎన్నికైన వెంటనే అవసరమైన మార్పులను అమలు చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తానని చెబుతూ సంచలనం సృష్టిస్తున్నారు. తెలంగాణ హైకోర్టులో విభిన్న నేపథ్యాల నుండి అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు న్యాయవాద వృత్తిలోకి ప్రవేశిస్తున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అందుచేత, వారికి కోర్టులో అందే సౌకర్యాలపై ప్రత్యేక కృషి అనివార్యమని అందరూ అభిప్రాయపడుతున్నారు. న్యాయవాదుల ఆరోగ్యం పరిరక్షించేందుకు కోర్టు ప్రాంగణంలో అవసరమైన వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి సురేందర్ రెడ్డి హామీలు ప్రకటించడం సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది. అధ్యక్ష పోటీలో ఉన్న ప్రముఖ అడ్వకేట్ సురేందర్ రెడ్డి ఇదివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా (2006-07), కోశాధికారిగా (2008-09), కార్యదర్శిగా (2011-12)తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడిగా (2017-18) పనిచేసిన అనుభవం ఉన్నది. ఆయన పదవీకాలంలో, గత అధ్యక్షుల సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణ హైకోర్టు గౌరవం, మర్యాదను నిలబెట్టుకున్నది. ఇందులో ఆయన కృషి ఎంతగానో ఉన్నది. హైకోర్టులో లైబ్రరీని పునరుద్ధరించడం, ఖాతాలలో పారదర్శకతను ప్రవేశపెట్టడంలో సురేందర్ రెడ్డి సేవలు ఎంతో విశిష్టమైనవి. ప్రస్తుత ఎన్నికల్లో కూడా అంతే నిబద్ధతతో సభ్యుల సంక్షేమం కోసం పని చేస్తానని చెబుతూ ఎన్నికల్లో విస్తృతం ప్రచారం చేస్తున్నారు. ఆయన హామీలు, వ్యాఖ్యలు న్యాయవాదుల్లో కొత్త ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. 2025-26 సంవత్సరానికి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవాలని అభ్యర్థిస్తున్నారు. హైకోర్టు న్యాయవాదుల ఫిర్యాదులను పరిష్కరిస్తానని బెంచ్ అండ్ బార్ మధ్య స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించడం ద్వారా ముందుకు అడుగులు వేస్తున్నారు. అయితే, అపార అనుభవం ఉన్న సురేందర్ రెడ్డికే అన్నివర్గాల మద్దతు లభిస్తుండటం గమనార్హం.

## ధాన్యం కొనుగోళ్లకు రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నలగొండ బ్యూరో, మార్చి 25, జనంసాక్షి :**
రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలు పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్ల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలతతో ఉంటుందని, ముఖ్యంగా పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపు,పాత గన్ని బ్యాగుల సమస్య,ఎఫ్ సి ఐ, 67 శాతం ఈల్డింగ్ వంటి సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇందులో భాగంగా గడిచిన అక్టోబర్ నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1400 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. తక్కిన బిల్లులను ప్రభుత్వం దశలవారీగా చెల్లిస్తోందని అప్పటివరకు వేచి ఉండాలని కోరారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్టర్ లను సరిగా నిర్వహించాలని,మిర్యాలగూడ ప్రాంతంలో వెంటనే కొనుగోళ్లు,అన్ లోడ్ ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం వచ్చినప్పుడు టెక్నికల్ పర్సన్ తో పాటు,హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.జిల్లా యంత్రాంగం తరపున రైస్ మిల్లర్లకు పూర్తి సహకారం అందిస్తామని, అదేవిధంగా మిల్లర్లు సైతం వ్యవహరించా లని, ఎఫ్‌సిఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎవరిని ఉపేక్షించమని చెప్పారు. ధాన్యం కొనుగోలులో గత ఖరీఫ్ సీజన్లో జరిగిన చిన్న చిన్న లోపాలన్నింటిని అధిగమించడం జరుగుతుందని తెలిపారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు ఖరీఫ్ లో లాగే రబీలో సైతం సహకారం అందించాలని,ఏలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా ధాన్యాన్ని దించుకోవాలని,ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, 2022-23 ఆక్షన్ ధాన్యం,ఫిలిప్పీన్స్‌కు చెల్లించాల్సిన ధాన్యం డెలివరీ కచ్చితంగా ఇవ్వడం, ధాన్యం వాహనాలను తక్షణమే అన్ లోడ్ చేసుకుని వెంటనే పంపడం వంటివి చెయ్యాలని అన్నారు.
మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ గత సీజన్లో ధాన్యం కొనుగోలు జిల్లాలో బాగా జరిగాయని,ఈసారి అదేవిధంగా నిర్వహిం చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, మిల్లర్లు అన్ని రకాల ధాన్యాన్ని దించుకోవాలని కోరారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మరియు ఇన్చార్జి డిఎస్ఓ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడారు. అంతకు ముందు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు నారాయణ,భద్రాద్రి,మిర్యాలగూడ, చిట్యాల, హాలియా, నల్గొండ, దేవరకొండ,తదితర ప్రాంతాల రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం కోరినట్లుగా అన్ని రైస్ మిల్లులు బ్యాంకు గ్యారంటీని దాదాపు ఇచ్చాయని,గన్ని బ్యాగుల సమస్యను తీర్చాలని,పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ చార్జీలు చెల్లించాలని, టెండర్ ధాన్యం,తదితర విషయాలలో సహకరించాలని కోరారు.

### ఉద్యోగ నోటిఫికేషన్‌ను సద్వినియోగం చేసుకోండి

**రంగారెడ్డి జిల్లా :** షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకై రంగారెడ్డి జిల్లాలోని ఫరూక్ నగర్ మండల పరిధిలోని అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరనైనదని మాతృభూమి పట్టణ మహిళా స్వశక్తి సమైక్య బృందం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుండిశనివారం వరకు అభ్యర్థులు తమ ఆధార్ ఇతర ధ్రువీకరణ పత్రాలతో మాతృభూమి పట్టణ మహిళా స్వశక్తి కార్యాలయంలో సమర్పించాలని అధ్యక్షురాలు జయమ్మ తెలిపారు.

## కాల్వలో పడి విద్యార్థి మృతి



**నల్లగొండ బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు కాల్వలో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం నల్లగొండ మండ లంలో చోటుచేసుకుంది.రూరల్ ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో బి.కాం మొదటి సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులు దండెంపల్లి శివారులో ఉదయ సముద్రం కాల్వలో దిగి ఈత కొడుతున్నారు. పోతుగంటి ఉదయ్ కుమార్ అనే విద్యార్థి ఈత రాక పోవడంతో ఒడ్డున కూర్చోగ మిగత వారు నీటిలోకి దిగారు.కొద్దిసేపటికి ఉదయ్ కుమార్ కనపడకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు.దీంతో రూరల్ ఎస్ఐ,ఫైర్,గత ఈత గాళ్లతో గాలింపు చేపట్టి మృతదేహం వెలికితీశారు. మృతుడి స్వగ్రామం సూర్యాపేట జిల్లా, నాగారంగా గుర్తించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే నా ధ్యేయం

- జాబ్ మేళాలో పాల్గొన్న 68 కార్పొరేట్ బహుళ సంస్థలు
- జాబ్ మేళాలో దాదాపు 2500 నిరుద్యోగ అభ్యర్థుల హాజరు
- కల్వకుర్తిలో ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ విజయవంతం
- తెలంగాణ టాస్క్ సిఓఓ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి




**తలకొండపల్లి మార్చి 25(జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత పౌండేషన్ ద్వారా విద్యా,వైద్యం,ఉపాధి అవకాశాలను కల్పిస్తూ,నిరుద్యోగ నిర్మూలనకై పనిచేస్తున్నామని ఐక్యత పౌండేషన్ చైర్మన్,తెలంగాణ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో ఐక్యత పౌండేషన్ చైర్మన్ సింకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిరుద్యోగ యువకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.తన జన్మదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికెఆర్ గార్డెన్ లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అన్నారు.ఈ ప్రాంతంలో ప్రభుత్వం అనుమతితో దాదాపు 10వేల మందికిపైగా యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. జాబ్ మేళాలో దాదాపు 68 రకాల కార్పోరేట్ కంపెనీ సంస్థల ప్రతినిధులు పాల్గొనగా,2500 మందికిపైగా నిరుద్యోగులు హాజరైనరని పేర్కొన్నారు.జాబ్ మేళాలో సుమారు 230 మందికి పైగా అభ్యర్థులకు తక్షణమే ఆఫర్ లెటర్స్ అందించామని తెలిపారు.ఈ ప్రాంతంలో నిరుద్యోగ నిర్మూలనకై ప్రతి ఏడాదిలో మార్చి 25,న ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తామని తెలిపారు.ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులందరికి ప్రత్యేకంగా శుభాకంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సుభాషిణి, నిరుద్యోగ యువత, ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా నీటి బకెట్‌లో శిశువు మృతి



**రాజేంద్రనగర్,మార్చి25(జనం సాక్షి) :**
అనుమానాస్పదంగా 13 రోజుల శిశువు నీటి బకెట్‌లో పడి మృతి చెందిన ఘటన మైలార్దేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడు నుంచి గత ఐదు సంవత్సరాల కిందట బండ్ల గూడకు వలస వచ్చి ఐడిఏ బండ్ల గూడ జయ కంపెనీలో పనిచేసే ముదలి మణి(35) తన భార్య ఆరోగ్య విజ్జితో కలిసి జీవిస్తున్నారు. గత 13 రోజుల కిందట ఆమె ఆడ బిడ్డను ప్రసవించింది. మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు అతను విధులకు చేరుకున్నాడు. అతని భార్య అతనికి ఫోన్‌చేసి, స్నానం చేసి కొన్ని నిమిషాల్లో తిరిగి వచ్చినప్పు డు తన 13 రోజుల ఆడ శిశువు నీటి బుట్టలో కనిపించిందని చెప్పింది. వెంటనే వారు ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆమె భర్త కూడా ఆసుపత్రికి వెళ్లి వైద్యులకు చూపించడంతో అప్పటికే మృతి చెందాడని వైద్యుడు నిర్ధారించా రు. ఈ పసి శిశు మృతి పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో మైలార్దేవ్పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు



- ఏడాదైనా కార్యరూపం దాల్చని పథకం

హైదరాబాద్, మార్చి25 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది కింద ప్రకటించారు. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కెసిఆర్, రేవంత ప్రకటించినా ఇద్దరూ మాటతప్పారు. గతేడాది జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయనా అన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఏడాది గడిచింది. దీనిపై అడుగు ముందుకు పడలేదు. కనీసం చర్చ లేదు. ఎక్కడా కార్యాచరణ కానరావడం లేదు.

# కూలీలపైకి దూసుకెళ్లిన లారీ

- ఇద్దరు మహిళా కూలీలు మృతి..



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): కూలీ పనికి వెళ్లిన పాపానికి.. ప్రాణాలు గాలిలో కలిశాయి.. అదుపుతప్పి ఓ లారీ పొలంలోకి దూసుకెళ్లింది.. రెప్పపాటు సమయంలో మృత్యుశకటంలా దూసుకెళ్లిన ఆ లారీ కూలీలపై పడడంతో ఇద్దరు మహిళా కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు.. హృదయ విదారకమైన ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకిష్టాపూర్(టి) గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకిష్టాపూర్(టి)కి చెందిన మోకిడి పూలమ్మ(51), మోకిడి సంధ్య (30)లు మరికొంత మంది కూలీలలో కలిసి సీడ్ పొలంలో పువ్వు దులిపేందుకు వెళ్లారు. కాగా చిట్యాల మండలం శాంతినగర్ సమీపంలోని పత్తి మిల్లు నుంచి పత్తి గింజల లోడ్ తో టేకుమట్ల వైపు వస్తున్న లారీ రామకిష్టాపూర్(టి) గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద అదుపుతప్పి వరిపొలంలోకి దూసుకెళ్లి, అక్కడే ఉన్న కూలీలపై బోల్తా పడింది. వరిపొలంలో పనిలో నిమగ్నమైన పూలమ్మ, సంధ్యలపై లారీ పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ జేసీబీల సాయంతో లారీని బయటకు తీసి, స్థానికుల సాయంతో బస్తాల కింద పడి ఉన్న మృతదేహాలను వెలికి తీసి చిట్యాల సీహెచ్సీకి తరలించారు. తమతో పనికి వచ్చిన తోటి కూలీలు తమ కళ్లముందే మృతి చెందడాన్ని జీర్ణించుకోలేక అక్కడే ఉన్న కూలీలు, కుటుంబసభ్యులు గుండెలు పగిలేల రోదించడం పలువురని కంటతడి



పెట్టించింది. సంధ్యకు ఇద్దరు చిన్నపిల్లలు ఉండగా, పూలమ్మకు ఓ కూతురు, మానసిక వికలాంగురాలు ఉంది. లారీ డ్రైవర్ పరారీ ఉన్నాడు. మృత్యు శకటంలా వచ్చిన వచ్చిన లారీ కింద పడి ఇద్దరు మహిళా కూలీలు మృతిచెందడంతో రామకిష్టాపూర్ (టి)లో విషాదచాయలు అలుముకున్నాయి.

# త్వరలో టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్ ఉద్యోగ నియామక సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

- చిన్నారెడ్డికి ధన్యవాదాలు తెలిపిన అభ్యర్థులు



హైదరాబాద్, మార్చి 25 (జనంసాక్షి) : 2018 బ్యాచ్ టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్ ఉద్యోగ నియామక సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరలోనే ప్రారంభించనున్నట్లు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ వెల్లడించారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం భారీగా వచ్చిన 2018 బ్యాచ్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ పోస్టుకు ఎంపికైన అభ్యర్థులు చిన్నారెడ్డిని కలిసి నియామక ప్రక్రియ గురించి సహాయం కోరారు. వెంటనే స్పందించిన చిన్నారెడ్డి పోలీస్ రిక్రూట్మెంట్ చైర్మన్ తో ఫోన్ లో మాట్లాడారు. త్వరలోనే నియామక ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు చెప్పినట్లు చిన్నారెడ్డి అభ్యర్థులకు వివరించారు. దీంతో అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేస్తూ చిన్నారెడ్డికి బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు.

**ప్రజావాణిలో 368 దరఖాస్తులు**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 368 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 76, విద్యుత్ శాఖకు సంబంధించి 30, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 70, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 110 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 54 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ దాక్టర్ జీ. చిన్నా రెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దరఖాస్థులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబందిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించారు.

# బట్టలు విప్పడు.. కత్తులు దూసుడు

- అసెంబ్లీ సమావేశాలపై మల్లారెడ్డి వ్యాఖ్యలు



హైదరాబాద్, మార్చి25 (జనంసాక్షి) : మాజీ మంత్రి మల్లారెడ్డి ఎప్పుడు ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం ఆయన నైజాం. ఆయన పలు విచిత్రంగా స్టేజీలమీద, విలేకరుల సమావేశాల్లో పలు కామెంట్లు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలమీద మంగళవారం కామెంట్ చేశారు. అప్పటి అసెంబ్లీ సమావేశాలు.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల మధ్య వ్యత్యాసాలను చెప్పుకొచ్చారు. గతంలో అసెంబ్లీని ప్రజలు ఆసక్తిగా చూసేవారని అన్నారు. ఇప్పుడు మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే అన్నట్లుగా సమావేశాల్లో కనిపిస్తోందంటూ కామెంట్స్ చేశారు. అంతే కాకుండా అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, వివేక్ మధ్య జరిగిన సంభాషణ కూడా ఆసక్తికరంగా మారింది. పార్లమెంట్‌లో ఆనాడు మాజీ ప్రధాని వాజ్‌పేయి లాంటి వారు మాట్లాడుతుంటే దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులు సభలో మాట్లాడుతుంటే ప్రజలు టీవీలకు అత్తుకుని పోయేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో కేసీఆర్ ఏం మాట్లాడతారని ఆసక్తి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ.. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే కనిపిస్తోందంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ కామెంట్స్ సంచలనంగా మారాయి. ఇక.. అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. మంగళవారం అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ ఒకరికొకరు ఎదురుపడ్డారు. 'వివేక్‌ను.. నమస్తే మంత్రి గారు' అంటూ మల్లారెడ్డి పలకరించారు. ఇందుకు థాంక్స్ మల్లన్న అని పలకరించారు వివేక్ వెంకటస్వామి. రాష్ట్రంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్యామిలీ, వివేక్ వెంకటస్వామి ఫ్యామిలీదే హవా నడుస్తోందంటూ మల్లారెడ్డి కామెంట్స్ చేయగా.. బీఆర్ఎస్ హయంలో కేసీఆర్, మల్లారెడ్డిదే హవా నడిచిందని వివేక్ సమాధానం ఇచ్చారు. దీంతో వీరిద్దరి పలుకరింపులు ఆసక్తిగా మారాయి.

# పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

- కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్



హైదరాబాద్, మార్చి25 (జనంసాక్షి) : ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం' అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి పోలీసులు జైలుకు పంపిస్తున్నారని... బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌కు చూశారన్నారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు కూడా పంపించారని రాజా సింగ్ గుర్తుచేశారు. అయితే ఇందులో షాకింగ్ విషయం ఏంటంటే.. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించే సమయంలో సొంత పార్టీ నేతలు, కొంతమంది బీజేపీ అధికారులు.. పోలీసులకు మద్దతుగా నిలిచారన్నారు. ఈ విషయాన్ని ఓ పోలీస్ అధికారే స్వయంగా తనతో చెప్పారన్నారు. అయితే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చాక.. తనను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులను, బీజేపీ అధికారులను ఏం చేయాలని ప్రశ్నించారు.

# అసెంబ్లీకి ముట్టడికి న్యాయవాదుల యత్నం

- అడ్డుకున్న పోలీసులు



హైదరాబాద్, మార్చి25 (జనంసాక్షి) : తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. అడ్వేకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వైపు దూసుకువెళుతున్న న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య తోపులాట జరిగింది. గన్‌పార్క్ వద్ద న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసలు తెలిపారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరు గుతున్న నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గన్‌పార్క వద్ద నిరసన తెలియజేయడానికి వచ్చిన సమయంలో న్యాయవాదులు.. పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎర్రబాపు ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని ప్రత్యర్థి కక్షిదారు హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఇందుకు నిరసనగా మంగళవారం హైకోర్టులో విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొంది. అయితే హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది.

# అర్ధరాత్రి బిర్యానీ సెంటర్‌లో పేలుడు

- ఘటనపై విచారణ చేస్తున్న పోలీసులు

నల్లగొండ, మార్చి 25 (జనంసాక్షి) : ఓ బిర్యానీ సెంటర్‌లో అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించడంతో చుట్టుపక్కలవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులోని పూజిత అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న హాట్ బకెట్ బిర్యానీ సెంటర్‌లో చోటుచేసుకుంది. పేలుడు ధాటికి షెటర్ గేటుతోసహా లోపల ఉన్న సామాన్లు రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డాయి. అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. అయితే గ్యాస్ సిలిండర్ పేలిందా లేదా షార్ట్ సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. రంజాన్ మాసం సందర్భంగా అర్ధరాత్రి వరకు షాప్ తెరిచే ఉన్నదని, షాప్ బంద్‌చేసిన 15 నిమిషాలకు ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ అయితే ఏమీ పేలలేదని, మరేదైనా కుట్ర కోణం దాగి ఉందా అని పోలీసులు ఆరాతీస్తున్నారు.

### మొక్కజొన్న విత్తన కంపెనీ
# దళారీలపై కేసులు

ములుగు బ్యూరో,మార్చి25(జనం సాక్షి): వెంకటాపురం మండలం యోగితనగరం గ్రామానికి చెందిన పాయం రాంబాబు అనే రైతు హైటెక్ కంపెనీకి చెందిన దళారీ అయినా మన్యం సురేష్ అనే వ్యక్తి అధిక దిగుబడులు వస్తాయని నమ్మ బలికి సదరు రైతుకు విత్తనాలు ఇవ్వగా అవి తీసుకొని తన యొక్క నాలుగు ఎకరాలలో విత్తనాలు తీసుకొని సాగు చేయగా సుమారు 5లక్షల పంట నష్టం జరిగిందని పాయం రాంబాబు ఇచ్చిన దరఖాస్తు మేరకు వెంకటాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.అదే విధంగా వాజేడు మండలం పూసూరు గ్రామానికి చెందిన జాడి రాంబాబు అని రైతు తన తొమ్మిది ఎకరాలలో బేయర్ కంపెనీకి చెందిన విత్తనాలను మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన చిలకమారి వేణు అనే వ్యక్తి అధిక దిగుబడులు వస్తాయని సదరు రైతును నమ్మించగా ఆ దళారీ వద్ద నుంచి తీసుకొని సాగు చేయగా సుమారు ఏడు లక్షల పంట నష్టం జరిగిందని జాడి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాజేడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.పై రెండు కేసులపై అన్ని కోణాల్లో లోతుగా విచారణ జరిపి సదురు రైతులకు న్యాయం జరిగే విధంగా సంబంధిత దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ అన్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు గుల్ల

- ఆత్మహత్య చేసుకున్న యువకుడు
- ఆత్మహత్య పరిష్కారం కాదు : సజ్జన్నార్

హైదరాబాద్, మార్చి 25 (జనంసాక్షి) : మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన 24 ఏళ్ల సోమేశ్ క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమేశ్ తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని తన కొడుకు సోమేశ్ తెల్లవారు 4గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తమ ఇంటి సమీపంలోని గౌడవెల్లిలో రైల్ ట్రాక్ పై పడుకొని ఆత్మహత్య చేసుకున్నడన్నారు. లక్షల్లో సోమేశ్ క్రికెట్ బెట్టింగ్ పెట్టాడని తెలిపారు. గతంలో తమ కూతురు వివాహం కోసం సోమేశ్ అప్పు చేశాడని అప్పు తీర్చామన్నారు. అందరితో బాగానే మాట్లాడాడని.. రాత్రి ఏం జరిగిందో? ఎవరు టార్చర్ చేశారో తెలియదన్నారు. మనోవేదనకు గురై సోమేశ్ సూసైడ్ చేసుకున్నాడని.. తమకు కడుపుకోత మిగిల్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన ఈ అన్యాయం ఎవరి కుటుంబంలో జరగకూడదని ఆ తల్లిదండ్రులు తెలిపారు. బెట్టింగ్ యాప్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. సోమేశ్ చనిపోయే ముందు స్నేహితులకు వాట్సప్‌లో లొకేషన్ షేర్ చేశాడని.. తామంతా లొకేషన్ కి వెళ్లేసరికి మృతదేహం పడి ఉందని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సమస్య ఏదైనా సరే.. ఆత్మహత్య అనేది పరిష్కారం కాదు అని యువతకు సూచించారు. బెట్టింగ్ భూతాన్ని పూర్తిగా నిర్మూలించడానికి సజ్జనార్ అవిరామ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో ఈవిధంగా రాసుకొచ్చారు. 'ఆన్ లైన్ బెట్టింగ్ భూతానికి వ్యసనపరులై బలవన్మరణాలకు పాల్పడకండి. ఆలోచించండి.. మీరు క్షణికావేషంలో తీసుకునే నిర్ణయాల వల్ల మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతటి క్షోభను అనుభవిస్తారో ఆలోచించండి. సమస్య వచ్చినప్పుడు దాని నుంచి ఎలా బయటపడాలో అన్వేషించాలే తప్ప.. చనిపోవాలనే ఆలోచనే రాకూడదు. ఉన్నది ఒక్కటే జీవితం. ఏం సాధించిన అందులోనే. జీవన ప్రయాణంలో ఒక్కసారి కిందపడితే.. సర్వం కోల్పోయినట్లు- కాదు కదా. అముల్యమైన జీవితాన్ని అర్ధాంతరంగా కాలదన్నుకోవద్దు. చీకటి వెలుగులా నిత్యం కష్టసుఖాలు అందర్నీ వెంటాడుతూనే ఉంటాయి. కష్టకాలంలో బాధలను ఇతరులతో పంచుకోవాలి. పరిష్కార మార్గాలు వెతకాలి. ఎంత కష్టం వచ్చినా ఎల్లకాలం ఉంటు-oదా? చనిపోయినంత మాత్రాన సమస్యలు టక్కున మాయమవుతాయా!?.. బలవన్మరణం వద్దు.. బతికి సాధించడమే ముద్దు' అని యువతకు సూచించారు.

# వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు



హైదరాబాద్, మార్చి25 (జనంసాక్షి) : మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఆయనతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఏ-1 వల్లభనేని వంశీ మోహన్, ఏ-4 గంటా వీర్రాజు, ఏ-7 ఎలినేని వెంకట శివరామకృష్ణ ప్రసాద్, ఏ-8 నిమ్మల లక్ష్మీపతి, ఏ-10 వేల్పూరు వంశీలను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరికి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో వంశీని న్యాయాధికారి నేరుగా పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. జైల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు న్యాయాధికారి. గతంలో అనారోగ్యం దృష్ట్యా వేసిన పిటిషన్‌లపై మంచంతో పాటు పరుపు, దిండు కూడా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయనే దానిపై న్యాయాధికారి ఆరా తీయగా సింగిల్ బ్యారెక్‌లో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, వేరే బ్యారెక్ మార్చాలని లేదా.. ఇప్పటికే తనతో పాటు రిమాండ్‌లో ఉన్న వారిలో ఒకరిని కాని ఇద్దరిని కానీ ఉంచే వెసులుబాటు కల్పించాలని న్యాయాధికారికి వంశీ విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి గతంలోనే పిటిషన్ వేసిన పరిస్థితులు, అప్పటి విచారణపై న్యాయాధికారి స్పందించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేతగా ఉన్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా వేరే వారిని వంశీతో కలిపి ఉంచలేమని జైలు అధికారులు, పోలీసులు గతంలోనే కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370